తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha
ఖమ్మం
15-4-2023 శనివారం సంపుటి : 29
సంచిక : 74, పేజీలు : 10+4 వెల : 6.50
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

## 125 అడుగుల అపూర్వ మహా ప్రతిమ



# దేశవ్యాప్తంగా దళితబంధు



### ● ఇచ్చేరోజు వస్తుందన్న సిఎం కెసిఆర్ ● అంబేద్కర్ పేరిట అవార్డులు ఇస్తాం ● వచ్చే ఎన్నికల్లో దేశంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే ● అంబేద్కర్ మహావిగ్రహావిష్కరణ సభలో సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్14:** వచ్చే ఏడాది 2024 పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశంలో అధికారంలోకి రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. దేశమంతా ఏటా 25లక్షల కుటుంబాలకు దళితబంధు ఇచ్చే రోజు వస్తుందని, తెలంగాణ తరహాలో దేశ వ్యాప్తంగా దళితబంధు పథకాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ నడిబొడ్డున హుస్సేన్‌సాగర్ తీరాన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆయనమనుమడు ప్రకాశ్ అంబేద్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన జైభీమ్ ≫2



శుక్రవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్, ప్రకాశ్ అంబేద్కర్..,. సభకు హాజరైన జనసందోహాన్ని చిత్రంలో చూడవచ్చు

# హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధాని చేయాలి

### అది అంబేద్కర్ ఆశయం : ప్రకాశ్ అంబేద్కర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్14:** దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలనే... బిఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరలేదని ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. హుస్సేన్‌సాగర్ వద్ద నెలకొల్పిన 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన... రాజ్యాంగ నిర్మాత ఆశయాలు,కీర్తిని గురించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో సిఎం కెసిఆర్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ≫2



## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్

### సామాన్లు సోనియా నివాసానికి తరలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన ఎంపి పదవిపై అనర్హత వేటు పడటంతో ఢిల్లీలోని ప్రభుత్వ బంగ్లాను శుక్రవారం ఖాళీ చేశారు. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగ్లాను ఖాళీ చేయాలని లోక్‌సభ హౌజింగ్ కమిటీ ఇప్పటికే నోటీస్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాహుల్ తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు.12 తుగ్లక్‌లేన్‌లోని ప్రభుత్వ బంగ్లాలో ఉన్న సామానును శుక్రవారం ట్రక్కుల ద్వారా తరలించారు. ఢిల్లీలోని 10 జనపథ్ లోని సోనియాగాంధీ నివాసానికి సామాన్లను తరలించారు. రాహుల్‌గాంధీ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. తొలిసారి ఎన్నికైననాటి నుంచి ఆయన ఢిల్లీలోని తుగ్లక్‌లేన్ ≫2

# మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలి

### 'జైభారత్ సత్యాగ్రహ' భారీ బహిరంగసభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే

### దేశంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ పాలన అంతం కావాలి

### సోనియా దయతలచడంవల్లే తెలంగాణ సాకారమైంది

### దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకే ఈ సత్యాగ్రహ కార్యక్రమం: సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో నిర్వహించిన జైభారత్ సత్యాగ్రహ భారీ బహిరంగ సభకు జనం తండోపతండాలుగా హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ దేశంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ అరాచక పాలన సాగిస్తున్నారని అది అంతం కావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశసంపదను రాష్ట్ర సంపదను అధానీలకు అంబానీలకు దోచిపెడుతుంటే బంగారు తెలంగాణ ఎలా అవుతుంది. ప్రజాస్వామ్యం ఎలా నిలుస్తుంది. రాష్ట్రం తెచ్చుకున్నదే పేదల బ్రతుకులు బాగుపడతాయని ఎంతోమంది బలిదానాలకు కారణభూతమై ఏర్పడిన తెలంగాణ, సోనియా గాంధీ దయ తలచకుంటే తెలంగాణ వచ్చేది కాదని అన్నారు. దేశంకోసం ప్రాణత్యాగాలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి సస్పెండ్ చేయడం ఏమిటని, ఎక్కడో ఏదో మాట్లాడాడని కేసు పెట్టి అక్రమంగా ఆయనను పార్లమెంట్‌కు దూరం చేశారని ఇదంతాకుట్రలో భాగమేనని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లాలో విస్తరించిన సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చారు ఆనకట్టలు కట్టి స్థానిక ప్రాంతాలను సస్యశ్యామలం చేయాల్సింది పోయి నీటిని వేరే చోటికి తరలించి ఇక్కడ రైతుల పొలాలను బీళ్లుగా మారుస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలిస్తామని మోసం చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి అది మర్చిపోయారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అన్ని నిత్యవసరాలపై రేట్లు పెంచేసి సామాన్లు నడ్డి విరుస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే పేదలకు అన్ని రకాలుగా ఆదుకుంటామని సింగరేణి గనులను కాపాడుతామని గిరిజన బిడ్డలకు పోడు పట్టాలిస్తామని, యువతకు ఉద్యోగం కల్పిస్తామని, ఒక్కసారి మాకు అవకాశం ఇస్తే దేశంలో పేదరికం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ రోజు భారత దేశానికి సంబంధించినంత వరకు పరమ పవిత్రమైన రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టిన రోజు అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో చూపిస్తున్న నాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. ఈ రోజు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యం మీద దాడి జరుగుతుంటే వారి నాయకత్వంలో ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపడ్డం కోసం జై భారత్ సత్యాగ్రహ సభలను నిర్వహిస్తున్నాం.

ఈ సత్యాగ్రహ సభలద్వారా తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్ల మాత్రమే. మంచిర్యాల సభ దేశానికి దశదిశ నిర్దేశం చేస్తుంది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని ఊరూరు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఈ పాదయాత్ర చేపట్టడం జరిగింది. పాదయాత్ర ప్రారంభం నుంచి జరిగిన ప్రతి సంఘటన నాకు అత్యంత శక్తిని ఇస్తూ నన్ను నడిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ అంబేద్కర్ చెప్పిన రాజకీయ, ఆర్థిక, సమానత్వం కోసం పోరాటం చేస్తున్నారు. ఈ దేశ సంపద, ప్రజల సంపద ప్రజలకే ఉండాలని పోరాటం చేస్తున్నారు. ఈ దేశ సంపదను, అదానికో, అంబానికో, నీరవ్ మోదికో దోచిపెట్టి ధనవంతులు మరింత పేదవాళ్లుగా దోపిడికి గురవుతూంటే..చూసి తట్టుకోలేక కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ పాదయాత్ర చేశారు. మతోన్మాద శక్తుల చేతుల్లోంచి దేశాన్ని రక్షించుకోవడం కోసం ఆయన నడుస్తుంటే భయపడి ఆయనపై తప్పుడు కేసులు పెట్టి, ఆయన ≫2




## కేజ్రీవాల్‌కు సిబిఐ సమన్లు

### ఢిల్లీ లిక్కర్ స్కాంలో రేపు విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ అధికారులు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు. ఇప్పటి వరకు ఆప్ పార్టీకి చెందిన ముఖ్యనేత ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా పలువురిని విచారించడంతో అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఇదే కేసులో సిఎం కేజ్రీవాల్‌కు శుక్రవారం నాడు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16వ తేదీన విచారణకు రావాలని ఆ నోటీసులో ఆదేశించారు. ఢిల్లీలోని సిబిఐ ప్రధాన కార్యాలయంలో ఈ విచారణ జరిగే వీలుంది. కాగా ఈనోటీసులపై కేజ్రీవాల్ ఇంత వరకు స్పందించలేదు. ఆయన సిబిఐ విచారణకు వెళతారా...? ఏదైనా కారణాలు చూపి గైర్హాజర్ అవుతారా...? అనేది ఇంకా తెలియరాలేదు. ఇదే విషయమై ఆప్ నేతలు కూడా ఇంకా స్పందించలేదు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ముఖ్య నేతల్లో ఒకరిగా వున్న మనీష్ సిసోడియాను సిబిఐ, ఇడి వర్గాలు పలుమార్లు విచారిం ≫2

## 'ఉక్కు' ప్రైవేటు ఆగదు : కేంద్రం 7లో

## నేడు ఓరుగల్లు పోరుగడ్డపై నిరుద్యోగ మార్చ్ 3లో



## ఒక్క రోజులోనే 11,109 కేసులు

### విజృంభిస్తున్న కరోనా

### మరో 29 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌లో కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 11,109 కేసులు నమోదయితే 29 మంది మృతి చెందారు. దీనితో క్రియాశీల కేసులు 50వేలకు చేరువగా ఉన్నాయి. మొత్తం 49,622కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. చనిపోయినవారిలో ముగ్గురు చొప్పున ఢిల్లీ, రాజస్థాన్‌లోను ఛత్తీస్‌ఘర్, పంజాబ్‌లలో ఇద్దరుచొప్పున, హిమాచల్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున మరణించారు. వీరితోపాటు మరో తొమ్మిది మంది ఉన్నట్లు కేరళ వెల్లడించింది.

### ● వివేకా హత్యకేసు:

## ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

### చంచల్‌గూడ జైలుకు తరలింపు



**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** సంచలనం రేపిన వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో శుక్రవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డిని సిబిఐ అధికారులు శుక్రవారం నాడు కడపలో అరెస్టు చేసి నేరుగా హైదరాబాద్‌కు తరలించి నాంపల్లిలోని సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి, అనంతరం కోర్టు ఆదేశాల ప్రకారం రెండు వారాల రిమాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఈ కేసులో గూగుల్ టేక్ అవుట్ ద్వారా అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి ఇంట్లో ఉదయ్ కుమార్ వున్నట్లు గుర్తించిన సిబిఐ అధికారులు ఈ మేరకు అతన్ని అరెస్టుచేసినట్లుగా తెలిసింది. కాగా మొదట ఉదయ్ కుమార్ రెడ్డిని సిబిఐ అధికారులు పులివెందులలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కడప జిల్లా జైలు గెస్ట్ హౌస్‌కు తరలించి అక్కడ కొంతసేపు విచారించారు. అనం ≫2




# సిట్ కస్టడీకి సుస్మిత, లౌకిక్

### పేపర్ లీకేజి స్కాంలో టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, కార్యదర్శిని విచారించనున్న ఇడి

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో చివరగా డిఎఓ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజి కేసులో అరెస్టయిన సాయి లౌకిక్ అతని భార్య సాయి సుస్మితలను మూడు రోజుల కస్టడీ నిమిత్తం సిట్ అధికారులు శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి తమ అదుపులోకి తీసుకున్నారు. వీరిని జైలు నుంచి అదుపులోకి తీసుకున్న తరువాత కోఠి సర్కారు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి తరువాత హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయానికి తరలించారు. మొదటి రోజు వీరిని దాదాపు ఆరు గంటల పాటు విచారించినట్లు సమాచారం. వీరిని డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజితో పాటు ప్రవీణ్‌తో ఎప్పటి నుంచి పరిచయం వుంది..? ఈ పరిచయం ద్వారా ఒక్క డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్రమే కొనుగోలు చేశారా...?మరేదైనా ప్రశ్నాపత్రం కొన్నారా..? అనే అంశాలపై సిట్ అధికారులు వీరిద్దరిని విచారించినట్లు తెలిసింది. దీంతో పాటు డిఎఓ ప్రశ్నా పత్రాన్ని ఇంకా ఎవరికైనా అమ్మారా..? అమ్మితే వారు ఎవరు...? ఎంతకు అమ్మారు...? అనే అంశాలపైనా సిట్ అధికారులు విచారించారని తెలిసింది.

కాగా టిఎస్‌పిఎస్‌సి స్కాంలో మొదటి ముద్దాయిగా వున్న ప్రవీణ్ నుంచి సాయి లౌకిక్ పది లక్షల రూపాయలు ఇచ్చి డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్రం కొనుగోలు చేయడం తెలిసిందే. ప్రవీణ్‌తో పాటు టిఎస్‌పిఎస్‌సిలో సిస్టం అడ్మినిస్ట్రేటర్ గా అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా వున్న రాజశేఖర్ ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించడం విదితమే. వీరిద్దరు ఎఇ పరీక్ష ప్రశ్నా పత్రంతో పాటు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని లీక్ చేయగా మరో 13 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను తమ వద్ద వున్న పెన్ డ్రైవ్‌లో వుంచుకున్నారు.

అయితే ఇందులో డిఎఓ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని సాయి లౌకిక్‌కు అమ్మగా ≫2



శుక్రవారం ప్రకాశ్ అంబేద్కర్‌ను ఘనంగా సన్మానిస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో స్పీకర్ పోచారం, మంత్రి కొప్పుల తదితరులు



కొత్తగా ఆవిష్కరించిన అంబేద్కర్ విగ్రహంవద్ద మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



శుక్రవారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌కు పాదయాత్రగా వస్తున్న సిఎల్‌పినేత భట్టి విక్రమార్క

# దేశవ్యాప్తంగా దళితబంధు

≫అంటూ ప్రసంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. నిజంగా పనిచేసేవారిని ప్రోత్సహిస్తే మరింత ముందుకు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కొన్ని విషయాలు చెప్పేందుకు ఆత్మవిశ్వాసం కావాలని పేర్కొన్నారు. నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పోతున్నా తెలంగాణ రాష్ట్రంలోకే వస్తానని చెప్పి వెళ్లాను, ఈ మేరకు పార్లమెంట్‌లో బిల్లు పాసై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తెలంగాణకు తిరిగి రావడం జరిగిందన్నారు. సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణలో చేసినట్టుగానే దేశంలో కూడా చేపట్టేందుకు పార్టీని జాతీయంగా విస్తరించారని, దీనికి అందరి ఆశీస్సులు ముఖ్యమంత్రికి ఉండాలని సభా వేదికగా ప్రకాశ్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని సిఎం కెసిఆర్ గుర్తు చేశారు. 'నేను ఒక్కటే మాట చెబుతున్నాను. ఈ విషయాలు చెప్పేందుకు ఆత్మవిశ్వాసం కావాలి. తప్పకుండా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశంలో రాబోయే రాజ్యం మనదే, ఇది మన శత్రువులకు మింగుడు పడకపోవచ్చు. కానీ ఒక చిన్న మిణుగురు చాలు అంటుకోవడానికి. ఈ మధ్య మహారాష్ట్రకు పోతే నా కలలో కూడా ఊహించని విధంగా ప్రోత్సాహం ఆదరణ వస్తది. మహారాష్ట్ర తరహాలో దేశమంతా స్పందించే రోజు వస్తుంది, ఉత్తరప్రదేశ్,బీహార్‌లో, బెంగాల్‌లో కూడా స్పందన వస్తుంది' అని కెసిఆర్ స్పష్టం చేశారు.

దేశంలో రాబోయే ప్రభుత్వం మనదే అని చెబుతున్న, తెలంగాణ దళితబంధు తరహాలో దేశంలో మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత అమలు చేస్తాం. ఖచ్చితంగా దేశంలో ప్రతి సంవత్సరం 25లక్షల దళిత కుటుంబాలకు పథకాన్ని అమలు చేస్తాం. అన్ని రాష్ట్రాల్లో ఈ సదుపాయం అందుతుందని నేను మనవి చేస్తున్నా. అంబేద్కర్ రివెల్యూషన్ ఇంకా ఉంది. ఆయన కలలు ఇంకా నెరవేరలేదు. ఆయన కలలు సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. 70 ఏళ్ల కిందట రాజ్యాంగం అమలైనా అనేక పార్టీలు గెలుపొందడం,ఓడటం ప్రభుత్వాల్లో మార్పులు జరిగాయని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నిరుపేదలు ఎవరూలేరే దళితులు అనే మాట ఉండటం మనందరికీ సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఈ పరిస్థితి మారాలి. పార్టీలు ఓడిపోవడం... వేరే పార్టీలు గెలవడం కాదు. ప్రజలు గెలిచేటటువంటి రాజకీయం దేశంలో రావాలి. దాని కోసం దళిత మేధావివర్గం ఆలోచన చేయాలి' అని పిలుపునిచ్చారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం రావడానికి ముందు ఇక్కడ వేరే పార్టీ రాజ్యం చేసిందని, పది సంవత్సరాల కాలంలో దళితుల అభివృద్ధి కోసం చేసిన ఖర్చు రూ.16వేల కోట్లు, బిఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక చేసిన ఖర్చు చేసిన డబ్బు రూ.1 లక్షా 25వేల కోట్లు, ఇది కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన అకౌంట్ల నిర్ధారణ, ఈ సమాచారం ప్రభుత్వ వెబ్‌సైట్లలో ఉంటుందని తెలిపారు. ఎవరైనా దీన్ని పోల్చుకొని చూసుకోవచ్చునని పేర్కొన్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా గొప్ప,అద్భుతమైన కార్యక్రమం దళితబంధు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలో 50వేల మందికి దళితబంధు సదుపాయం అందిందని తెలిపారు. ఈ సంవత్సరం మరో 1.25లక్షల మందికి దళితబంధు అలు చేస్తామనని నరు. అనేక పార్టీల కోలాహలం,గొడవలు,గందరగోళాలు ఎన్నో చెబుతుంటారు. కానీ,వాస్తవ దృక్పథం వైపు దళితబిడ్డలందరూ కొనసాగించేలా మేధావివర్గం కొనసాగించాలి' అని అన్నారు.

ఎవరోఅడిగితే హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయలేదు. అంబేద్కర్ విశ్వమానవుడు, విశ్వమానవుడి విశ్వరూపం ప్రతిష్టించుకున్నామని, అంబేద్కర్ విగ్రహం సమీపంలోనే బుద్ధుడి విగ్రహం, అమరవీరుల స్మారకం ఉన్నాయి, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని, ఇది విగ్రహం కాదు... ఒక విప్లవం. ఇది ఆకారానికి ప్రతీక కాదు.ఇది తెలంగాణ కలలను సాకారం చేసే దీపిక అని అంబేద్కర్ విగ్రహాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యాఖ్యానించారు. సిఎం కెసిఆర్ ప్రసంగం ప్రారంభిస్తూ 'రాష్ట్ర ప్రజలందరికీ హృదయ పూర్వకంగా జైభీమ్ తెలియజేస్తున్నాను. ప్రతి సంవత్సరం జయంతి నిర్వహిస్తున్నాం. పాటలు పాడుతున్నాం, ఆడుతున్నాం. ఆశోకాన్ని తెలియజేస్తున్నాం. సంవత్సరాలు, శతాబ్దాలు గడిచిపోతున్నాయి. అంబేద్కర్ విశ్వమానవుడు, అంబేద్కర్ ప్రతిపాదించిన సిద్ధాంతం విశ్వజనీనమైనది. ఒక ఊరికో, ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో పరిమితమైంది కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అణగారిన జాతులకు ఆశాదీపం అంబేద్కర్, ఆయన రచించిన రాజ్యాంగానికి 70 సంవత్సరాలు దాటిపోతుంది. ఆయన చెప్పింది ఆచరించాలి. ఆ దిశగా కార్యాచరణ జరపాలి. మన నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టాం. ప్రతి రోజు సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టామన్నారు. ప్రతి రోజు సచివాలయానికి వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ అంబేద్కర్ విగ్రహాన్ని చూస్తూ ప్రభావితం కావాలని తెలిపారు. ఆయన సిద్ధాంతం,ఆచరణ కళ్లలో మెదలాలని ఈ విధంగా రూపకల్పన చేశామన్నారు. అంబేద్కర్ పేరిట ఏటా అవార్డు ఇవ్వాలని కత్తి పద్మారావు సూచించారు, అవార్డు కోసం ప్రత్యేకంగా రూ.51 కోట్లతో నిధి ఏర్పాటు చేస్తాం, దానిపై ఏటా రూ.3 కోట్ల వరకు వడ్డీ వస్తుంది. ఏటా అంబేద్కర్ జయంతి రోజున ఉత్తమ సేవలందించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవార్డు ప్రదానం చేస్తామని తెలిపారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆదర్శమూర్తి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు నా జన్మధన్యమైందని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రధాన సచివాలయానికి బిఆర్ అంబేద్కర్ పేరును పెట్టుకున్నామని తెలిపారు. ఈనెల 30న సెక్రటేరియట్‌ను ప్రారంభించుకోనున్నామని,ఆకాశమంత ఎత్తు ఉండే, అందరికీ మార్గదర్శకత్వం చేసేలా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఎత్తయిన మహోన్నత విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్న ఘనత తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని కెసిఆర్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రమే కాదు... భారత దేశాన్ని కూడా సరైన వరుసలో పెట్టేందుకు చివరి రక్తపు బొట్టు వరకు పోరాటం చేస్తామని, ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 329756
2nd Prize Rs.7000/- 91871
3rd Prize Rs.3500/-
00897 12814 17249 26907 35097
41252 68016 71548 87670 91064
4th Prize Rs.200/-
1398 2390 3507 6097 6979 7507 7705
8462 8707 9988
5th Prize Rs.100/-
0236 1282 2267 2646 2725 7885 8357
8386 8495 8876
6th Prize Rs.50/-
0218 1448 2627 4644 6078 7504 8570
0420 1492 2804 5014 6112 7558 8612
0527 1599 3014 5050 6242 7566 8845
0616 1651 3235 5060 6444 7666 9116
0782 1654 3434 5205 6531 7669 9313
0822 1680 3658 5397 6561 7721 9409
0892 1873 3808 5467 6857 7859 9413
1024 2000 3910 5510 6940 7879 9455
1075 2163 3981 5544 7005 7900 9680
1076 2170 4158 5564 7093 7930 9782
1084 2210 4278 5595 7141 7948
1221 2249 4444 5668 7162 7978
1268 2302 4459 5796 7203 8003
1326 2358 4540 5919 7417 8352
1333 2425 4623 6051 7435 8397

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 619824
2nd Prize Rs.7000/- 41850
3rd Prize Rs.3500/-
01419 11657 34496 42830 46270
49835 51793 54286 76883 83227
4th Prize Rs.200/-
0085 0696 1391 3960 5522 5990 6438
6688 6784 7207
5th Prize Rs.100/-
1123 1749 1974 2181 5092 5891 6055
7308 9762 9860
6th Prize Rs.50/-
0157 2026 3592 5182 6860 7793 9089
0362 2046 3622 5197 6973 7959 9401
0471 2056 3723 5208 7108 8132 9419
0807 2203 3758 5320 7167 8208 9490
0998 2253 3844 5421 7170 8221 9557
1010 2690 3891 5587 7241 8338 9629
1042 2719 4000 5679 7290 8364 9689
1413 2766 4118 5827 7310 8381 9755
1479 2883 4229 5874 7373 8498 9756
1541 3045 4454 6081 7459 8694 9871
1786 3340 4648 6579 7512 8724
1820 3391 4686 6607 7637 8735
1873 3420 4908 6744 7701 8859
1929 3496 4933 6817 7708 8876
1934 3530 4957 6855 7782 9019

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 327749
2nd Prize Rs.7000/- 37688
3rd Prize Rs.3500/-
03339 17262 19981 23549 28917
48905 49643 51267 51587 76736
4th Prize Rs.200/-
0848 1698 3442 3735 4058 6099 6292
7218 7443 8324
5th Prize Rs.100/-
2231 3453 3595 3940 5175 5880 6608
7032 7071 7710
6th Prize Rs.50/-
0016 0867 2942 4593 5533 7280 9054
0026 0901 2993 4599 5774 7417 9058
0078 1359 3169 4601 5803 7459 9081
0103 1559 3247 4701 5923 7634 9159
0224 1773 3430 4742 6314 7689 9440
0343 1794 3650 4753 6385 7719 9577
0483 2002 3753 4801 6473 7736 9595
0526 2119 3969 4815 6511 7876 9748
0591 2281 4070 4820 6519 7939 9807
0607 2517 4150 5005 6601 7943 9980
0625 2559 4314 5013 6654 7980
0681 2679 4322 5073 6763 8307
0733 2695 4441 5356 7026 8395
0750 2758 4543 5461 7131 8587
0832 2830 4584 5511 7134 8656

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 158967
2nd Prize Rs.7000/- 68125
3rd Prize Rs.3500/-
03819 15781 22847 35160 36319
54954 60303 63031 68211 96236
4th Prize Rs.200/-
1540 1694 1965 2695 5420 5975 6095
8457 9204 9285
5th Prize Rs.100/-
0405 1025 1316 1833 1902 5754 6466
6974 7426 9373
6th Prize Rs.50/-
0055 0887 2668 4106 5897 7582 8596
0078 1034 2767 4146 5931 7604 8724
0204 1151 3065 4254 6066 7701 8726
0208 1175 3089 4262 6136 7923 8858
0227 1410 3198 4349 6158 7962 9107
0235 1425 3228 4741 6349 8012 9126
0354 1482 3236 4828 6385 8080 9304
0425 1524 3273 4862 6585 8157 9414
0458 1602 3289 4931 6691 8260 9916
0514 1670 3359 5329 6781 8265 9972
0521 1847 3392 5375 6834 8292
0651 2043 3732 5538 7052 8338
0721 2275 3886 5695 7204 8374
0736 2349 3950 5802 7249 8437
0833 2665 4058 5828 7543 8533

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 959813
2nd Prize Rs.7000/- 57276
3rd Prize Rs.3500/-
00559 05548 09370 15585 42763
43124 55276 56409 66948 79124
4th Prize Rs.200/-
0816 1658 1739 3232 4152 4698 4753
7277 9681 9893
5th Prize Rs.100/-
0716 3683 4077 4798 5377 6606 7445
7626 8997 9903
6th Prize Rs.50/-
0237 1787 3108 4662 6368 7591 9224
0282 1975 3202 4703 6523 7660 9231
0336 2009 3233 4724 6529 7760 9251
0343 2125 3236 4772 6615 7818 9400
0369 2163 3476 5071 6654 7859 9560
0445 2172 3967 5116 6716 7880 9617
0782 2317 3975 5255 6839 7932 9806
0866 2408 3983 5286 6878 7999 9855
0867 2582 4376 5539 6897 8066 9963
1062 2603 4400 5596 7059 8489 9996
1297 2637 4405 5889 7117 8642
1346 2664 4546 5898 7139 8648
1525 2754 4553 5922 7384 8927
1724 2759 4592 6005 7406 8971
1735 2810 4594 6142 7578 9061

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 736694
2nd Prize Rs.7000/- 48400
3rd Prize Rs.3500/-
10416 24556 37980 38676 42803
50237 57140 59011 80143 92975
4th Prize Rs.200/-
1054 1635 1785 4872 6388 6455 6840
8173 8489 9076
5th Prize Rs.100/-
0485 0648 1300 2548 2820 3775 4668
5109 5364 7382
6th Prize Rs.50/-
0042 1238 2109 3678 4996 7204 8827
0108 1240 2222 3688 5210 7316 8901
0231 1314 2437 3699 5214 7409 8953
0339 1315 2509 3720 5653 7619 9342
0418 1418 2544 3812 5852 8041 9689
0419 1458 2565 3863 5930 8068 9719
0430 1484 2569 4266 5979 8071 9858
0583 1524 2594 4352 6026 8320 9926
0625 1696 2617 4447 6178 8408 9976
0724 1752 2826 4452 6198 8461 9998
0938 1866 3058 4501 6216 8520
0989 2050 3071 4662 6270 8625
1103 2058 3355 4748 6333 8732
1105 2081 3422 4793 6846 8771
1152 2106 3524 4910 7162 8789

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 945183
2nd Prize Rs.7000/- 76745
3rd Prize Rs.3500/-
06654 13824 20314 27726 28599
32354 58868 62583 70034 70303
4th Prize Rs.200/-
0361 0443 0581 1221 2536 5807 6727
7319 7608 8228
5th Prize Rs.100/-
0731 0818 1058 3299 4053 5868 7144
7396 8912 9069
6th Prize Rs.50/-
0044 1496 2932 5044 6672 8162 9456
0252 1734 2991 5278 6747 8214 9571
0367 1842 3069 5317 6811 8297 9656
0400 1903 3224 5434 6848 8313 9702
0497 1905 3259 5623 6900 8392 9758
0536 2089 3606 5660 7254 8405 9784
0597 2141 3684 5791 7390 8517 9797
0845 2283 3886 5848 7641 8707 9819
0883 2299 3952 6141 7701 8732 9980
0980 2475 4029 6271 7824 8794 9993
1178 2488 4261 6348 7851 8843
1301 2593 4377 6482 7938 8856
1347 2658 4444 6508 7943 9221
1348 2802 4463 6583 7950 9307
1407 2898 4738 6624 8076 9432

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 752965
2nd Prize Rs.7000/- 55397
3rd Prize Rs.3500/-
08196 11183 29543 30436 37228
49594 59569 65054 73367 93213
4th Prize Rs.200/-
0970 1593 2734 3580 3982 4482 5270
6229 6355 9218
5th Prize Rs.100/-
0094 0676 1896 4247 4593 4693 5775
6797 6933 8526
6th Prize Rs.50/-
0041 1422 3194 4470 5769 7431 9541
0099 1618 3373 4601 5908 7784 9544
0122 1790 3454 4704 6007 8005 9597
0349 1918 3590 4705 6011 8061 9627
0379 1945 3610 4913 6493 8274 9638
0384 2040 3854 5011 6527 8306 9666
0722 2048 3867 5032 6568 8503 9750
0757 2259 3902 5041 6684 8689 9786
0865 2281 3906 5076 6825 8711 9846
1054 2493 3938 5214 6877 8988 9954
1078 2532 4000 5440 6920 9037
1111 2654 4051 5510 6931 9106
1134 2678 4244 5518 6997 9236
1311 2752 4416 5599 7208 9264
1330 2960 4417 5756 7326 9421

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 742930
2nd Prize Rs.7000/- 27589
3rd Prize Rs.3500/-
29666 30265 46213 54398 60798
61604 71139 81212 86651 91284
4th Prize Rs.200/-
1853 1923 2103 2388 3149 3956 5326
5586 7443 8501
5th Prize Rs.100/-
1140 1997 3017 3148 4304 4370 4985
7168 8318 8605
6th Prize Rs.50/-
0104 1421 2764 3932 5577 7356 8985
0314 1422 2765 4070 5590 7379 9249
0365 1497 2843 4122 5776 7432 9265
0428 1889 2931 4212 5815 7513 9531
0512 2175 2980 4449 6136 7689 9546
0711 2178 3063 4483 6222 7767 9556
0722 2235 3152 4606 6500 7830 9765
0744 2249 3220 4634 6581 7945 9860
0754 2256 3342 4647 6600 7984 9907
0845 2366 3371 5106 6709 8042 9933
0857 2530 3411 5244 6744 8085
1039 2599 3441 5276 6789 8225
1124 2601 3610 5308 6931 8310
1339 2639 3747 5331 7269 8628
1350 2756 3793 5442 7322 8869

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 583312
2nd Prize Rs.7000/- 00603
3rd Prize Rs.3500/-
11516 21513 23919 36098 47452
49679 62123 86702 89334 91639
4th Prize Rs.200/-
2012 2691 3768 4827 5848 7581 7763
7947 8620 9307
5th Prize Rs.100/-
0662 2710 4011 4563 4985 5081 6114
6474 7022 7288
6th Prize Rs.50/-
0080 1321 3077 4728 6265 7875 9252
0091 1332 3097 4865 6359 7938 9261
0106 1349 3265 4901 6525 7941 9464
0323 1356 3428 4934 6661 7962 9553
0507 1541 3511 5120 6744 8076 9659
0674 1593 3667 5138 6813 8077 9764
0724 1607 3726 5197 6947 8181 9837
0748 1678 3999 5228 6980 8224 9870
0798 1890 4150 5267 7060 8349 9969
0900 1900 4214 5316 7351 8491 9975
0997 1912 4316 5347 7509 8537
1025 2103 4344 5473 7553 8574
1117 2234 4555 5881 7592 8768
1127 2609 4686 6107 7687 8783
1186 2997 4696 6253 7696 8784

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 532341
2nd Prize Rs.7000/- 98907
3rd Prize Rs.3500/-
17371 21651 32844 43234 54718
65313 65902 76433 87509 98104
4th Prize Rs.200/-
1333 1398 1496 2299 3377 3551 4059
4135 4698 5287
5th Prize Rs.100/-
0440 2082 2318 3403 4372 5795 7163
7416 7712 8926
6th Prize Rs.50/-
0013 1786 3503 4604 5836 6972 8784
0023 1976 3504 4714 5879 7015 8785
0037 2168 3516 4894 5981 7067 8807
0049 2230 3536 4940 6073 7106 8870
0050 2287 3645 5063 6144 7492 8960
0490 2582 3665 5142 6274 7558 9294
0500 2605 3737 5265 6326 7647 9527
0783 2996 3803 5273 6386 7757 9563
0793 3082 3864 5423 6452 7809 9575
0981 3199 3908 5455 6466 7865 9581
1238 3208 4091 5563 6516 8066
1264 3259 4149 5602 6546 8218
1559 3282 4255 5635 6719 8248
1750 3301 4264 5778 6746 8385
1759 3406 4601 5787 6861 8447

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 742825
2nd Prize Rs.7000/- 75944
3rd Prize Rs.3500/-
18758 29166 29984 31634 42433
53370 64390 64882 86633 97779
4th Prize Rs.200/-
1573 1913 2807 3013 3984 4769 6294
6691 6734 9127
5th Prize Rs.100/-
0325 2323 2501 3653 3675 3676 5721
9410 9836 9852
6th Prize Rs.50/-
0008 1618 2790 4183 5134 7049 8320
0038 1657 2817 4344 5388 7089 8361
0299 1685 2859 4360 5416 7191 8673
0582 1705 2989 4418 5537 7253 8926
0971 1853 3135 4522 5632 7354 9198
1003 1867 3181 4638 5726 7394 9214
1096 1897 3222 4685 5819 7591 9372
1177 1959 3254 4702 5892 7665 9620
1181 2052 3524 4790 5963 7679 9785
1321 2096 3583 4872 6102 7821 9833
1365 2244 3709 4934 6181 7870
1418 2367 3931 4983 6182 7946
1441 2677 4078 5039 6210 8121
1469 2762 4113 5071 6331 8246
1547 2765 4157 5124 6402 8275

## ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

≫తరం అతన్ని అరెస్టు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నేరుగా భద్రత మధ్య హైదరాబాద్‌కు తరలించారు. కాగా ఇదే కేసులో ఉదయ్ కుమార్ రెడ్డి తండ్రి జయప్రకాష్ రెడ్డిని కూడా సిబిఐ విచారిస్తోంది. వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజున అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలతో పాటు ఉదయ్‌కుమార్ రెడ్డి కూడా ఘటనా స్థలికి వెళ్లినట్లు సిబిఐ గుర్తించింది.

## సిట్ కస్టడీకి సుస్మిత, లౌకిక్

≫ ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. దీంతో ఈ కేసులో మొదట అరెస్టయిన 15 మందితో పాటు చివరగా సాయి లౌకిక్, సుస్మితలను అరెస్టు చేశారు. మొదట అరెస్టు చేసిన 15 మందిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించి కీలక సమాచారం రాబట్టగా చివరగా అరెస్టయిన లౌకిక్, సుస్మితల నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. వీరిని ఆదివారం వరకు విచారించనున్నారు. అనంతరం తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు.

**టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్, కార్యదర్శిల విచారణకు ఇడి నిర్ణయం?**

ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై మనీలాండరింగ్ కోణంలో విచారించేందుకు రంగంలో దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) అధికారులు ఇందులో భాగంగా ఈ కేసులో కీలకంగా వున్న ప్రవీణ్, రాజశేఖర్‌లను విచారించేందుకు నిర్ణయించి ఇందుకుగానూ అనుమతి కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. వీరిద్దరు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుండడం విదితమే వీరిని అక్కడే విచారించేందుకు ఇడి అధికారులు రెడీ అవుతున్నారు. అవసరం అయితే కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకుని ఇడి కార్యాలయానికి తరలించి విచారించే అవకాశాన్ని కూడా వారు యోచిస్తున్నారు. ఇదే సమయంలో ఈ కేసులో ఫిర్యాదిదారు అయిన టిఎస్‌పిఎస్‌సి సీనియర్ ఉద్యోగి సత్యనారాయణ, సాక్షిగా వున్న సెక్షన్ ఆఫీసర్ శంకరలక్ష్మిని ఇడి అధికారులు గురువారం నాడు సుదీర్ఘంగా విచారించడం విదితమే. ఈ సందర్భంగా టిఎస్‌పిఎస్‌సిలో జరిగే రోజువారి వ్యవహారాలతో పాటు పేపర్ లీక్ స్కాంకు సంబంధించిన అన్ని అంశాలపై వీరి నుంచి ఇడి అధికారులు వివరాలు సేకరించారు. ఈ వివరాల ఆధారంగా అవసరం అయితే మరోదఫా విచారణకు పిలుస్తామని ఇద్దరికి సమాచారం ఇచ్చి పంపించారు. అయితే తాజా సమాచారం ప్రకారం సత్యనారాయణ, శంకరలక్ష్మిలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా టిఎస్‌పిఎస్‌సిలోని కొందరు అధికారులను ఇడి అధికారులు విచారించే వీలుందని తెలిసింది. ఇందులో టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్‌లను మొదట విచారించాలని ఇడి నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై ఒక టి రెండు రోజుల్లో ఇడి అధికారులు నిర్ణయం తీసుకునే వీలుంది. మరోవైపు టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంపై ఇప్పటి వరకు జరిగిన విచారణ తాలూకు వివరాలను తమకు అందించాలని సిట్ అధికారులను ఇడి కోరగా అందుకువారు నిరాకరించడం తెలిసిందే. ఈ కేసు విచారణ ఇంకా పూర్తికాలేదని, మొదటి దఫాగా నివేదికను హైకోర్టుకు ఇచ్చామని సిట్ అధికారులు ఇడి అధికారులకు తెలిపారు. దీనిపై ఇడి అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఇదే విషయమై ఇడి అధికారులు కోర్టును ఆశ్రయించి సిట్ అధికారులు హైకోర్టుకు అందించిన నివేదిక కాపీని తమకు ఇవ్వాలని కోరేందుకు రెడీ అవుతున్నారు. ఈ స్కాంలో 40 లక్షల రూపాయలు మాత్రమే చేతులు మారాయని సిట్ అధికారులు చెబుతుండగా ఇడి అధికారులు మాత్రం అంతకన్నా ఎక్కువగానే మారివుంటాయని భావిస్తున్నారు.

## కేజ్రీవాల్‌కు సిబిఐ సమన్లు

≫ చిన మీదట చివరగా ఫిబ్రవరి 28వ తేదీన ఇడి అరెస్టు చేయడం తెలిసిందే. అంతకు ముందు ఆప్ నేతలతో సంబంధాలు కలిగివున్న సత్యేంద్ర జైన్, విజయ్ నాయర్ సహా పలువురిని సిబిఐ అరెస్టు చేయడం విదితమే. సిసోడియా సహా వీరంతా ఇంకా తీహార్ జైల్లోనే వుండడం గమనార్హం. కాగా ఇదే కేసులో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఇడి అధికారులు మూడుసార్లు విచారించడం తెలిసిందే. ఒక దశలో కవితను అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా విచారణకే ఇడి అధికారులు పరిమితం చేశారు. ఇదే కేసులో మిస్టర్ 420గా వున్న బడా మోసగాడు సుఖేష్ చంద్రశేఖర్ తాను ఆప్ నేతలతో పాటు బిఆర్‌ఎస్ నేతలకు కూడా కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చినట్లు ఆరోపించడం రాజకీయంగా సంచలనం రేపింది. దీంతో పాటు తాను కవిత సహా పలువురితో చాటింగ్ చేసినట్లు అతను తీహార్ జైలు నుంచి లేఖలు విడుదల చేయడం మరింత దుమారం రేపింది. సుఖేష్ ఆరోప ణలను కవిత సహా ఆప్ నేతలు ఖండించారు.

## ఖాళీ చేసిన రాహుల్

≫లోని భవనంలోనే ఉంటున్నారు. రాహుల్‌పై దాఖలైన ఓ పరువు నష్టం కేసులో ఇటీవల సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఆయన ఎంపి పదవిని కోల్పోయారు. ఆ కేసులో ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు రావడంతో..లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన ఎంపి పదవిని రద్దు చేసిన విషయం తెలిసిందే. తనకు విధించిన శిక్షను నిలిపివేయాలంటూ సూరత్ సెషన్స్‌కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్ ఈ నెల 20న విచారణకురానున్నది. ఒవేళ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వస్తే..రాహుల్ ఎంపి పదవిని పునరుద్ధరించే వీలుంటుంది.

## ఇందిరమ్మ రాజ్యం రావాలి

≫పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసింది బిజెపి. ఇది దుర్మార్గమైన కుట్ర. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వనరులున్నాయి. పచ్చటి ప్రకృతి ఉంది. మనసునిండా ప్రేమించే గిరిజన బిడ్డలున్నారు. రాష్ట్రం తెచ్చుకున్న ఆదిలాబాద్ బిడ్డలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పోడు భూముల సమస్య ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములను పట్టాలిచ్చి పంచింది. మా భూములు మాకే, మా సంపద మాకే, మా ఉద్యోగాలు మాకే అని పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొత్త భూములు పంచకపోగా..పంచిన ప్రతి గ్రామంలో గుంజుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆదివాసీలకు, గిరిజనులకు, పోడు భూముల పట్టాలు ఇస్తాం. ప్రాణహిత ప్రాజెక్టును బొందపెట్టి.. ఈ జిల్లా సస్యశ్యామలం కాకుండా చేసి, కాళేశ్వరం పేరుతో ఈ జిల్లాను ముంచుతున్న ఈ కెసిఆర్ ప్రభుత్వాన్ని కూడా ముంచాలని చెప్పేందుకే ఈ సభను ఏర్పాటు చేశాము. తప్పనిసరిగా కాళేశ్వరం ప్రాజెక్టులో కేసిఆర్‌ను ముంచిముంచి వదిలిపెడదాం. కాంగ్రెస్ ప్రభుత్వమే 2023లో అధికారంలోకి వస్తుంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కడతాం..ఆదిలాబాద్ జిల్లా భూములకు నీళ్లు పారిస్తాం. సింగరేణి అనేది తెలంగాణ పాలిట ఉద్యోగాల గని. మనం పోరాటాలు చేసింది కూడా ఉద్యోగాల కోసమే. ఒకప్పుడు సింగరేణిలో లక్ష 5వేల ఉద్యోగాలుంటే ఇప్పుడు 42వేలకు కుదించి, అనేక బొగ్గు బావుల్ని ప్రైవేటు పరం చేస్తుంటే..చూస్తు ఊరుకోవడానికి సిద్ధంగా లేము.. ఈ సంపదను మనది.. ఈ ఉద్యోగాలు మనవి. ప్రైవేటుకు ఇవ్వడం వల్ల రూరల్ ఆఫ్ రిజర్వేషన్ లేక ఎస్సీ, ఎస్టీల ఉద్యోగాలు కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంత బొగ్గు గనుల్ని సింగరేణికే ఉంచుతాం. ఉద్యోగాలన్ని స్థానికులకే ఇస్తాం. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తాం. మూడురకాల భూమి, దళిత బంధు, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని అనేక భ్రమలు కల్పించి అధికారంలోకి వచ్చిన కెసిఆర్‌బొగ్గు బావుల్ని అమ్ముకోవడం ఒక్కటే కాదు. వెట్టి చాకిరి నిర్మూలన కోసం నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములను సైతం ధరణి పేరుమీద వెనక్కి లాక్కుని పేదవాళ్లకు భూములు లేకుండా చేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం. ప్రతి పేదవారికి ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తాం ఫారెస్ట్ రైట్ యాక్ట్‌ను పక్కాగా అమలు చేస్తాం. సింగరేణి ఉద్యోగాలు స్థానికులకే ఉండేలా చేస్తామనారు.

## రెండో రాజధాని కావాలి

≫ఏర్పాటు చేసేందుకు సిఎం కెసిఆర్‌కు ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రకాశ్ అంబేద్కర్ పేర్కొన్నారు. సమాజంలో మార్పు కోసం ఆయన భావాలను ఎంతో అవసరమని... తన ఆదర్శాలను పాటించడమే మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. స్వాతంత్య్రం రాక ముందు బ్రిటిష్ వాళ్లు భారతావనిని ఏ విధంగా దోచుకున్నారో గ్రహించి... 1923లోనే రూపాయి సమస్యపై ఒక పరిశోధన పత్రాన్ని రాశారని కొనియాడారు. అంటరాని తనాన్ని పారద్రోలడానికి బిఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ వివరించారు. నవభారతంలో కొన్ని అతిచిన్నకులాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. ఆర్థిక దుర్బలత్వంపై పోరాడేందుకు ఇక్కడి సిఎం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే రాజ్యాంగ నిర్మాతఆశయాలను కూడా కెసిఆర్ ముందుకు తీసుకెళుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ గురించి ఆనాడే చెప్పిన రాజ్యాంగ రూపశిల్పి**

చిన్న రాష్ట్రాల ప్రతిపాదనకుముందుగా అంబేద్కర్ మద్దతిచ్చారని ఆయనమనుమడు గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, ఆయన ప్రాణ త్యాగం చేసేవరకు సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కూడా ఎంతో పోరాటం జరిగిందని పేర్కొన్నారు. రూపాయి బలోపేతం... దాని ఆవశ్యకతను ఆనాడే అంబేద్కర్ నొక్కి చెప్పారని తెలియజేశారు. దేశానికి రక్షణ సమస్య వస్తే మరో రాజధాని అవసరమని అందుకు హైదరాబాదే సరైందని చెప్పారని పేర్కొన్నారు. ఎందుకటే పాక్, చైనా నుంచి భాగ్యనగరం ఎంతో దూరంలో ఉందని భావించి... ఆనాడే ఎంతో దూరదృష్టితో ఆలోచించారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో జాతీయ నాయకులు కరువయ్యారని, వాజ్‌పేయి వంటి జాతీయ నాయకులు కనిపించట్లేదని ఆవేదన చెందారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి కొత్తదారి చూపించిందన్నారు. జాతి, ధర్మాలకు అతీతంగా రాజకీయాలు ఉండాలని ప్రకాశ్ అంబేద్కర్ కోరారు. దళిత బంధును ప్రారంభించినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

### వారం - వర్జ్యం

15-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
దశమి రా.07-24; శ్రవణం ఉ.06-26
తదుపరి ధనిష్ఠ తె.04-47
వర్జ్యం ఉ.10-09 ల 1-38
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** సామాన్య ధన లాభం. అకారణ మంగా మానసికంగా ఆందోళన చెందుతారు.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో స్వల్ప మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# అంబేద్కర్ లేకపోతే తెలంగాణ లేదు : మంత్రి కెటిఆర్

## పంజాగుట్ట చౌరస్తాలో విగ్రహం ఆవిష్కరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** బిఆర్ అంబేద్కర్ లేకపోతే తెలంగాణ లేదని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పంజాగుట్ట కూడలిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రులు మహమూద్అలీ, కొప్పుల ఈశ్వర్, ఎరబెల్లి దయాకర్ రావులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయత్వంలో భారతదేశంలోనే అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహం మన ఖైరతాబాద్ నియోజకవర్గంలోనే ఏర్పాటు చేయడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్ర సచివాలయంలో కూర్చుకున్న వారికి రాబోయే దశాబ్దాలు, శతాబ్దాలపాటు దిశానిర్దేశం చేసేవిధంగా అక్కడ అద్భుతమైన విగ్రహాన్ని నెలకొల్పామని పేర్కొన్నారు. అంబేర్కర్ ప్రవచించిన "బోధించు, సమీకరించు, పోరాడు" అనే దానిని ఒంటపట్టించుకుని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ అడుగడుగునా తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత వివరిస్తూ ..బోధిస్తూ ఎక్కడైనా తెలంగాణ ప్రయోజనాలకు అన్యాయం జరిగినా పోరాడుతున్నా మన్నారు. అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కెసిఆర్కే దక్కుతుందన్నారు. అలాగే పంజాగుట్ట సర్కిల్కు అంబేద్కర్ పేరు పెట్టేలా కృషి చేస్తానని పార్లమెంట్కు సైతం అంబేద్కర్ పేరు పెట్టేలా ఒత్తిడి తీసుకురావాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు ఓరుగల్లు పోరుగడ్డపై నిరుద్యోగ మార్చ్

## వేలాది మంది నిరుద్యోగులతో ర్యాలీకి సిద్ధమైన బిజెపి

## నిరుద్యోగ మార్చ్కు మద్దతు ప్రకటించిన ఒయు, కెయు జెఎసి నాయకులు

## ముఖ్యఅతిథిగా హాజరు కానున్న బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** టిఎస్పిఎస్సి ప్రశ్నపత్రాల లీకేజీపై బిజెపి సమర శంఖం పూరించింది. పేపర్ లీకేజీ విషయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ను బర్తరఫ్ చేయాలని, టిఎస్పిఎస్సి పూర్తిగా ప్రక్షాళన చేయాలని, లీకేజీతో నష్టపోయిన నిరుద్యోగులకు పరిహారం చెల్లించాలని ప్రధాన డిమాండ్లతో నిరుద్యోగ గర్జనకు సిద్ధమైంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్కుమార్ నాయకత్వంతో ఓరుగల్లు పోరుగడ్డపై శనివారం సాయంత్రం 4గంటలకు నిరుద్యోగ గర్జన్ పేరుతో హన్మకొండ కాకతీయ యూనివర్సిటీ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మంది నిరుద్యోగులతో ర్యాలీ నిర్వహించబోతుందన్నారు. బండి సంజయ్తో పాటు ముఖ్యనేతలు ఈ నిరుద్యోగ మార్చ్తో పాల్గొననున్నారు.
ర్యాలీ అనంతరం బండి సంజయ్కుమార్ నిరుద్యోగులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో ఆ నినాదానికి ఏ విధంగా తూట్లు పొడించిందనే విషయాన్ని ఎండగట్టనున్నారు. ఇప్పటికే కేయూ, ఓయూ విద్యార్థులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహార్రెడ్డి మాట్లాడుతూ ఓరుగల్లు పోరుగడ్డపై జరగబోయే నిరుద్యోగ మార్చ్ను జయప్రదం చేయాలని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. కెసిఆర్ పాలనలో దగాపడ్డ ప్రజలంతా నిరుద్యోగ మార్చ్కు సంఘీభావం తెలపాలన్నారు వరంగల్ నిరుద్యోగ మార్చ్ అనంతరం రాష్ట్రంలోని మిగిలిన ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ నిరుద్యోగ యువత ఏకం చేసిన భారీ ఎత్తున నిరుద్యోగు మార్చ్ నిర్వహించి కెసిఆర్ సర్కార్ను దించే వరకు పోరాటం చేస్తామన్నారు.

**అంబేద్కర్ మహాశయా మన్నించు**

మీ వంటి చారిత్రక పురుషుని విగ్రహాన్ని దళిత ద్రోహి ప్రారంభించడం బాధగా ఉందని బండి సంజయ్ అన్నారు. మీరు రాసిన రాజ్యాంగాన్ని తిరగరాస్తామంటూ మిమ్మల్ని అడుగడుగునా అవమానించినోళ్లే ఓట్ల కోసం మీ జపం చేస్తున్నారన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. నిరసనలు, ధర్నాలను నిషేదిస్తూ ప్రజాస్వామ్యాన్ని అడుగడుతునా ఖూనీ చేస్తున్నోళ్లే మీ సిద్ధాంతం గొప్పదని బాకాలు కొడుతున్నారన్నారు. దళితులను దారుణంగా మోసం చేసినోళ్లు, దళిత సిఎం, దళితులకు మూడు ఎకరాల హామిని తుంగలో తొక్కినోళ్లే ఓట్ల కోసం దళిత జపం చేస్తున్నారన్నారు. నిరుపేద దళిత కుటుబాలను గాలికోదిలేసి సొంత పార్టీ కార్యకర్తలకు దళితబంధు నిధులను పంచిపెడుతున్నాడన్నారు. అంబేద్కర్ మహాశయ మాట ఇస్తున్నా...2014 దాకా ఎందుకు 2023లోనే కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించి తీరుతాం, బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం, అధికారంలోకి వచ్చిన తరువాత మీ ఆశయాలకు అనుగుణంగా పాలన చేస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడతామని బిజెపి పక్షాన హామి ఇస్తున్నామన్నారు.

## నేడు లీషెట్ కలుషిత వ్యర్థజలాల శుద్ధి నిర్వహణ

# ప్లాంట్ను ప్రారంభించనున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** జవహర్నగర్ ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం తాను చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మరో కీలక మైలురాయిని అధిగమించబోతున్నది. ఇప్పటికే వర్థాల నిర్వహణలో దేశానికి ఆదర్శనంగ నిలుస్తున్న జిహెచ్ఎంసి, తాజాగా గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన లిక్విడ్ వేస్ట్(లీషెట్) చేసే ప్రయత్నాల్లో విజయం సాధించబోతుందన్నారు. శనివారం పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు దీన్ని ప్రారంభించనున్నారు. ఈ లీషెట్ శుద్ధి నిర్వహణ ప్లాంట్ వల్ల ఇక భవిష్యత్తులో జవహర్నగర్తో పాటు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి నీటి కాలుష్య సమస్య తలెత్తబోదు. ఇప్పటికే జవహర్నగర్ డంప్ యార్డు కేంద్రంగ పేరుకుపోయిన లీషెట్ వల్ల డంప్యార్డుకు దగ్గరలో ఉన్న మల్కారం చెరువు వ్యర్థ జలాలతో నిండిపోయింది. కొన్ని సందర్భాల్లో కలుషిత నీరు పొంగిపోవడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెరువులు కాలుష్యం అవుతున్న సమస్యను తెలంగాణ ప్రభుత్వం సవాలుగా స్వీకరించింది. ఇందుకోసం స్వల్పకాలంలో కొన్ని చర్యలు చేపట్టడంతో పాటు దీర్ఘకాలంలో ఈ సమస్యకు సంపూర్ణంగా చెక్పెట్టడం కోసం సమగ్రమైన పరిష్కారం ప్రణాళికను చేపట్టింది.
2017లో ప్రారంభించిన మొబైల్ ఆర్ఓ సిస్టం ద్వారా రోజుకు రెండు వేల కిలోలీటర్ల కెపాసిటీతో కలిసిన పాక్షిక ట్రీట్మెంట్ పరిష్కారాన్ని ప్రారంభించింది. ఆ తరువాత రోజుకు 4000 కిలోలీటర్లకు పెంచడం జరిగింది. దీంతో పాటు అప్పటికే వ్యర్థ జలాలు నిండిన మల్కారం చెరువులోని దాదాపు 11.60లక్షల కిలోలీటర్ల నీటిని శుద్ధి చేసేందుకు ప్రయత్నాలు కొనసాగాయి. దీంతో పాటు ఈ చెరువులోని వ్యర్థ జలాలు పొంగిపొర్లకుండా సుమారు నాలుగు కోట్ల 35లక్షలతో స్ట్రామ్ వాటర్ డైవర్షన్ నిర్మాణాన్ని పూర్తిచేసింది. జవహర్నగర్ డంప్యార్డుపై నుంచి వచ్చే వరక నీటి వలన జరగుతున్న కాలుష్యాన్ని పూర్తిగా అరికట్టడం కోసం ముందుగా డంప్యార్డుపైన క్యాపింగ్ పనులను చేపట్టింది.

# రాజ్యాంగంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు

## టిపిసిసి అధ్యక్షుడు, మల్కాజ్గిరి ఎంపి ఎ.రేవంత్రెడ్డి

## అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి చీఫ్



శామీర్పేటలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు, ఎంపి ఎ.రేవంత్రెడ్డి

**శామీర్పేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినట్లు, ఆయన స్ఫూర్తితో దళితులకు, గిరిజనులకు, బలహీనవర్గాల వారికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని టిపిసిసి అధ్యక్షులు, మల్కాజ్గిరి ఎంపి ఎ.రేవంత్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్పేట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగ ఆయన విగ్రహానికి రేవంత్రెడ్డి, టిపిసిసి నాయకులు వజ్రేశ్యాదవ్, హరివర్ధన్రెడ్డి, పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయితే శుక్రవారం నగరం నుంచి శామీర్పేట మీదుగా రాజీవ్రహదారిన మంచిర్యాల్లో జరిగే కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్తూ శామీర్పేట మండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో రేవంత్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా దళితసేన ప్రధాన కార్యదర్శి తుంకి మల్లేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు,ఎంపి ఎ.రేవంత్రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని, దేశానికి గుర్తింపు తెచ్చిన వారిలో మహాత్మాగాంధీ, అంబేద్కర్లు మహానీయులు అని అన్నారు. దేశానికి వారు స్ఫూర్తిగా నిలిచారని ఆయన అన్నారు.
దళితులకు, గిరిజనులకు, బలహీనవర్గాల వారికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని, అంబేద్కర్ విధానాలను స్ఫూర్తిగా తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ హయాంలో లోకసభ స్పీకర్గా, రాష్ట్రపతిగా పనిచేసిన మీరాకుమారి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు శ్రీకారం చుట్టటం హర్షించదగ్గ విషయమన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జరుపుకునే విధంగ ఎఐసిసి అధ్యక్షులు,రాజ్యసభ కాంగ్రెస్ ఫ్లోర్లీడర్ మల్లిఖార్జున్ఖర్గే పాల్గొంటు ఉండటం, కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతను చాటుతుందన్నారు. గతంలో మూడుచింతలపల్లిలో జరిగిన సభలో పేర్కొన్న విధంగ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రగతిభవన్ను అంబేద్కర్ విజ్ఞాన్భవన్గా, విజ్ఞాన కేంద్రంగ మారుస్తామన్నారు. మండల దళితసేన నాయకుల కోరిక మేరకు శామీర్పేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ భవనం నిర్మించటానికి ఎంపి నిధుల నుంచి 15లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు, వెంటనే ఉత్తర్వులు కూడ అందజేస్తానని, జిల్లా కలెక్టర్తో మాట్లాడి ఎస్సీ,ఎస్టీ సబ్ప్లాన్ నిధుల ద్వారా కూడ అంబేద్కర్ భవన నిర్మాణంకు కృషి చేస్తానని టిపిసిసి అధ్యక్షులు,ఎంపి రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. జడ్పీ నుంచి 10లక్షలు మంజూరు ఉన్నట్లు, భవన నిర్మాణానికి కృషి చేస్తామని జడ్పీటిసి అనితలాలయ్య పేర్కొన్నారు. జడ్పీనుంచి తన సహకారం ఉంటుందని జడ్పీఫ్లోర్ లీడర్ హరివర్ధన్రెడ్డి కూడ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్యాదవ్ (జంగయ్యయాదవ్), టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్రెడ్డి, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, శామీర్పేట సిఐ సుధీర్కుమార్, జిల్లా దళితన సేన ప్రధాన కార్యదర్శి తుంకి మల్లేశ్, రాష్ట్ర దళితసమాఖ్య అధ్యక్షులు బిఎన్. రాంమోహన్, దళితసేన నాయకులు ఓంప్రకాశ్, కైర గణేశ్, తుంకి బిక్షపతి, మండలాల, మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్గౌడ్, బి.నర్సింలు యాదవ్, బి.జైపాల్రెడ్డి, ఎంసిపల్లి వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పి.బాలేశ్, మహేశ్గౌడ్, పోచయ్య, భరత్సింగ్, మధు సూదన్రెడ్డి, మహేందర్యాదవ్, శ్రీనివాస్,నాగేశ్వర్గౌడ్, యాదగిరి, మల్లేశ్, జైపాల్రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్.. దమ్ముంటే నా ప్రశ్నలకు జవాబివ్వు

- లేదా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఇన్నేళ్లుగా అంబేద్కర్ జయంతి, వర్ధంతి ఎందుకు నిర్వహించలేదు?
- దళితుడిని సిఎం ఎందుకు చేయలేదు?

బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్కుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు హాజరుకాకుండా అమానించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో పాటు కోట్ల రూపాయలు వెచ్చించి ప్రచారం చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్కుమార్ ఆరోపించారు. ఇన్ని సంవత్సరాలుగా అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తామని ఎందుకు ఇవ్వలేదు? దళితుల పేరుతో ఉన్న జాగలను ఎందుకు లాక్కున్నారు? ఫీజు రీయంబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ నిధులు ఇవ్వకుండా పేదలకు విద్యా, వైద్యాన్ని ఎందుకు దూరం చేశారని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్కు దమ్ముంటే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, లేని పక్షంలో దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత టాంక్ బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహ వద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కృష్ణప్రసాద్, సీనియర్ నేతలు చింతా సాంబమూర్తి, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుభాషలతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు.
ఈ సందర్భంగా బండి సంజయ్కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, పేద వర్గాల దిక్సూచి అంబేద్కర్ అన్నారు. ఉన్నోడు కాదు, అగ్రకులస్తుడు కాదు చిన్నప్పటి నుండే కష్టపడి చదువుకుని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితం ధారపోసిన వ్యక్తి అన్నారు. తనలాగ రాబోయే తరాలు ఇబ్బంది పడకూడని అనేక సంస్కరణలు తీసుకొచ్చిన నేత అన్నారు. తనలాగే రాబోయే తరాలు ఇబ్బంది పడకూడదని అనేక సంస్కరణలు తీసుకొచ్చిన నేత అని, అణగారిన వర్గాల దిక్సూచి అంబేద్కర్ అని ఐక్యరాజ్యసమితి పొగిడిం దంటే అంబేద్కర్ గొప్పతనం అర్థం చేసు కోవచ్చునన్నారు. ప్రపం చంలో ప్రజాస్వామ్యం సన్నగిల్లుతుంటే 140 కోట్ల భారత్లో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందంటే అం దుకే అంబేద్కర్ రాజ్యాంగామే కారణం అన్నారు. సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు అందించాలనే ఉద్దేశ్యంతో అంత్యోదయ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి అంబేద్కర్ అని, దేశ విభజనను, 370 ఆర్టికల్ను వ్యతిరేకించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు అంబేద్కర్ను ఓడించిన పార్టీ కాంగ్రెస్ అయితే అంబేద్కర్కు భారత రత్న ఇచ్చేలా చేసిన పార్టీ బిజెపి అన్నారు. అంబేద్కర్ జన్మించిన, మరణించిన, నివసించిన, చదువుకున్న స్థలాలను పంచ్ తీర్థాలుగా తీర్చిదిద్దిన పార్టీ బిజెపి అన్నారు. అంబేద్కర్లో ఆలోచన, ఆశయాలను కొనసాగిస్తున్న పార్టీ బిజెపి అన్నారు.

# 'దళిత బంధు' పథకం దేశానికి ఆదర్శం కావాలి

- అన్ని రాష్ట్రాల్లో ఈ పథకం అమలు చేయాలి
- ఆర్థిక ప్రగతిని సాధించడంలో దళిత బంధు దోహదపడుతుంది
- అంబేద్కర్ మనవడు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** దళిత బంధు పథకం దేశానికి ఆదర్శం కావాలని డాక్టర్ బి.ఆర్.అంబద్కేర్ మనవడు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ ఆకాంక్షించారు. దళితుల ఆర్థిక, సామాజిక సాధికారత, దళితుల ఉద్ధరణ కోసం ఆలోచించి కెసిఆర్ కొత్తగా దళితబంధు పథకం తెలంగాణలో అమలు చేయడంవల్ల దళితులకు విద్యాపరంగా మాత్రమే కాకుండా ఆర్థిక ప్రగతిని సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గంలో అమలవుతున్న దళితబంధు పథకాన్ని పరిశీలించడానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమాలకర్తో కలిసి హెలికాప్టర్ ద్వారా ఆయన హైదరాబాద్ నుండి హుజురాబాద్కు వచ్చారు. హుజురాబాద్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాలులర్పించారు. అనంతరం జమ్మికుంట, హుజురాబాద్లలోని విజయవంతంగా నడుస్తున్న ఆరు దళితబంధు యూనిట్లను పరిశీలించడంతోపాటు పథకం ద్వారా చేకూరిన ప్రగతిని, ఆర్థిక పురోగతిని గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హుజురాబాద్ కేంద్రంలో ఆరుగురు లబ్ధిదారులు కలిసి ఏర్పాటు చేసిన మెడ్రనైజ్డ్ ఫ్లెక్సి షాపును ప్రారంభించారు. జమ్మికుంటలో అనుగోల్డెన్ బేకరిని సందర్శించి షాపులో తయారు చేసిన ప్రత్యేకమైన కేక్ను కట్ చేసి లబ్ధిదారులకు తినిపించారు. హుజూరాబాద్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదల కొరకు అనేక కార్యక్రమాలను ప్రభుత్వాలు రూపొందించి, ప్రవేశపెట్టినప్పటికి బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కౌంటర్ గ్యారెంటీ, మార్టిగేడ్ అడగడం వల్ల రుణాలు పొందలేకపోయారన్నారు. దళితబంధు వంటి గొప్ప పథకం ద్వారా సాధించిన ఘనతను ఎ పథకాలు సాధించలేకపోయాయని, దళితబంధును విజయవంతం చేయడంలో కృషి చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా పేరుపేరున కృతజ్ఞతలను తెలియజేశారు. దళితబంధు పథకం దేశంలో సరికొత్త ప్రయోగమని ఉద్ఘాటించారు. దళితబంధు లాంటి మహోన్నత పథకాన్ని ఒక్క తెలంగాణలో మాత్రమే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలలో కూడా అమలు చేయాలన్నారు. దళిత బంధు పథకం ద్వారా కేసీఆర్ దేశానికి దారి చూపాలన్నారు.
కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్రభుత్వ విఫ్ పాడి కౌశిక్రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే విఫ్ బాల్క సుమన్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, సిపి.సుబ్బరాయుడు, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణరావు, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జివి.శ్యామ్ప్రాసద్లాల్, జడ్పీ సిఇఒ ప్రియాంక, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్సీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**హుజూరాబాద్లో...** దళిత బంధు పథకం చాలా బాగుతుంని, దళిత బంధు పథకం దేశానికే ఆదర్శం కావాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుమడు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



70 యేండ్లుగా దేశంలో దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపడక ఇబ్బందులు పడుతున్న తీరును చూశానని, ఇలాంటి పథకాలు ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నపటికి ష్యూరిటి అడుగుతుండడంతో దళితుల అర్థికాభివృద్ది జరగడం లేదని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 30 శాతం బలహీన వర్గాలకు చెందిన వారిని కూడా దళిత బంధు పథకంలో చేర్చాలని సిఎం కెసిఆర్ను అభ్యర్థిస్తానన్నారు.

# ఇక జీవాలకు జీవ బంధు

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జీవాలకు బీమా పథకం జీవ బంధును అమలు చేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించిన అధ్యయన నివేదికను ఇప్పటికే ప్రభుత్వానికి సంబంధిత అధికారులు సమర్పించినట్లు వెల్లడైంది. త్వరలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. వివిధ ప్రమాదాల్లో చనిపోయిన జీవాలకు సంబంధించిన పెంపకందారులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకువస్తోంది. జీవ బంధు పథకం కింద గొర్రెలు, మేకలు ప్రమాదంలో చనిపోయినట్లయితే సంబంధిత పెంపకందారునికి పరిహారం అందుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో చిన్న, పెద్ద జీవాలు కలిపి సుమారు 2 కోట్లకు పైగా గొర్రెలు, 50 లక్షల మేకలు ఉన్నాయి. ఇవి మేతకు వెళ్లే సమయంలో రోడ్డు ప్రమాదాలు, కుక్కల దాడి, పిడుగు పడటం, రైలు ప్రమాదాలు వంటివి ఏటా దాదాపు 5 వేల నుండి 6 వేల వరకూ జీవాలు మృత్యువాత పడుతున్నట్లు అంచనా.

# ఎస్ఐ, ఎఎస్ఐ పరీక్షల కీ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త: పోలీసు కొలువుల భర్తీలో భాగంగా ఈ నెల ఎనిమిది, తొమ్మిదవ తేదీలో జరిగిన ఎస్ఐ తత్సమాన పోస్టులు, ఏఎస్ఐ పోస్టులకు సంబంధించిన తుది రాత పరీక్షల కీని పోలీసు శాఖ శుక్రవారం విడుదల చేసింది. శనివారం ఉదయం నుంచి దీనిఇని పోలీసు వెబ్సైట్లో అందుబాటులో వుంచుతారు. దీనిపై అభ్యంతరాలు వుంటే శనివారం ఉదయం ఎనిమిది గంటల నుంచి 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు తెలప వచ్చని పోలీసు శాఖ పేర్కొంది.



## గాంధీభవన్లో అంబేద్కర్కు నివాళులు అర్పించిన నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** బాబాసాహెబ్ డా.బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్రావు, ప్రధాన కార్యదర్శి కైలాష్, నాయకులు రవి, వీరయ్యలు పాల్గొన్నారు.

# కుడికాలికి బదులు ఎడమ కాలికి ఆపరేషన్

## వైద్యుడి గుర్తింపు రద్దు

## మరో ఘటనలో ఒక ప్రైవేటు వైద్యుడి గుర్తింపు రద్దు

## ఉత్తర్వులిచ్చిన స్టేట్ మెడికల్ కౌన్సిల్

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహారించిన ఇద్దరు ప్రైవేటు వైద్యులపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వైద్య మండలి నిర్ణయం తీసుకుంది. కుడి కాలికి బదులు ఎడమ కాలికి ఆపరేషన్ చేసిన వైద్యుడితోపాటు.. డెంగ్యూకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ గుర్తింపును రద్దు చేస్తూ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకరి గుర్తింపును 6 నెలల పాటు రద్దు చేయగా.. మరొక వైద్యుడి గుర్తింపును 3 నెలల పాటు రద్దు చేస్తూ రాష్ట్ర వైద్య మండలి ఛైర్మన్ డాక్టర్ వి రాజలింగం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గుర్తింపు రద్దుయిన ఇద్దరు వైద్యులు తమ సర్టిఫికెట్స్ను రాష్ట్ర వైద్య మండలికి అందజేయాలని ఆదేశించారు. హైదరాబాద్లోని ఈసీఐఎల్ ప్రాంతానికి చెందిన డాక్టర్ కరణ్ ఎం పాటిల్ అనే ఆర్థోపెడిషియన్ ఓ రోగికి ఎడమ కాలికి ఆపరేషన్ చేయాల్సి ఉండగా కుడికాలికి చేశరు. ఈ తప్పిదాన్ని రెండు రోజుల అనంతరం గుర్తించి తిరిగి ఎడమ కాలికి ఆపరేషన్ చేశారు. దీనిపై బాధితులు జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేయడంతో .. విచారణ జరిపిన డీఎంహెచ్వో వైద్యుడి తప్పిదానిన నిర్ధారించారు. దీంతో డాక్టర్ కరణ్ గుర్తింపును రద్దు చేస్తూ రాష్ట్ర వైద్య మండలి నిర్ణయం తీసుకుంది. 6 నెలలపాటు గుర్తింపును రద్దు చేస్తూ రాష్ట్ర వైద్య మండలి ఛైర్మన్ ఉత్తర్వులిచ్చారు. మరో ఘటనలో మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ వ్యక్తి డెంగ్యూతో ఆసుపత్రిలో చేరగా చికిత్స అందించిన వైద్యుడు డాక్టర్ సీహెచ్ శ్రీకాంత్ అన్ని సకాలంలో మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి తరలించాలని సిఫారసు చేయలేదు. దీంతో రోగి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు వైద్యుడి నిర్లక్ష్యంపై కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ విచారణ నిర్వహించి.. వైద్యుడి నిర్లక్ష్యాన్ని నిర్ధారించారు. కలెక్టర్ నివేదిక ఆధారంగా రాష్ట్ర వైద్య మండలి విచారణ చేపట్టి డాక్టర్ శ్రీకాంత్ గుర్తింపును రద్దు చేస్తూ రాష్ట్ర వైద్య మండలి ఛైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారు. గుర్తింపు రద్దుపై 60 రోజుల్లో అప్పీల్ చేసుకునేందుకు ఇద్దరు వైద్యులకు అవకాశం కల్పించారు.

వార్త


ప్రతీకార చర్యతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి.

-ఫ్రాన్సిస్ బేకన్

# విద్యార్థుల జీవితాలతో వ్యాపారాలొద్దు!

గంటె బరువైతే వంట బాగావస్తుందా? మోత బరువుతప్ప. అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. వివిధ పథకాల పేరుతో దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు గుమ్మరించారు. కానీ ప్రకటనలు ఇచ్చే విషయంలో పథకాలు ప్రవేశపెట్టే దాంట్లో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లాగానే కొందరు రాజకీయ నాయకులు ఈ విద్యావ్యాపారంలో ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పింది. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలాగానే ఉంది. ఎంతో మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారో వర్ణించలేం. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ కోర్సు ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలక దశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువు చెప్పించేందుకు తలతాకట్టు పెట్టి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లుఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికి మించిన శ్రమ చేస్తున్నారు. ఈచదువుల కోసమే ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఈ పోటీలో కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇంటర్ విద్య బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారుల నిర్వాకంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకురెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు రకరకాల విన్యాసాలతో నమ్మించి, కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో మరే కారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. పాలకుల చేతకానితనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిలుతున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దాదాపు ఇరవైవేల కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనా. ఈనాడు అన్ని వ్యాపారాల్లో కల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలు తమని ఏమీచేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాలకు పెరిగిపోయింది. నిర్దిష్టమైన ఫీజులు వసూలు చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులను అధికశాతం యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్సు ల్యాబ్‌లు, లైబ్రరీలు మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలివుండేలా నిబంధనలను రూపొందించి, వీటిని పాటించేవారికే అనుతులు ఇవ్వాలని చట్టం స్పష్టంగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఆటస్థలాలు సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం కూడా లేని కళాశాలలు ఎన్నోఉన్నాయి. అసలు అనుమతిలేకుండా నడుస్తున్న కాలేజీలు కూడా ఉన్నాయంటే అధికారయంత్రాంగం ఏమేరకు సమర్థవంతంగా పర్యవేక్షణ చేస్తున్నదో అర్థమవుతున్నది. చివరి నిమిషంలో ఆ విద్యార్థులను మరో గుర్తింపు కలిగిన కాలేజీ పేరుపై పరీక్షలు రాసేందుకు అనుమతిస్తున్నారు. వీటిని నిరోధించడానికి నెలనెలా వేలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఎందుకు చేతులుకట్టుకొని కూర్చుంటున్నారో అర్థం కాకపోవడానికి అదేమి బ్రహ్మరహస్యంకాదు. ఇక పరీక్షల నిర్వహణలో లోపాల గూర్చి ఎంత తక్కువగా చర్చించితే అంత మంచిదేమో. ఎంసెట్ పరీక్షాపత్రాలు ఇన్నేళ్లుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అర్థం చేసుకోవచ్చు. చాలావిషయాలు బయటకు పొక్కనివ్వడం లేదు. ఒకవేళ తెలుసుకున్నా ఆధారాలు దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా పక్కమనిషికి కూడా అనుమానం రాకుండా రహస్యంగా పనిచేసి పెట్టడంలో కొందరు అధికారులు ఆరితేరిపోయారు. కాలేజీలను విద్యార్థులతోసహా అమ్మకాలకు పెడుతున్నారంటే పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడం లేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు ఉన్నారు. ఇలాంటి వారు తగ్గిపోతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే వారిని విమర్శించేకంటే నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతాల రూపేణ తీసుకుంటున్న అధికారగణాన్ని తప్పుపట్టాలి.

ఒర నుంచి తీసిన కత్తివంటి శత్రువు కంటే, మంచిగా ఉంటూ హానిచేసే బంధువు ప్రమాదకారి.



తిరుక్కురళ్

ప్రార్థన ఏమాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.



గాంధీజీ

## ప్రజావాక్కు

### చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి

తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు వరకు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, హైదరాబాద్ మహానగరంలో చాలా చోట్ల బస్టాండ్‌ల వద్ద నిలువ నీడలేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చంటిపిల్లల తల్లులు, వృద్ధులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే సమయాల్లో ఇదికన్పిస్తుంది. జిహెచ్‌ఎంసిలో గతంలో ఉన్న బస్టాండ్లను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి నిర్మించలేదు. వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనంకలిగేలా చలువపందిర్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా చలివేంద్రాలుఅందుబాటులో ఉండేలా ఆర్టీసీచర్యలు చేపట్టాలి. తద్వారా జనం, ప్రయాణికులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించవచ్చు. చలివేంద్రాలతో దాహార్తి తీర్చవచ్చు. ప్రయాణికుల సంక్షేమానికి ఆర్టీసీ ఇలా చేస్తే బాగుంటుంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అసత్య ప్రచారం అనర్థదాయకం!

ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో తనకు ఇల్లు, వాకిలి లేదని, ఆస్తిపాస్తులు లేవని, మీడియా సంస్థలు కూడా లేవని అధికార వేదికలపై నుంచి ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ రోజు దినపత్రికల్లో ఆయన దేశంలోనే అత్యంత ధనిక సిఎం అని ఎన్నికలసంఘంవారి వద్దనుంచి సేకరించిన వివరాలు ప్రచురించాయి. ముఖ్యమంత్రిస్థాయిలోఉన్నవారు ఇలా నిస్సిగ్గుగా ప్రజలకు అబద్ధాలుచెప్పడం ప్రజలను నమ్మించవచ్చునన్న ధీమాగా భావించాలి. ఇప్పుడు వాస్తవాలు తెలిసాయి. కనుక ప్రజలు నిజాయితీ లేని వారికి తగు సమయంలో గుణపాఠం చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరు జిల్లా

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రతిపక్ష పార్టీఎన్నికల్లో గెలుపొందితే ఓర్వలేరు. మంచి పేరుతెచ్చుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నవారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. వారిని నానా రకాలుగా వేధించి అరెస్టు చేయిస్తారు. తమ నేతను చిన్నమాట అన్నాఇలానే చేస్తారు. ఆయనపై వ్యతిరేక వార్తలను ప్రసారం చేసే ఛానల్స్‌ని వార్తా సంస్థలని మూయించేస్తారు. ఇలాచేయడం సమంజసమేనా? ప్రజాస్వామ్యవాదులు ఇలా చేస్తారా? రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు, గెలుపోటములు, సహజమని బిజెపి పాలకులకు తెలియదా? ఎమర్జెన్సీ అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసారని విరుచుకుపడే నేటి నాయకులు ఇప్పుడు చేస్తున్నదేమిటి?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### డిప్యూటీ ముఖ్యమంత్రా లేక డిప్యూటీ మంత్రా?

కళత్తూరు నారాయణస్వామి మన రాష్ట్రానికి ఒకడిప్యూటీ (ఉప) ముఖ్యమంత్రి. సామాజిక న్యాయంలో భాగంగాదళిత సామాజిక వర్గానికి చెందిన వారికి ఆ పదవి దక్కింది. అయితే గత ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం ఒక గ్రామానికి రోడ్డు వేయిస్తానని వాగ్దానం చేశారు. నాలుగు సంవత్సరాలు గడిచినారోడ్డు వేయించలేకపోయారు. మరల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ గ్రామానికి వెళ్లగా, గ్రామస్తులు రోడ్డు గురించి మొరపెట్టుకుంటే ముఖ్యమంత్రి, అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా రోడ్డు వేయించలేకపోయానని నీళ్లు నమిలారు! ఈ పరిణామాలను విశ్లేషిస్తే పెత్తందార్లు ఎవరు? సామాజిక న్యాయం అర్థం ఏమిటి? వాగ్దానం అమలు కాకపోయినా ఆ గ్రామంలో ఇళ్లకు స్టిక్కర్లు వేస్తారా? ఇది ప్రజారంజక పాలనా లేక పెత్తందార్ల రాజ్యమా?

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

ప్రజాస్వామ్యంలో నూటికి నూరు ఎవరికీ రావు అని ప్రభుత్వ సలహాదారు సజ్జలగారు సెలవిచ్చారు. ముఖ్యమంత్రి గారు మాత్రం 175కు175 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం అని ప్రభుత్వ వేదికలమీదనుంచే సవాల్ విసురుతున్నారు. ముఖ్యమంత్రిగారి మాటలు విశ్వాసంలోకి తీసుకున్నా, వాస్తవ పరిస్థితులను పరిశీలించినామనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. సలహాదారులు పాలకులకు సమస్యలు సృష్టించకూడదు. సజ్జలగారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే ముఖ్యమంత్రి గారు మరింత ధైర్యంగా ముందుకు పోగలరు.

-జి.రామకృష్ణా, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రపంచ శాంతి కావాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో అగ్రరాజ్యాలు కాకుండా చిన్నదేశాలుకూడా అణ్వాయుధాలు తయారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరకొరియా, పాకిస్థాన్ లాంటి దేశాల దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయి. ఇందువలన ప్రపంచానికి పెను ప్రమాదం ఏర్పడుతుంది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మంచివ్యక్తికాదు. ఎప్పుడుఅమెరికాతో కయ్యానికిసై అంటాడు. పాకిస్థాన్ తీవ్రవాదదేశం. అణ్వాయుధాలు తీవ్రవాదుల చేతులో పడితే పెనుప్రమాదం. ముఖ్యంగా భారత్‌కు పెను ముప్పు. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం ఇంకా కొనసాగిస్తుంది. ఈ విషయాలు గమనిస్తే ప్రపంచ శాంతికి విఘాతం కలిగే అవకాశంఉంది. కావున అగ్రరాజ్యాలు సహనం పాటించాలి. ప్రపంచశాంతి విషయంలో భారత్ చొరవ చూపాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపం!

దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనేభావంతో పక్కపార్టీలవైపు చూస్తున్నారు. ఇతరపార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలకబాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలాసున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరంకాదు.

దామెర్ల సాయిబాబా

కష్టకాలంలో కలిసి ఉండడం, కలిసి ఉంచడం అందరివల్ల అయ్యేపనికాదు. చెరువులోకి నీరు చేరినప్పుడు కప్పలు చేరుకుంటున్నట్లే అధికారం కలిగిన నాడు వందిమాగధులు చకచక చేరు కుంటారు. నీరుపోగానే కప్పలు ఎలా వెళ్లిపోతాయో వీరు కూడా అలానే అదృశ్యం కావడం సహజం. అలాగే అధికారం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండదు. ఒకసారి అధికారహోదాను అనుభ వించి ఆ తర్వాత పదవి లేకుండా సాధారణ వ్యక్తులుగా జీవనం సాగించడం అందరు అంత సులభంగా జీర్ణించుకోలేరు. అందుకే 'అధికారమంతమందు చూడవలె ఆ అయ్యా సౌభాగ్యముల్...' అన్నారు పెద్దలు. రాజకీయాల్లో పదవులు లేనివారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో, వారు అంతకుముందు పదవుల్లో ఉన్నప్పుడు ఎలా ఒకవెలుగు వెలిగారో బేరీజు వేసుకుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. అధికారం లేనప్పుడు అందరిని ఐక్యంగా గీటుదాటకుండా ఉంచడమనేది ఎంతో కష్టతరమైన పని. అందులోనూ పార్టీ రాజకీయ పరిస్థితి ఆశాజనకంగా లేనప్పుడు కనుచూపు మేరలో మెరుగుపడే అవకాశాలు కన్పించనప్పుడు కప్పదాట్లు ఆపడం సామాన్య విషయం కాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబుదారీతనం మృగ్యమైపోతున్న ఈ దుర దృష్టకర రోజుల్లో పార్టీలోని సభ్యులను, శ్రేణులను కట్టడి చేయ డం సాధ్యమయ్యే పనికాదని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నదేమో ననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో అవమానకర ఘోరపరాజయం తర్వాత కూడా ఇప్పటికీ ఆ పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడలేదని చెప్పొచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులమని చెప్పుకునే పెద్దలను ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మూలన కూర్చోబెట్టారు. ఈ పార్టీలో ఉంటే భవిష్యత్ లేదని అధికశాతం నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గత ఎన్నికల్లో వ్యూహాత్మకమైన పొరపాట్లు, తప్పులతో పరా జయంపాలైన తర్వాత కూడా పార్టీ నేతల్లో కనువిప్పుకలగక పోవడం దురదృష్టకరం. వాస్తవంగా ఓటమి అనేది భవిష్యత్‌లో సాధించే విజయానికి నిచ్చెనలాగా ఉపయోగపడాలి. చేసిన పొరపాట్లను, తప్పు ఒప్పులను సమీ క్షించుకొని, ఆత్మపరిశీలన చేసుకొని సరిదిద్దుకొని ముందుకు అడుగువేస్తే ఆ ఓటమి మళ్లీ ఎదిగేందుకు మెట్లులాగా ఉపయోగ పడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి కన్పించడం లేదు. అయితే ఒకమాట నిజం కావొచ్చు. కాలం ఎవరికీ ఒకేవిధంగా ఉండదు. కాలం కలిసివచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే ఎంత అనుకూలంగా తోసుకు వస్తాయో కలిసిరానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్ప అన్నట్లుగా ఆనందోత్సవాలతో విర్రవీగడం, కలిసిరాన ప్పుడు పరనిందలతో నిర్వేదంతో మునిగితేలడం మానవ నైజం. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది కాదనలేని వాస్తవం. కాలం కలిసిరానప్పుడు అన్ని తప్పటడుగులే పడతాయని వేదాం తులవాదన. ఏదిఏమైనా కలిసివచ్చినకాలంలో అవకాశాలు ఉపయోగించుకొని గర్వంతో విర్రవీగకుండా మంచి కార్యక్రమాలతో ప్రజలకు, పార్టీకి సేవలు అందించిన నేతలకు చిరకాలం ప్రజల హృదయాల్లో చోటు దక్కుతుంది. అదే అధికార గర్వంతో కన్నుమిన్ను కానక ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా భోంచేసి లక్ష్మీపుత్రులైతే అప్పటికప్పుడు తాత్కాలికంగా సంతృప్తి చెందినా ఆతర్వాత వాటి పరిణామాలు, ప్రభావాలు ఆ నేతలు, పార్టీలపైన, పడకతప్పదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. పరాజయా లకు గల కారణాలు, కారకులను లోతుగా అధ్యయనం చేసి ఆత్మ పరిశీలన చేసుకొని ఓటమికి జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని భవిష్యత్‌లో విజయానికి ఒక మెట్టుగా ఉపయోగించుకోవాల్సిన పెద్దలు ఆ వైపు అడుగులు వేయడం లేదు. సమీక్షలు, సమావేశాలకు కొరత లేదు. అయితే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకోవడంలో హస్తినపెద్దలు విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ముఠాలు, గ్రూపులు, అంతర్గత విభేదాలు, ఒకటేమిటి ఎన్ని అవలక్షణాలు ఉండాలో అన్నీ పార్టీని కోలుకోలేకుండా చేస్తున్నాయి.

## ఒక్క మాట

క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపంగా పరిణమిస్తున్నది. గత ఎన్నికల్లో కూడా ఈ అంతర్గత కుమ్ములాటల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నో స్థానాల్లో ఓటమి పాలైంది. ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. ఇలాంటి ఎన్నో వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగాయి. ప్రతిచిన్న విషయానికి ఢిల్లీ ప్రదక్షిణలు తప్పలేదు. ఎంతటి తీవ్ర విషయాన్ని అయినా ఎన్ని రోజులైనా నాంచ్చి నాంచ్చి ఎదురుచూసి, ఎదురుచూసి కళ్లుకాయలు కాచేలా చేయడంలో కాంగ్రెస్ అధిష్టానవర్గం పెద్దలకు మించినవారు లేరని చెప్పొచ్చు. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందన్న మాట వాస్తవమే కావొచ్చు. తొందరపాటు పనికిరాదనేది నిజమే కావొచ్చు. కానీ ఆలస్యంతో అమృతంకూడా విషమవుతుందనే సూక్తిని కాంగ్రెస్ పెద్దలు విస్మరిస్తున్నారేమో. గతంలో ఎన్నో అనుభవాలు చవిచూసిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఈ జాడ్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. హైకమాండ్ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించే సాహస చేయలేకపోయినా పక్కచూపులు చూడడమేకాదు ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారీగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నవారు కూడా లేకపోలేరు. ఇక తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంచివక్త. వ్యూహాత్మకంగా వ్యవహరించగలుగుతున్నారు. తన ఉపన్యాసాలతో ముఖ్యంగా యువతను ఆకర్షించగలుగుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే టక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యల్లో ఆరితేరినవారు. అయితే పార్టీలోని అన్నివర్గాలను, ముఠాలను సమైక్యంగా ముందుకు నడిపించలేకపోతున్నారు. తాను నడవడం కాదు పార్టీని ముందుకు నడపాలనే విషయాన్ని అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. దీనికితోడు రాష్ట్ర పరిస్థితి పట్ల అవగాహనలేని వారు పార్టీ భవిష్యత్ గురించి పట్టించుకోని కొందరు నాయకులు హస్తిన చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధిష్టానపెద్దల చెవుల్లో ఇల్లు కట్టుకొని లేనిపోని మాటలు చెప్తుండడం, ఇందుకు ఆ పెద్దలు కూడా సహకరిస్తుండడంతో పార్టీకి ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాంగ్రెస్ వాదుల ఆవేదన. దీనికితోడు పురుషుల్లో పుణ్యపురుషులువేరయా అన్నట్లు నాయకులు అనేక రకాలు బయలుదేరారు. మేధా సంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులయ్యేవారు కొందరు అయితే, కుల, ధన బలంతో నాయకత్వం సంపాదించుకునేవారు మరికొందరు. ఈ తరగతులు కాగా గత ఒకటి, రెండు దశాబ్దాలుగా కొత్తరకం బయలుదేరింది. ప్రజల ముక్కుముఖం తెలియని వారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు. నాయకులుగా చెలామణి అవుతున్నారు. అందుకు వారిని తప్పుపట్టి ప్రయోజనం లేదు. వారి గత చరిత్ర ఏమిటో, వారి స్థాయి ఏమిటో, వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో పార్టీ పదవి కట్టబెట్టి పంపే అధిష్టానం అనాలోచిత చర్యను తప్పుపట్టాలి. కాంగ్రెస్ పార్టీపట్ల విశ్వాసం, విధేయత, చిత్తశుద్ధి ఉన్న కార్యకర్తలు తగ్గిపోతున్నారు. క్రమశిక్షణ అనేది మరిచిపోయి ఎంతోకాలమైంది. కష్టం కలిగినప్పుడు వెళ్లవచ్చు. ఇష్టం ఉన్నప్పుడు రావొచ్చు అన్నట్లు తయారైంది. పార్టీని మార్చడం చొక్కాలు మార్చేంతగా సులభతరమైంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలిచిన డజను మంది పార్టీ మార్చేశారు. ఇలాంటి మూకుమ్మడి కప్పదాట్లు ప్రజల్లో కూడా పార్టీపట్ల విశ్వాసం తగ్గిపోతున్నది. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినా, వారు పార్టీ మారిపోతారు కనుక మనమే ప్రత్యర్థి పార్టీకే ఓట్లు వేస్తే సరిపోతుందనే నమ్మకం ప్రజల్లో రానురాను పెరుగుతున్నది. ఇక యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామంటే తమ కుటుంబ సభ్యులను తీసుకొచ్చి ముందుపెడుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనే భావంతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. ఇతర పార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలా సున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరం కాదు. ●

# ఉక్కు సంకల్పంలో 'యూటర్న్' వెనుక!

వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు

ఎత్తుగడ ఎవరిదైనా విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశంపై కేంద్రం వెనుకడుగు వేసినట్లే కనపడుతోంది. ప్రత్యేకించి ఎవరూ ఏ ప్రయత్నమూ చేయకుండానే కేంద్రం వెనుకడుగు వేసిందా? లేక తెరవెనుక నేతల మధ్య ఏదైనా ఒప్పందాల మధ్య ఈ నిర్ణయం జరిగిందా అన్న విషయం మరికొన్ని రోజులు గడిస్తేనే కానీ తెలియదు. ఒకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఉక్కు కర్మాగారాన్ని వేలం బిడ్‌లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వమే తీసుకుంటుందని సవాల్ విసిరారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పింది లేదు. ఇటీవల కాలంలో జగన్ ప్రధాని మోడీతో చాలాసార్లు ఆఘమేఘాల మీద రాజధానికి వెళ్లి కలిసివచ్చారు. ఈ నేపథ్యంలో వారి మధ్య సయోధ్య గురించి ఎన్నో కథనాలు వెలువడ్డాయి. బిజెపి, వైఎస్సార్సీపీ రాజకీయంగా కలిసిపోయినట్లేనని, అందుకు ప్రతిగా కర్ణాటక ఎన్నికలలో కొన్ని నియోజక వర్గాల గెలుపు బాధ్యత, ఖర్చు జగన్ మోయనున్నారని ఆ కథనాల సారాంశం. ఈ ఒప్పందంలో భాగంగానే విశాఖ ఉక్కు విషయంలో జగంది పై చేయి అయిందా, లేక కెసిఆర్ ప్రతిపాదన తర్వాత కేంద్రం తోక ముడిచిందా అన్న విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికైతే కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించిన సమాచారం మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ముందుకు వెళ్లడంలేదన్న విషయం అవగతమవుతుంది. బిడ్ వేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సందర్శనకు సింగరేణి ప్రతినిధుల బృందం వెళ్లడం ఆఘమేఘాల మీద జరిగిపోయింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ఉద్దేశ్యంతోఉన్నట్లు కేంద్రం



ఏనాడో ప్రకటించింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు ఏపీ చేపట్టలేదు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మాత్రం ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తన వైఖరిని మార్చుకునేందుకు ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాన్ని ఒప్పించలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇంత జరుగుతున్నా, ప్రజలోంచి ఆందోళన వచ్చినప్పటికీ రాష్ట్రప్రభుత్వ అధికారులు కానీ, పెద్దలు కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కేంద్రప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం తెప్పించకూడదనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఊరుకుందని ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం మూలధన సేకరణకోసం కేంద్రం బిడ్‌లను ఆహ్వానించింది. కేవలం అదానీకి సకల సౌకర్యాలతో విశాఖఉక్కు ఫ్యాక్టరీని కట్టబెట్టాలని ఉద్దేశంతో ప్రధాని మోడీ ఉన్నారని ఆరోపిస్తూ కెసిఆర్ విశాఖ ఉక్కును తామే దక్కించుకుంటామని ప్రకటించారు. ఇటీవలే కెసిఆర్ తన పార్టీని భారత దేశానికి చెందిన పార్టీగా మార్చి తెరాస అన్నపేరును భారాసగా అన్నీ రాష్ట్రాలకు పార్టీని వ్యాపింపచేసే పనిలోపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కెసిఆర్ ప్రకటనకు కంగుతిన్నందునే కేంద్రం మాట మార్చిందని ఈ యూటర్న్ చెబుతోంది. అయితే కేంద్రంనిర్ణయం వెనుక ఎవరు ఉన్నారు? కేంద్ర యూటర్న్ నిర్ణయం ఎవరి ప్రతిభాపాటవాలు ఖాతాలో వేసుకుంటారో నాలుగు రోజులు ఆగితే కానీ తెలియదు. ఇప్పటికైతే కథ సుఖాంతమే కానీ ఎన్నికలయ్యాక మరి ఎన్ని యూటర్న్‌లు ఉంటాయన్నదీ ఎవరూ చెప్పలేం. ప్రస్తుతానికైతే కెసిఆర్ రంగంలోకి దిగబట్టే ఎట్టకేలకు కేంద్రం దిగివచ్చిందన్న భావన ఆంధ్రా ప్రజల్లో నాటుకుంది. ●

(రచయిత: అనుభవ పాత్రికేయులు)

# ధరల భారాన్ని తగ్గించలేరా?

మోటె చిరంజీవి

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయి. ఎండలు పెరిగినట్టే ధరలు కూడా పెరిగిపోతుండడంతో సామాన్యుల బాధలు చెప్పలేని పరిస్థితి. సంపాదన అంతంత మాత్రమే ఉండడం ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది. మధ్యతరగతి బతుకుల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు మళ్లీ కరోనా కేసులు బయటపడుతున్నాయి. కేసులు బాగా పెరిగితే మళ్లీ లాక్‌డౌన్ తప్పదు. దేశంలో ధరల మోత మోగుతుంది. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నుల నుంచి వైద్య ఖర్చుల వరకు అన్ని ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతూనే ఉంది. కడుపునిండా తినడానికి కూడా భయపడే రోజులు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంటింటి సరుకుల ధరలు భగ్గుమనిపించేలా చేసింది. గతంలో నెలవారి సరుకులు ఒకసారి తెచ్చుకుంటే ఇప్పుడు వారినికోసారి తెచ్చుకోవడమే అతి కష్టంగా ఉంది. జేబులో వెయ్యి రూపాయలు తీసుకొని వెళ్తే అరకొర సరుకులే వస్తున్నాయి. ఖర్చు లెక్కకు మించి అవుతుంది. చుట్టాలు వచ్చిన టీ ఇవ్వలేని దుస్థితి దాపురించింది. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇంటిఅద్దెలు, విద్యుత్ ఛార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్నులు, విద్యవైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూరగాయధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటికి రోజుకు కేవలం కూరగాయలకే వందకుపైగా ఖర్చు అవుతుంది. వీటితో పాటు వంటనూనె లీటరుకు రూ.170 నుంచి రూ.190కి పెరిగింది. మేలురకం బియ్యం కిలో 50నుంచి 60వరకు పెరిగింది. ఇవి ఇలావుంటే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలు పెరిగాయి. కీలకమైన వంట గ్యాస్ ధరను భరించలేనంతగా మోడీ ప్రభుత్వం పెంచుకుంటూపోతుంది. ప్రస్తుతం ఒక గ్యాస్ రిఫిల్ సిలిండర్ ధర రూ.1,152 ఉంది. డెలివరీ ఖర్చు కలుపుకుంటే రూ.1200వరకు తీసుకుంటున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతూ జనానికి భారంగా మారుతున్నాయి. ఎన్నికలు ఉన్న సమయంలోనే పెట్రోల్,



డీజిల్‌ధరలు కేంద్రం కొంత తగ్గించి ఎన్నికలు అయిపోగానే ఆయా రాష్ట్రాల్లో దానికి రెట్టింపుగా పెంచుతూ ఉంది. దవాఖానాలోని మందులు కొనాలంటే కూడా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. షుగర్ బిపిలకు సంబంధించిన మందుల ధరలు ఇటీవల కాలంలో రెట్టింపు అయ్యాయి. యాంటీబయాటిక్స్ మందుల ధరలు కూడా పెరుగుతూ ఉన్నాయి. ఇక విద్యుత్ ఛార్జీలు ఎడాపెడా పెంచుతూ, కస్టమర్, ఫిక్స్, ఓవర్‌లోడ్, ట్రూ అప్ ఛార్జీల పేరుతో రెండు నెలలకొకసారి ఏదో ఒక రూపంలో భారీగా వసూలు చేస్తున్నారు. దీంతో ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు కూడా ఇటీవల కాలంలో దారుణంగా తయారై కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గత తొమ్మిదేళ్ల పాలనలో 60 శాతం నుంచి 75శాతం వరకు నిత్యావసర ధరలు పెరిగాయి. ఇంటి ఖర్చులు డబుల్ అయ్యాయి. పేద, మధ్యతరగతి మీదనే ఎక్కువ పడుతుంది. ఫలితంగా సగటు పౌరుడు రోజురోజుకు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నాడని కేంద్ర వాణిజ్య, వ్యవహారాల శాఖ, కేంద్ర ఆర్థికశాఖ, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ, తదితర శాఖలు వెల్లడిస్తున్న గణాంకాలే తెలుపుతున్నాయి. దేశ జనాభాలో మధ్యతరగతి జనాభా 29శాతం, జాతీయ ఆదాయంలో వారిది 79 శాతం వాటా, దేశీయ వస్తు ఉత్పత్తుల వినియోగదారుల్లో 70 శాతం వారే ఉన్నారు. అంటే దేశ ప్రగతిలో వారి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా ఇప్పుడు దేశంలోని మధ్యతరగతి కొనుగోలు శక్తి నానాటికీ దిగజారిపోతుంది. నలుగురి కుటుంబ సభ్యుల సగటు ఖర్చు ఈ తొమ్మిదేళ్లలో రెండింతలు అయింది. నిత్యావసర సరుకులు రవాణా ఖర్చులు, విద్య, వైద్యం అద్దె ఇలా అన్నీ కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సంవత్సరంలో ధరలను రెండు నుండి మూడుసార్లు పెంచుతూ వస్తుంది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ కంపెనీలు ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను మూడు నుంచి ఐదు శాతం పెంచాయి. అసలే వేసవికాలం. వేసవికాలంలో ఎండలు ఎలా మండుతాయో ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషన్ ధరలు కూడా అలాగే పెరుగుతున్నాయి. వీటి ధర ఇంతకు ముందు ధర కంటే పదిశాతం పెరగవచ్చని తెలుస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం కూడా ఆటోరంగంపై కనిపిస్తుంది. ఆటో కంపెనీలు పలుమార్లు వాహనాల ధరలను పెంచాయి. చిన్నారుల పోషణకు అందించే ఉత్పత్తి ధరలు కూడా పెరిగిపోయాయి. గత రెండు ఏళ్లలో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేటు పెంచడంతో రుణగ్రహీతలపై ఈఎంఐ భారం పెరిగింది. ఇలా అన్ని వర్గాల వారు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, కూలి చేసుకొని బతికే కార్మిక కర్షక వర్గాల ధరల పెరుగుదలతో బతుకుబరువై, భారమైపోతుందని చెప్తున్నారు. ●

# ఆ 30 మంది జవాన్లను ప్రశ్నించేందుకు

## కేంద్రం నో!



**కోహిమా, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నాగాలాండ్ పౌరుల కాల్చివేతకు సంబంధించిన కేసులో అభియోగాలను ఎదుర్కొంటున్న సైనికులను విచారించేందుకు కేంద్రం అనుమతించట్లేదు. ఈ మేరకు నాగాలాండ్ పోలీసులు కోర్టుకు వెల్లడించారు. దాదాపు యేడాదిన్నర క్రితం జరిగిన ఈ ఘటనలో 13 మంది పౌరులు, ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన నాగాలాండ్ సిట్, 30 మంది సైనికులపై అభియోగాలు మోపింది. వారిని ప్రశ్నించేందుకు రాష్ట్ర పోలీసులు, కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతి కోరారు. అయితే అందుకు సంబంధిత రక్షణ శాఖ అధికారులు నిరాకరించారని పోలీసులు న్యాయస్థానానికి తెలిపారు. నాగాలాండ్‌లోని మోన్ జిల్లా ఓటింగ్ గ్రామం సమీపంలో నిషేధిత ఎన్ఎస్‌సిఎన్(కె) సంస్థకు చెందిన యంగ్ ఆంగ్ చీలికవర్గం తిరుగుబాటుదారులు సంచరిస్తున్నట్లు 2021 డిసెంబరు 4న భద్రతాదళాలకు నిఘా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన బలగాలు ఆపరేషన్‌ను ప్రారంభించాయి. మెరుపు వేగంతో తిరు, ఓటింగ్ గ్రామాల మధ్య రోడ్డులోకి ప్రవేశించి, ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ వాహనంపై కాల్పులు జరిపాయి. అయితే వాహనంలో ఉన్నది తిరుగుబాటుదారులు కాదు. సామాన్య కూలీలు. వారంతా రోజూలాగే ఓ బొగ్గు గనిలో పనికి వెళ్లి సాయంత్రం వేళ ఇంటికి తిరిగొస్తున్నారు. వారిని తిరుగుబాటుదారులుగా బలగాలు పొరబడడంతో ఘోరం జరిగిపోయింది. ఆరుగురు కూలీలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. చీకటి పడుతున్నా కూలీలు ఇళ్లకు చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన గ్రామస్థులు వారికోసం వెతుకుతూ వెళ్లారు. కాల్పుల సంగతి తెలుసుకుని ఆగ్రహంతో ఊగిపోయారు. బలగాలను చుట్టుముట్టి దాడి చేశారు. వాహనాలకు నిప్పుపెట్టారు. ఆత్మరక్షణ కోసం సిబ్బంది మళ్లీ కాల్పులు జరపడంతో ఏడుగురు స్థానికులు మృత్యువాతపడ్డారు. పౌరుల దాడిలో ఓ సైనికులు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు నాగాలాండ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో సిట్ సమగ్రంగా దర్యాప్తు చేపట్టి 21 పారా కమాండో యూనిట్‌కు చెందిన 30 మంది ఆర్మీ సిబ్బందిపై అభియోగాలు నమోదు చేసింది. హత్య, హత్యాయత్నం, సాక్ష్యాల ధ్వంసం తదితర ఆరోపణల కింద ఈ అభియోగాలు మోపారు. ఆకస్మిక దాడిలో పాల్గొన్న సైనికులు స్టాండర్డ్ ప్రొసీజర్స్, ఎంగేజ్‌మెంట్ నియమాలను పాటించడం లేదని సిట్ ఆరోపించింది.

చంపాలనే ఉద్దేశంతోనే జవాన్లు కాల్పులు జరిపినట్లు పేర్కొంది. అయితే చట్టం ప్రకారం విధుల్లో ఉన్న భద్రతా దళాల చర్యలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా కేంద్రం నుంచి న్యాయపరమైన అనుమతులు అవసరం. ఈ క్రమంలోనే ఆ 30 మంది సైనికులను విచారించేందుకు నాగాలాండ్ పోలీసులు రక్షణ శాఖను అనుమతి కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది.

# కర్ణాటకలో 'అమూల్', కేరళలో 'నందిని'పై రగడ!

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ అమూల్ ప్రవేశం రాజకీయ రంగ పులుముకున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రానికీ ఈ మంటలు




వ్యాపించాయి. నందిని బ్రాండ్‌కు పోటీగా అమూల్ ప్రవేశాన్ని కర్ణాటకలో విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తుంటే, ఇదే నందిని సంస్థ తమ రాష్ట్రంలో స్టోర్లు తెరవడంపై కేరళకు చెందిన పాల సహకార సంస్థ మిల్మా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమ రాష్ట్ర పరిధులు దాటి విక్రయాలు చేపట్టడాన్ని తప్పుబట్టింది. ఇది సహకార స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. కేరళ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ మిల్మా పేరిట ఆ రాష్ట్రంలో పాల ఉత్పత్తులను విక్రయిస్తోంది. నందిని పేరిట పాలు, ఇతర ఉత్పత్తులను విక్రయించే కర్ణాటక మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ కేరళలో పలు చోట్ల ఔట్‌లెట్లు తెరవడంపై అభ్యంతరం వ్యక్తంచేసింది. లక్షలాది మంది పాడి రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన సహకార వ్యవస్థకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని మిల్మా సంస్థ ఆరోపించింది. కొన్ని రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర పాల సహకార సంఘాలు తమ రాష్ట్రాల పరిధులను దాటి ఇతర రాష్ట్రాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇది సమాఖ్య, సహకార స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. సహకార స్ఫూర్తికి ప్రాణం పోసిన త్రిభువన్‌దాస్, వర్గీస్ కురియన్ వంటి మహానుభావుల ఆదర్శాలకు వ్యతిరేకం అంటూ మిల్మా చైర్మన్ కెఎస్ మణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్ణాటకలో అమూల్ తన ఉత్పత్తులను విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ కేరళలో నందిని బ్రాండ్‌ను ప్రమోట్ చేయడాన్ని ఎలా సమర్థించుకుంటారని మణి ప్రశ్నించారు. ఈ ధోరణి రాష్ట్రాల మధ్య అనారోగ్య పోటీకి దారితీస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం అవసరం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల పరిధి దాటి వేరే రాష్ట్రాల్లో పాల ఉత్పత్తులు విక్రయించకూడదన్న ఒప్పందం పాల సహకార సంఘాల మధ్య ఉందని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లో ఔట్‌లెట్లు ప్రారంభించడాన్ని మానుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళలో పాల సేకరణ ఖర్చు అధికంగా ఉందని, తన వార్షిక లాభాల్లో 83 శాతాన్ని మిల్మా పాడి రైతులకు వివిధ రూపాల్లో తిరిగి చెల్లిస్తోందని పేర్కొన్నారు.

## మోడీజీ! నా మొరకూడా ఆలకించండి
## సోషల్‌మీడియాలో ఓ చిన్నారి వేడుకోలు

**శ్రీనగర్, ఏప్రిల్ 14:** మోడీజీ దేశం చెప్పింది మొత్తం వినండి నామొర కూడా ఆలకించండి అంటూ ఓ స్కూలులో చదువుతున్న చిన్నారి విద్యార్థిని పంపించిన విడియో సందేశం దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపింది. తమకోసం ఓ మంచి స్కూలు నిర్మించాలని ఆ చిన్నారి అభ్యర్థిస్తూ తీసిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. స్కూలు దుస్థితిని మొత్తం విడియోలో వివరించిన ఆమె దేశం మొత్తం చెప్పింది వినాలని, నా మొరకూడా ఆలకించాలని విజ్ఞప్తిచేసింది. జమ్ముకాశ్మీర్‌కి చెందిన సీరత్‌నాజ్ విడియోను స్థానిక మీడియా పోస్టుచేసింది. జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లా లొహాయ్ మల్హార్‌గ్రామానికిచెందిన సీరత్‌నాజ్ విడియోను ఒక మీడియా సంస్థ తన ఫేస్‌బుక్‌లో షేర్‌చేస్తే రెండు మిలియన్లకుపైగా వ్యూస్ దాదాపు 1.20 లక్షల లైకులు వచ్చాయి. ఐదునిమిషాల నిడివి ఉన్న ఈ విడియోలో బాలికతన గురించి పరిచయం చేసుకుంటూ స్థానికప్రభుత్వపాఠశాలలో చదువుతున్నట్లు తెలిపింది. తన పాఠశాల కాంపౌండ్‌లో నడుస్తూ మోడీజీ మా స్కూలులో వసతులు లేవని చర్యలు తీసుకోండి అని కోరింది. ఫోన్‌కెమేరాను తలుపులు మైసి ఉన్న ఓ గదిముందు ఉంచి ప్రిన్సిపాల్ ఆఫీస్ స్టాఫ్‌రూమ్ అని వివరించింది. ఫ్లోరింగ్ ఎంతమురికిగా ఉందో చూడాలనిచూపించింది. ఐదేళ్లుగా మా స్కూలు భవనం ఎంత అధ్వానంగా ఉందో చూడండి, మాకోసం మంచి స్కూలు కట్టాలని ఆమె ప్రాధేయపడింది. మురికిగా ఉన్న ఫ్లోర్‌పై కూర్చోవడంతో మా యూనిఫారాలు మురికి అవుతున్నాయని మా అమ్మలు తిడుతున్నారని ఏం చేయం మాకు కూర్చోడానికి బెంచీలు కూడా లేవని చెప్పింది. కాంపౌడ్‌వాల్ వద్ద విరిగిపోయి ఉన్న టాయిలెట్‌నుకూడా చూపించింది. కొత్తభవనం ఇక్కడ కట్టాలని ఒక ఖాళీస్థలాన్ని కూడా చూపించింది. నేలపై కూర్చోడానికి వీలులేకుండా మా పాఠశాల ఉండాలని, నా యూనిఫాం మురికిగా ఉందని మా అమ్మ నన్ను తిట్టకుండా ఉండేలా స్కూలు నిర్మించాలని మేం బాగా చదువుకుంటామని, దయచేసి మాకోసం ఒక మంచి పాఠశాలను నిర్మించాలంటూ విడియోను ముగించింది.



## ట్యునీసియా తీరంలో పడవ ప్రమాదం
## 25మంది మృతి, 15మంది గల్లంతు

**టునిస్, ఏప్రిల్ 14:** టునీషియా సముద్ర తీరంలో పడవ బోల్తా పడిన ఘటనలో మృతుల సంఖ్య 25కు చేరింది. ఇంకా 15మంది ఆచూకీ తెలియలేదని తీరరక్షణ దళం అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగినపుడు పడవలో మొత్తం 110మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితులంతా వలసదారులని అధికారులు పేర్కొన్నారు. దాదాపు 70మందిని టునీషియా తీర రక్షణ దళాలు కాపాడి ఒడ్డుకు చేర్చినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల సబ్‌సహారా ఆఫ్రికా ప్రాంతం నుంచి వలసలు అధికమైనట్లు అధికారులు వెల్లడించారు. టునీషియా మీదుగా ఇటలీ తీరానికి చేరుకొని యూరప్ దేశాలకు వెళ్లాలన్న ఆలోచనతో వారు ప్రాణాలకు తెగించి వస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడేందుకు యూరప్ దేశాల్లో మంచి భవిష్యత్‌ను ఆశిస్తూ వారు అక్రమ వలసలకు సిద్ధపడుతున్నారు. ఈ నెలలోనే 14 వేలమందికిపైగా టునీషియా మీదుగా వెళ్లారని వారు తెలిపారు. గత నెలలో జరిగిన ఓ ప్రమాదంలో 52మంది చనిపోగా, 70మంది గల్లంతయ్యారని గుర్తు చేశారు.

## కాంగ్రెస్‌లో చేరుతున్న డిప్యూటీ మాజీ సింఎం
### డికేఎస్, సిద్దరామయ్యలను కలిసిన లక్ష్మణ్ సవది


**బెంగళూరు, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకుగాను బిజెపి ఒక సీనియర్ నాయకుడికి టికెట్ ఉపసంహరించడంతో ఆనాయకుడు నేరుగా కాంగ్రెస్ పార్టీలోచేరేందుకు నిర్ణయించుకున్నారు. కర్ణాటక మాజీ డిప్యూటి సిఎం లక్ష్మణ్ సవది రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్,మ ఆజీ సిఎం సిద్ధరామయ్యలను బెంగళూరులో శుక్రవారం ఉదయం కలుసుకున్నారు. సిద్ధరామయ్య ఇంట్లోనే వీరి భేటి జరిగింది. బిజెపినుంచి బుధవారమే వైదొలిగిన లక్ష్మణ్ వెంటనే కాంగ్రెస్‌కు మారుతున్నట్లు ఆరోజే సంకేతాలిచ్చారు. కాంగ్రెస్ పార్టీకూడా సవదిని బిజెపిపై పోటీకి నిలబెట్టేందుకే నిర్ణయించింది. ఆయనకు ఎలాంటి షరతుల్లేవని, పార్టీలో ఆయన్ను వేధింపులకు గురిచేసారని, కాంగ్రెస్ పార్టీలోనికి అలాంటి గొప్పనాయకులను ఆహ్వానించాల్సిందేనని, అది మాబాధ్యత అని ఆయనే కాదు సుమారు పదిమందికిపైగా సీనియర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే అందరికీ టికెట్లు ఇవ్వడానికి మావద్ద అవకాశాలు తక్కువని శివకుమార్ చెప్పారు. శివకుమార్ మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పకు విధేయుడిగా అత్యంత శక్తివంతమైన లింగాయత్‌నాయకునిగాపేరుపొందారు. 63 ఏళ్ల సవది మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. టికెట్లకోసం చిప్పపట్టుకుని అడుక్కునేవాడిని కాదని నాకు ఆత్మాభిమానం ఉందని ఎవరి ఒత్తిడికో లొంగి ఈ ప్రకటనలు చేయడంలేదని సవది కుమతహళ్లి చేతిలో ఓటమి పాలయ్యారు. ఏడాది తర్వాత కాంగ్రెస్ జెనతదళ్ ఎస్ నుంచి తిరుగుబాటుతో బిజెపి మళ్లీప్రభుత్వం ఏర్పాటుచేయడంలో ఆయన కీలకపాత్రపోషించారు. దీనితో ఆయనకు డిప్యూటి సిఎం పోస్టు లభించింది.



విలేకరులతో అన్నారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మాట్లాడుతూ సవది నిర్ణయం బాధాకరమన్నారు. ఆయనతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని, కొన్నిపర్యాయాలు రాజకీయ సమస్యలు వస్తుంటాయని, అందుకే ఆయన కాంగ్రెస్‌లో తన రాజకీయభవిష్యత్తును వెతుకుతున్నారని అన్నారు. మేం మాపని మేం పార్టీపరంగా చేస్తామని బొమ్మై చెప్పారు. అథని నియోజకవర్గంనుంచి పోటీచేసిన సవది 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 2012లో ఆయన అసెంబ్లీలోపోర్న్‌విడియోలు చూస్తున్నట్లు విడియోలు వైరల్ అయినా సరే వాటినుంచి అధిగమించారు. ఈసారి అథనినుంచి కుమతహళ్లి బిజెపి అభ్యర్థిగా వస్తున్నారు. 2018 ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి 104స్థానాలు గెలిచింది. కాంగ్రెస్; మిత్రపక్షం జనతాదళ్‌ఎస్ 80స్థానాలు, 37 స్థానాలు గెలిచాయి. 224 సీట్ల కర్ణాటక అసెంబ్లీకి పోలింగ్‌మే 10వ తేద ఈజరుగుతుంది. ఓట్లలెక్కింపు మే 13వ తేదీ జరుగుతుంది.

# అమెరికా రక్షణశాఖ వివరాలు లీక్
# 21 యేళ్లయువకుడి సంచలనం

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా రక్షణశాఖకు చెందిన అత్యంత కీలకమైన రహస్యాలను యుద్ధప్రణాళికలను లీక్‌చేసిన 21 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టుచేసారు. ఆతడు అమెరికా ఎయిర్‌నేషనల్ గార్డ్ జాక్ టెయిక్సిరా అని గుర్తించారు. మసాచుసెట్స్‌లోని ఆతడి నివాసంలో ఎఫ్‌బిఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జాక్‌పై గూఢచర్యం అభియోగాలునమోదుచేసిన పోలీసులు శుక్రవారం బోస్టన్‌లోని న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నారు. ఈ దశాబ్దకాలంలో అమెరికాలో అతిపెద్ద భద్రతా రహస్యాల లీక్ ఇదేకావడంతో బైడెన్ యంత్రాంగానికి మింగుడుపడటంలేదు. జాక్ టెయిక్సిరా మసాచుసెట్స్ 102 ఎయిర్‌నేషనల్ గార్డ్ ఇంటెలిజెన్స్ విభాగంలో సైబర్‌ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ జర్నీమ్యాన్‌గా పనిచేస్తున్నాడు. 2019లో సర్వీసులో చేరిన జాక్ కేప్‌కోడ్‌లోని ఒటిస్‌వద్ద విధులు నిర్వహించాడు. చిన్నహోదాలో ఉండే వ్యక్తికి కీలకపత్రాలు ఎలా చిక్కాయో అంతుబట్టడంలేదు. ఈ విభాగంనుంచే అమెరికా వాయుసేన దాడులకు ముందు డ్రోన్లద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. ఇరాక్ సిరియా వంటిచోట్ల అమెరికా పదాతి దళాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలు ఇలాగే జరుగుతాయి. అత్యంత రహస్య ఆపరేషన్లకువెళ్లే బృందాలకు కూడా సహాయంగా ఉంటారు. దీనితోపాటు నాటో జనరల్స్‌ప్రపంచవ్యాప్తంగా ఉన్నఅమెరికన్ బ్యూరోక్రాట్లకు అవసరమైన సహకారం అందిస్తుంది. ఈనేపథ్యంలోనేషనల్‌గార్డ్ ఇంటెలిజెన్స్‌లో పనిచేసేవారికి అమెరికాలోని అత్యంత రహస్య పత్రాలనుచూసే అవకాశం ఉంటుంది. వాటిల్లో మ్యాప్‌ల విశ్లేణ పత్రాలుంటాయి. అమెరికా సైన్యంలోని 600 మందికిపైగా అధికారులకు టాప్‌సీక్రెట్‌క్లియరెన్స్‌లున్నాయి. అమెరికా రక్షణ రహస్యాలు మొదటిసారి మార్చి 1న డిస్కార్డ్ అనే సోషల్‌మీడియాలో కనిపించాయి. తర్వాత వీటిసంఖ్య మరింతపెరిగింది. డిస్కార్డ్‌ను ఎక్కువగా విడియోగేమర్లు చాట్‌రూమ్‌లకోసం వినియోగిస్తుంటారు. వీటిల్లోమైన్‌క్రాఫ్ట్



అనే గేమ్‌కోసం ఫిలిప్పినో యూట్యూబర్‌కోసం ఏర్పాటుచేసిన చాట్‌రూమ్‌ల్లో ఇవిప్రత్యక్షం అయ్యాయి. తర్వాత మరింత విస్తరించాయి. లీక్ తీవ్రతను తగ్గించేందుకు బైడెన్‌ప్రయత్నించారు. నిపుణులు మాజీ అధికారులు ఇదిఉక్రెయిన్‌యుద్ధంకకు సంబంధించిన అంచనాలను మాత్రమేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా గూఢచర్యానికి పాల్పడుతుందనే విషయాన్ని హైలైట్‌చేసే భారీ లీక్ అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. జాక్‌తోపాటే పెంటగాన్‌లో పనిచేసే చాలామంది కల్నల్స్,యుద్ధనౌకల కెప్టెన్లు, జూనియర్ అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగంలోపనిచేసే ఏజెంట్లకు ఇలాంటి క్లియరెన్సులు లభించాయి. జాక్‌కు కూడా ఇలాగే యాక్సెస్ లభించినట్లుతెలుస్తోంది. అయితే కీలకమైన డాక్యుమెంట్లను జాతీయ గార్డు యూనిట్‌తోపంచుకోవడం దారుణం. నిజంగా పెంటగాన్ వైఫల్యమేనని వైట్‌హౌస్‌ప్రతినిదులు పేర్కొంటున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 11,100 మృతులు 20
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,97,269

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 11,100కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,97,269కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,16,583మంది కోలుకోగా 49,622మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,064కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,53,377కి చేరగా,79,99,206మంది వరకు కోలుకున్నారు. 1,48,471మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,60,538కి చేరింది.అందులో 67,71,367మంది కోలు కున్నారు.71,675 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,81,037కి చేరింది.అందులో 40,38,990 మంది కోలుకున్నారు. 40,333మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,00,706కి చేరింది.

## 68.54కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## ప్రపంచదేశాల్లో 68.41 లక్షల కరోనా మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈకేసుల పెరుగుదల మరింత కలవరం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.54కోట్లమందికిపైగా వైరస్ బాధితులున్నారు. వారిలో 68.41 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 39,538 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.82 కోట్లమందికిపైగా సోకితే వారిలో 20.34 లక్షలమందిచనిపోయారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.40 కోట్లకుపైగా నమోదయితే మరో 21.96లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.
ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6811 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా ఉంటే మరో 27.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.



## యెమెన్..సౌదీ మధ్య శాంతి దిశగా తొలి అడుగు
### మొదలైన 800 మంది ఖైదీల మార్పిడి

**సనా, ఏప్రిల్ 14:** యెమెన్ యుద్ధంలో శాంతి దిశగా అడుగులు పడుతున్నాయి. శుక్రవారం అందుకు సంబంధించిన కీలక ఘట్టం మొదలైంది. అటు హూతీ తిరుగుబాటుదారులు, ఇటు సౌదీ సంకీర్ణ సేనల వద్ద బందీలుగా ఉన్న 800 మంది ఖైదీల మార్పిడి ప్రారంభిస్తున్నట్లు రెడ్‌క్రాస్ తెలిపింది. ఈమేరకు హూతీ రెబెల్స్‌కూ, సౌదీ సంకీర్ణ సేనలకూ మధ్య ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందమేరకు ఖైదీల మార్పిడి కోసం మూడు రోజులపాటు సౌదీ అరేబియా..యెమెన్ రాజధాని సనా మధ్య విమానాలు తిరగనున్నాయి. ఈ విషయాన్ని యెమెన్ మానవ హక్కుల డిప్యూటీ మంత్రి మాజిద్ ఫదాయిల్ పేర్కొన్నారు. గతేడాది అక్టోబర్‌లోనూ దాదాపు 1000మంది ఖైదీలను ఇరు వర్గాలు మార్పిడి చేసుకున్నాయన్నది గమనార్హం. యెమెన్ యుద్ధం 2014లో మొదలైంది. హూతీ రెబెల్స్ దేశంలోని ప్రధాన నగరమైన సనాతోపాటు ఉత్తరభాగంలోని కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. దాంతో, అంతకుముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం దక్షిణ భాగానికే పరిమితమైంది. ఆ ప్రభుత్వంలోని కొందరు సౌదీకి వలస వెళ్లారు. సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ సేనలు రెబెల్స్‌పై యుద్ధం ప్రకటించాయి. రెబెల్స్‌కు ఇరాన్ మద్దతు ఇస్తోంది. దాంతో, ఈ యుద్ధం ఇరాన్..సౌదీ మధ్య పరోక్ష యుద్ధంగా మారిపోయింది. మరోవైపు యెమెన్ పౌరులపై సౌదీ దళాలు జరుపుతున్న దాడుల పట్ల అంతర్జాతీయ సమాజం నుంచి విమర్శలు వచ్చాయి. దాంతో, సౌదీకి అమెరికా మద్దతు ఉపసంహరించుకుంది. యెమెన్ యుద్ధంలో దాదాపు 1,50,000మంది చనిపోయారు.

## శ్రీలంకనుంచి లక్షకుపైగా కోతులు చైనాకు ఎగుమతి




**కొలంబో, ఏప్రిల్ 14:** చైనానుంచి రుణాలు తీసుకున్న శ్రీలంక వాటి తీర్చులేక నిండా మునిగిపోయింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంక హంబన్‌తొట్టెరేవును 99 ఏళ్లపాటు చైనాకు లీజుకిచ్చింది. అంతరించిపోతున్న ఒకరకం కోతులు పంపాలని చైనా కోరినవెంటనే శ్రీలంకప్రభుత్వం ఇపుడు లక్షకోతుల నుఎగుమతి చేసేందుకునిర్ణయించింది. టోక్‌మకాక్ కోతులను పంపించాలనిచైనాచేసిన ప్రతిపాదనను ఇపుడు శ్రీలంక వ్యవసాయ శాఖ పరిశీలిస్తోంది. ఈ జాతికోతులు శ్రీలంకకే ప్రత్యేకం. ఇంటర్నేషనల్ యూనియన్‌ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయుసిఎన్) ప్రకారం తమదేశంలోని జూలలో ఉన్న టోక్‌మకాక్‌కోతులను ప్రదర్శనకోసం ఎగుమతిచేయాలనికోరుతూ చైనాప్రతినిధులు శ్రీలంక వ్యవసాయ మంత్రి మహింద అమరవీరాని కలిసి ప్రతిపాదనలుచేసారు. తమదేశంలో ఈకోతుల సంఖ్య అధికంగా ఉన్నందున డ్రాగన్ విజ్ఞప్తికి వెంటనే స్పందించింది. మొదటి విడత కోతులను తరలించడంపై మంత్రి ఇటీవలే చర్చలుకూడా జరిపారు. శ్రీలంకలో టోక్‌మకాక్ కోతులసంఖ్య30 లక్షలకుపైగా ఉంది. దీనితో స్థానికంగా పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. ఈ సంతతిని అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేదని శ్రీలంక ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం 250 వ్యవసాయ ప్రాంతాల్లో సర్వేనిర్వహిస్తే 110 చోట్ల ఈ కోతులు పంటలు ధ్వంసంచేసాయి. అలాగే 235 ప్రాంతాల్లో తీవ్రనష్టం 155 చోట్ల పాక్షికంగా నష్టంజరిగినట్లు తేలింది. ఎక్కువభాగం శ్రీలంక వావయ్య ప్రావిన్సుల్లోనే పంటలకు నష్టం కలిగినట్లు గుర్తించారు. శ్రీలంకలో విదేశీ మారకనిల్వల కొరతతో మొదలైన ఆర్థికసంక్షోభం రాజకీయ మానవతా సంక్షోభానికి దారితీసింది.

## టెక్సాస్ డెయిరీఫామ్‌లో అగ్నిప్రమాదం
## 18వేలకుపైగా ఆవులు సజీవదహనం



**టెక్సాస్, ఏప్రిల్ 14:** అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న ఒక భారీ డెయిరీ ఫామ్‌లోని యంత్రంలో షార్ట్ సర్క్యూట్‌కారణంగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి 18వేలకుపైగా ఆవులు దుర్మరణం పాలయ్యాయి. పేలుడు అనంతరం అగ్నికీలలు చెలరేగడంతో సజీవదహనం అయ్యాయి. అమెరికాలోని టెక్సాస్‌లో చోటుచేసుకన్న ఈ ప్రమాదం ఇపుడుప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. డెయిరీఫామ్ నిర్వాహకుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలోప్రాణాలతో పోరాడుతున్నాడు. టెక్సాస్‌లోని డిమ్మిట్‌ప్రాంతంలోని సౌత్‌ఫోర్క్ డెయిరీఫామ్‌లో ఈప్రమాదం జరిగింది. ఇక్కడ 18వేలకుపైగా ఆవులున్నాయి. వాటి సంరక్షణకు పదులసంఖ్యలో ఉద్యోగులుకూడా ఉన్నారు. యంత్రాలతో పాలనుసేకరించి ప్రాసెస్‌చేసి చాలా ప్రాంతాలకు సరఫరాచేస్తారు. రోజులాగే షెడ్డు శుభ్రంచేసి పాలు సేకరణకు యంత్రాలను సిద్ధంచేస్తుండగా భారీ పేలుడు సంభవించింది.చూస్తుండగానేమంటలు ఫామ్ అంతా వ్యాపించాయి. డెయిరీఫామ్‌మొత్తం మంటల్లో చిక్కుకుంది. ఆపరిసరాలన్నింటినీ దట్టమైన పొగ కమ్మేసింది. పొగకారణంగా ఊపిరాడక పెద్దసంఖ్యలో ఆవులు చనిపోయాయి. మంటల్లో చిక్కుకున్న కొంతమందిని సురక్షితంగా బయటకు తెచ్చారు.

## జమ్మూకాశ్మీర్‌లో కూలిన పాదచారుల వంతెన - 40 మందికి గాయాలు



**ఉధమ్‌పూర్, ఏప్రిల్ 14:** జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. ఉధమ్‌పూర్ జిల్లాలో పాదచారుల వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో 40మందికిపైగా గాయపడ్డారు. చెనానీ బ్లాక్‌లోని బెయిన్ గ్రామం బేణీ సంగమం ప్రాంతంలో వైసాఖీ ఉత్సవాలు జరుగుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వైసాఖీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులు..పాదచారుల వంతెనపైకి ఒక్కసారిగా రావడంతో అది కుప్పకూలిందని జమ్మూ డివిజనల్ కమిషనర్ రమేశ్‌కుమార్ తెలిపారు. దుర్ఘటన గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులు, సహాయక బృందాలు.. బాధితులకు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి
### హెచ్చరించిన పరిశోధన సంస్థ

**లండన్, ఏప్రిల్ 14:** ప్రపంచాన్ని కరోనా వైరస్ అతలాకుతలం చేసింది.చైనాలో వెలుగులోకి వచ్చిన ఈ మహమ్మారి లక్షలాది మందిని పొట్టనబెట్టుకుంది. ఇప్పటికీ ప్రపంచంలో ఏదో ఒక మూల కొత్త రూపంలో సంతరించుకొని మానవాళిని భయపెడుతూనే ఉంది. అయితే లండన్ కేంద్రంగా జరిగిన ఓ తాజా పరిశోధన మరో ఆసక్తికర అంశాన్ని వెలుగులోకి తెచ్చింది. వచ్చే పదేళ్లలో కొవిడ్ తరహా మహమ్మారి మరోసారి ప్రపంచాన్ని చుట్టుముట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వచ్చే దశాబ్ద కాలంలో దాదాపు కరోనా వైరస్‌కు ఉన్నంత తీవ్రతతో మరో మహమ్మారి వచ్చే అవకాశం 27.5శాతం ఉన్నటు ఆరోగ్య విశ్లేషణా సంస్థ 'ఎయిర్‌ఫినిటీ లిమిటెడ్' వెల్లడించింది. వాతావరణ మార్పులు, అంతర్జాతీయ ప్రయాణాలు పెరగడం, జనాభా పెరుగుదల, జంతువుల నుంచి మనుషులకు సోకే సామర్థ్యం ఉన్న కొత్త వ్యాధులు పుట్టుకు రావడం వంటి కారణాలు అందుకు దోహదం చేస్తాయని పేర్కొంది. అయితే 100 రోజుల్లోగా సమర్థమైన వ్యాక్సిన్లను ఆవిష్కరించగలిగితే, వాటిని నివారించే అవకాశం ఉంటుందని తెలిపింది. మనిషి నుంచి మనిషికి వ్యాపించేలా పరివర్తన చెందగలిగే అవకాశం ఉన్న బర్డ్‌ఫ్లూ తరహా వైరస్‌లు వెలుగులోకి వస్తే, యూకేలో ఒకే రోజు 15వేల మంది మరణించే ప్రమాదం ఉంటుందని ఎయిర్‌ఫినిటీ తెలిపింది. భారత్‌లో ఇప్పటికే సార్స్, మెర్స్, కొవిడ్-19 మహమ్మారులు వెలుగులోకి వచ్చిన విషయం విదితమే.



డిజిపి కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్, ఇతర అధికారులు

## డిజిపి కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు శుక్రవారం డిజిపి కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. డిజిపితో పాటు పోలీసు అకాడమి డైరక్టర్ సందీప్ శాండిల్యా, సిఐడి చీఫ్ మహేష్‌భగవత్, రాచకొండ కొత్వాల్ డిఎస్ చౌహాన్, శాంతి భద్రతల చీఫ్ సంజయ్‌కుమార్ జైన్, హైదరాబాద్ రేంజి ఐజి షా నవాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్, జెఇఇ, ఎంసెట్ ఉచిత కోచింగ్ ఆన్‌లైన్‌లోనే!

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఇవ్వనున్న నీట్, జేఈఈ, ఎంసెట్ ఉచిత కోచింగ్ ఈ ఏడాది ప్రత్యక్షంగా ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో లెక్చరర్లు అందరూ మూల్యాంకనం విధుల్లో ఉండటంతో ఈ ఏడాది ఉచిత కోచింగ్‌ను ప్రత్యక్ష తరగతులు లేకుండా.. కేవలం ఆన్‌లైన్‌లో జూమ్ మీటింగ్‌ల ద్వారా కొనసాగించాలని ఇంటర్ విద్య అధికారులు నిర్ణయించారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఒక ప్రణాళిక ప్రకారం నీట్, జేఈఈ, ఎంసెట్‌కు సంబంధించిన ఉచిత కోచింగ్ క్లాసులను నిర్వహించాలని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రణాళికను జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారుల(డీఐఈవో)కు ఇవ్వనున్నట్లు సమాచారం. గత ఏడాది ఉచిత కోచింగ్‌ను కొన్ని కేంద్రాల్లోనే ఏర్పాటు చేశారు. అంతకు ముందు రెండేళ్లుగా కరోనా పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఆన్‌లైన్‌లోనే విద్యార్థులకు ఉచిత కోచింగ్‌ను ఇచ్చారు. అయితే ఆన్‌లైన్ కంటే ప్రత్యక్షంగా తరగతులను నిర్వహిస్తేనే ఎక్కువ ఉపయోగం ఉంటుందని లెక్చరర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రత్యక్ష తరగతులను నిర్వహిస్తే.. విద్యార్థులకు ఉన్న అనుమానాలను లెక్చరర్లు తీర్చగలుగుతారని.. అలాగే విద్యార్థుల సామర్థ్యం ఏ మేరకు ఉందనేది లెక్చరర్లకు తెలిసే అవకాశం ఉంటుందని కాబట్టి.. వారి సామర్థ్యం పెంపుకు లెక్చరర్లు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇంటర్ పరీక్షల ప్రారంభం కంటే ముందు కూడా ఈ ఏడాది కోచింగ్‌ను ప్రత్యక్ష తరగతులను నిర్వహించడానికి ఇంటర్ విద్య అధికారులు ప్రయత్నాలు చేశారు. రాష్ట్రంలోని

**ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు ఈ యేడాది ప్రత్యక్ష ఉచిత కోచింగ్ లేదు**
**ఇంటర్ మూల్యాంకనం కొనసాగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్‌లోనే..**
**వచ్చే యేడాది ముందు ప్రణాళికతో ఉచిత కోచింగ్‌కు ఏర్పాట్లు**

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ఉచితంగా నీట్, జేఈఈ, ఎంసెట్ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించిన అధికారులు.. ఇందుకు సంబంధించి ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేయాలని ఇంటర్ విద్య కమిషనర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు(డీఐఈవో) నోడల్ ఆఫీసర్లను ఆదేశిస్తూ డిసెంబర్‌లోనే ప్రొసీడింగ్స్ జారీ చేశారు. 2023లో నీట్, జేఈఈ, ఎంసెట్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న విద్యార్థుల ఎంపిక ప్రక్రియను విద్యార్థులకు ప్రవేశ పరీక్షను నిర్వహించి ప్రతి జిల్లాల్లో నుంచి.. గ్రూప్ వారీగా 50 మంది బాలికలు.. మరో 50 మంది బాలురను డీఐఈవోలు ఎంపిక చేసినట్లు సమాచారం. ఎంపిక చేసిన వారికి రెసిడెన్షియల్ విధానంలో ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ సమ్మర్ కోచింగ్ పేరుతో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. మోడల్ స్కూల్స్‌లో గానీ లేదంటే ప్రభుత్వ జనరల్ రెసిడెన్షియల్ కాలేజీల్లోగానీ మైనారిటీ గురుకులాల్లోగానీ ఇవ్వాలని అధికారులు గతంలో నిర్ణయించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాల్సిన లెక్చరర్లు మూల్యాంకనం విధుల్లో ఉండటంతో ప్రత్యక్షంగా తరగతులను బోధించడం సాధ్యం కావడం లేదు. మూల్యాంకనం ప్రక్రియ ఈ నెల 22 లేదా 24 వరకు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎంసెట్ పరీక్షలు మే 10 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మూల్యాంకనం ముగిసిన ..ఎంసెట్ పరీక్షలకు మధ్య 2 వారాల సమయమే ఉన్నందున.. ప్రత్యక్ష బోధన సాధ్యం కాదనే ఉద్దేశంతో విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులను ప్రారంభించారు. అలాగే ముఖ్యమైన ప్రశ్నలను.. అలాగే వివిధ సబ్జెక్టులకు సంబంధించిన లెసెన్స్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. ఉచిత కోచింగ్ మూలంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు ఎంసెట్‌తోపాటు.. జేఈఈలోనూ ర్యాంక్‌లు సాధించిన సందర్భాలున్నాయని అధికారులు చెబుతున్నారు.

## మే 20న అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ పిహెచ్‌డి ప్రవేశపరీక్ష

### మే 8 వరకు దరఖాస్తుల స్వీకరణ

### నోటిఫికేషన్ విడుదల చేసిన యూనివర్సిటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల్లో పీహెచ్‌డీ ప్రవేశాల కోసం యూనివర్సిటీ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మే 20న పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏవిఎన్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మే 8 వరకు స్వీకరించనున్నట్టు చెప్పారు. ఇంగ్లీష్, హిందీ, ఎడ్యుకేషన్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగాల్లో పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఏవిఎన్‌రెడ్డి ఒకప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిబంధనలు-2022 మేరకు అడ్మిషన్స్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు రిజిస్ట్రార్ పేర్కొన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే సమర్పించాలి. యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరచినట్టు తెలిపారు. ఎంట్రన్స్ ఫీజును రూ. 1500గా నిర్ణయించినట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రూ. 1000గా నిర్ణయించినట్టు చెప్పారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షను కేవలం హైదరాబాద్‌లో మాత్రమే నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్షను మే 20న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి ఇతర వివరాల కోసం యూనివర్సిటీకి చెందిన ఫోన్ నంబర్లు 040-23680411, 040-23680241 లేదా కాల్ సెంటర్ 18005990101 నంబర్లలో కార్యాలయం పనివేళల్లో సంప్రదించవచ్చని రిజిస్ట్రార్ ఎవిఎన్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.




ప్రసంగిస్తున్న ఆర్టీసి చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

## త్వరలో ఆర్టీసిలో పిఆర్‌సి అమలుకు చర్యలు

### సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** త్వరలో ఆర్టీసిలో పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకుంటానని ఆ సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే జాబిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆర్టీసి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణ, గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, పిఆర్‌సితో ఇతర విషయాలలో సిఎం కెసిఆర్ అనుకూలంగా ఉన్నారని, ఉద్యోగులు, సిబ్బంది సంస్థ పురోభివృద్ధికి కూడా పాటు పడాలని అన్నారు. ఆర్టీసిలో ఉద్యోగభద్రత విషయంలో సంస్థ అన్నిరకాలుగా చర్యలు చేపడు తుందని అన్నారు. ఆర్టీసిలో రిజర్వేషన్ అమలు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) సంగ్రామ్‌సింగ్ జి.పాటిల్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ జి.రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( ఆపరేషన్స్) పి.వి.మునిశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( హైదరాబాద్ జోన్) జి.యాదగిరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( పి అండ్ ఏఎం) సి.వినోద్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(హెచ్‌జెడ్) ఎ.పురు షోత్తమ్, రంగారెడ్డి రీజియన్ ప్రాంతీయ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు దుబ్బాక యాదయ్య, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

### కమిషనర్ లోకేష్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ డా.బి. ఆర్ అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడని ఆయన ఆశయ సాధనకు కృషి చేసిననప్పుడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళులు అని జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ అన్నారు. 133వ జయంతి పురస్కరించుకుని జిహెచ్‌ఎంసి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ సమగ్రతకు సమసమాజ స్థాపనకు ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు సమాజ సమానత్వం, సమాన హక్కుల కోసం ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి జియాఉద్దీన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, ప్రాజెక్ట్ సిఈ దేవానంద్, హెచ్‌ఆర్‌డిసిఎల్ సిఈ సరోజా దేవి, ఎస్‌ఎన్‌డిపి సిఈ కిషన్ అదనపు కమిషనర్లు కృష్ణ, సరోజ, విజయలక్ష్మి, యాదగిరిరావుతో పాటు అధికారులు డా.అబ్దుల్ వకీల్, వెంకటేశ్వర్‌రెడ్డి, మహ్మద్ ముర్తుజా, సురేష్, రాజబాబు, అనురాధ, వెంకటరమణ, జీవన్‌కుమార్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**అభినవ భారత నాయకుడు అంబేద్కర్: దానకిషోర్**

మన దేశంలో పంచమ వేదం రాసిన అభినవ భారత నాయకుడు అంబేద్కర్ అని, ఆ వేదమే మన రాజ్యాంగమని జలమండలి ఎండి దానకిషోర్ అన్నారు. జలమండలి కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ మన దేశంలో ఎంతో మంది తత్వవేత్తలు ఉన్నప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ సమన్వయకర్తం సిజిఎం విజయరావు, ఇడి సత్యనారాయణ, డైరక్టర్లు శ్రీధర్‌బాబు, వి.ఎల్.ప్రవీణ కుమార్, రవికుమార్, స్వామి, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపిని ఇంటికి పంపుదాం

### సిపిఐ జాతీయ కార్యదర్శులు కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా



**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామని సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కే.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషాలు పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బీజేపీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో చేపట్టిన ఇంటింటికీ సీపీఐ యాత్ర ప్రారంభం సందర్భంగా శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో భారీ బహిరంగ నిర్వహించారు. ఈ సభనుద్దేసించి వారు మాట్లాడుతూ పేదల నుండి పన్నులు వసూలు చేస్తూ ఆదానీ వంటి కార్పోరేట్ శక్తులకు రాయితీలను కల్పిస్తూ వారికి దేశ సంపదను దోచిపెడుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడుదామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, వారిలో చైతన్యం కల్గించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న నాయకత్వం ఏదైనా ఉందంటే అది మోదీ ప్రభుత్వమేనని మండిపడ్డారు. మోడీకి 30మంది దత్తపుత్రులు ఉన్నారని వారిలో 29మంది విదేశాలలో ఉంటే ఆదానీ ఒక్కడే ఇక్కడ ఉన్నాడని, ఆయనకు దేశసంపదను మోడీ ప్రభుత్వం అప్పగిస్తోందని ఆరోపించారు. ఆదానీకి ఇచ్చిన రాయితీలలో పదిశాతం ఖర్చుచేసినా పేదలకు ఇండ్లు వస్తాయని, ప్రాజెక్టులు నిర్మించవచ్చునని అన్నారు. ఆదానీనీ కాపాడేందుకు మోడీ ప్రభుత్వం సకల అనైతిక చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా కమ్యూనిస్ట్ కార్యకర్తలు ఉన్నారని, అటువంటి కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐని జాతీయ పార్టీగా గుర్తింపు ఎలా తీసివేస్తారని ప్రశ్నించారు. ప్రజలే తమకు గుర్తింపు ఇస్తారని, బీజేపీ కుట్రను ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలకు ముదు మోదీ ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక చెత్త కుప్పలో పడేశారని మండిపడ్డారు. నెల రోజుల పాటు ఇంటింటికి వెళ్లి వాస్తవాలను ప్రజలకు తెలియచేస్తామని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఐ చేపట్టే పోరాటాలు న్యాయసమ్మతమైనవని, చట్టబద్ధమైనవని అన్నారు. పాలక వర్గాలు పనిచేయకపోతే పోరాడి సాధించుకోవాలని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ ప్రజాసమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుతామని తెలిపారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, దీనికి కారణం మోదీ ప్రభుత్వమేనని మండిపడ్డారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలన్నదే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని, సామాజిక న్యాయానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని అన్నారు. సీపీఐ చేపట్టిన ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శ్రేణులు కూడా పాల్గొంటారని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎన్.బాలమల్లేష్, ఈ.టీ.నరసింహ, వి.ఎస్.బోస్, జాతీయ సమితి సభ్యులు ఎం.డి.యూసఫ్, ఎస్.ఛాయాదేవి, పాలమాకుల జంగయ్య, డి.జి.సాయిలుగౌడన, విజయలక్ష్మి పండిత్, ఏ.రవీంద్రాచారి, ఎస్.బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'బలగం' మొగిలయ్యకు మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న కళాకారుడు బలగం మొగిలయ్యను మంత్రిఒ ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. మొగులయ్య దీర్ఘకాలంగా డయాబెటిస్,బిపి సమస్యలతో బాధపడుతున్నాడు. ఆయన రెండు కిడ్నీలు పాడవడంతో ఏడాది నుంచి డయాలసిస్ చేయించుకుంటున్నారు. మొగులయ్యకు ఛాతి నొప్పి రావడంతో వరంగల్ నుంచి ఇటీవల నిమ్స్‌కు తరలించారు. నిమ్స్‌కు వెళ్లిన ఎర్రబెల్లి మొగిలయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలసు కున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు అందేశించి మొగులయ్య వైద్యానికి అయ్యేఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని దయాకర్‌రావు భరోసా ఇచ్చారు. కాగా వైద్యులు ప్రస్తుతం మొగిలయ్యకు డయాలసిస్ సేవలను అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని చెబుతున్నారు.

## కొత్త శిఖరాల వైపు విద్యుత్ రంగం

### జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** తాము అమలు చేస్తున్న ఆధునిక పద్ధతులు విద్యుత్ రంగాన్ని కొత్త శిఖరాల వైపునకు తీసుకెళతాయని తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు చెప్పారు. విద్యుత్ సౌధలో పునరుత్పాదక ఇంధన నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రిడ్ కార్యకలాపాలకు సంబంధించి మెరుగైన నిర్ణయం తీసుకునేలా 17.6 కోట్ల రూపాయల గ్రాంట్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యుత్ సంస్థల పనితీరును మెరుగుపరచడంపైనే దృష్టిసారించామన్నారు. గత ఎన్నిమిదిన్నరేళ్ల నుండి రాష్ట్రంలో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపు చేశామన్నారు. మరో 8035 మెగావాట్ల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 17000 మెగావాట్ల వరకూ ఉన్నా అందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ట్రాన్స్మిషన్, పంపిణీ నెట్ వర్క్‌ను 39,092 కోట్ల రూపాయలతో బలోపేతం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జెఎండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ పట్టాపాస్‌బుక్‌తో భూమి ఆక్రమణకు యత్నం

### ఇద్దరు నిందితుల రిమాండ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఫోర్జరీ పట్టాదారు పుస్తకాలు సృష్టించి ఓభూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మలక్‌పేట్ తిరుమలహిల్స్‌కు చెందిన గుర్మగారి మనోహర్‌రెడ్డి ఘట్‌కేసర్ సర్వేనంబర్ 158/బి/పార్ట్/ఆ లో 2-04 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. గత రెండు సంవత్సరాలుగా పిట్టల ప్రభాకర్ అనే వ్యక్తి ఈభూమిలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 10వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు చాకలి నర్సింహులు (నిందితుడు) అనే వ్యక్తి భూమి వద్దకు వచ్చి ఈభూమికి తనకు చెందనదని సూపర్‌వైజర్ ప్రభాకర్‌కు తప్పుడు పట్టాదారు పాసుపుస్తకాలు చూపించాడు. ఈభూమిని విక్రయిస్తున్నాని చెప్పడంతో ప్రభాకర్ భూమి యాజమాని మనోహర్‌రెడ్డికి ఫోన్ చేసి విషయం తెలియజేశాడు.

మనోహర్‌రెడ్డి భూమివద్దకు వచ్చి నర్సింహులు ఇచ్చిన పాసుపుస్తకాలను పరిశీలించగా తన పేరు మార్చి ఫోర్జరీ పీపీబీని సృష్టించినట్లుగా గుర్తించారు. తన భూమిని ఫోర్జరీ పట్టాదారు పుస్తకాలతో ఆక్రమించుకొని అమ్మడానికి ప్రయత్నించాడని భూమి యాజమాని మనోహర్‌రెడ్డి, నర్సింహులుపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపగా నర్సింహులు మరో వ్యక్తి శ్రీకాంత్‌తో కలిసి ఫోర్జరీ పీపీబీలను తయారు చేసినట్లుగా నిర్ధారించారు. యాజమాని మనోహర్‌రెడ్డి ఘట్‌కేసర్ మాధవరెడ్డి వంతెన సమీపంలోని తన భూమిని రెండు ఎకరాలు విక్రయిస్తున్నట్లు ఫేస్‌బుక్‌లో ప్రచారం చేసి పట్టాదారు పుస్తకాన్ని కూడా పోస్ట్ చేశారు.

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం పెద్దచింతకుంటకు చెందిన చాకలి నర్సింహులు (29) భూమి అమ్మకం విషయాన్ని ఫేస్‌బుక్‌లో చూసి పట్టాదారు పుస్తకాన్ని జిరాక్స్ తీయించి నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఇంటర్నెట్ నిర్వహకుడు ఉసిరికపల్లి శ్రీకాంత్ (33)ని కలిసి పాసుబుక్‌లో అసలు యాజమాని పేరు బదులుగా తన పేరు మార్చాలని కోరడంతో కంప్యూటర్‌లో ఎంఎస్-పెయింట్‌లో పీపీబీ నర్సింహులు పేరుతో సృష్టించాడు. దీనిపై కేసు దర్యాప్తును పూర్తి చేసి ఫోర్జరీ పీపీబీతో భూమిని ఆక్రమించుకొని అమ్మడానికి ప్రయత్నించిన నర్సింహులు, పీపీబీ తయారు చేసిన శ్రీకాంత్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

# ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు చెరువులో మునిగి మృతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ముగ్గురు విద్యార్థులు సరదా ఈత కోసమని వెళ్లి చెరువులో మునగడంతో ఈత రాక మృతి చెందిన సంఘటన శుక్రవారం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. న్యూపోరట్‌పల్లికి చెందిన 7వ తరగతి విద్యార్థులు సోయం ఉమా మహేష్ (12), మామిడి విక్రం (13), 8వ తరగతి విద్యార్థి మేకల సాయి (13) ముగ్గురు విద్యార్థులు ఈత రాక చెరువులో మునిగి మృతి చెందారు.

అంబేద్కర్ జయంతి కావడంతో ప్రభుత్వ సెలవు దినం కాగా, వీరు ముగ్గురు కలిసి న్యూపోరట్‌పల్లి సమీపంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద మేడిపల్లి గ్రామ చెరువుకు సరదాగా ఈత కోసం ఉదయం 10గంటల ప్రాంతంలో వెళ్లారు. ఈ క్రమంలో చెరువులో దిగగా, ఈత రాక మునిగారు. 12గంటల ప్రాంతంలో వారిని వెలికి తీసి గోదావరిఖని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, రామగుండం సిఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్ సందర్శించి పరిశీలించారు. మృతుడు సోయం ఉమా మహేష్ తండ్రి సోయం జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట

### ములుగు ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్



**ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు డా. బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరు హర్శించదగ్గ విషయమని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ములుగు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ నిలువెత్తు చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల కేసిఆర్‌కు ఉన్న గౌరవాన్ని నూతన సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరు పెట్టి, 125 అడుగుల విగ్రహం ఏర్పాటుచేసి చాటుకున్నారని ఎంపీపీ తెలిపారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తని, పేదల అభ్యున్నతికి కృషిచేశాడని, సమాజంలో నెలకొన్న అంటరాని తనం, అస్పృశ్యత నిర్మూలనకు ఎంతగానో పాటుపడ్డాడని ఆమె పేర్కొన్నారు. భారతదేశం గర్వించదగ్గ వ్యక్తని, ఆయనను రాష్ట్ర ప్రజలు ఆదర్శనీయంగా తీసుకోవాలని ఆమె కోరారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఆధారంగానే సిఎం కేసిఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించు కున్నారని అన్నారు. అలాగే ములుగు జిల్లా ఏర్పాటు చేయడంలో కూడా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే పరిపాలన వికేంద్రీకరణ అనే అంశం దోహదపడిందని ఆమె తెలిపారు. దళితుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వంద శాతం సబ్సిడీతో దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఆమె పేర్కొన్నారు.

## రేపు మోడల్ స్కూళ్ల ప్రవేశపరీక్ష

### 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు

### ఉదయం 6వ తరగతిలో ప్రవేశాలకు పరీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం ఈ నెల 16న ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 70,041 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ రమణ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 6వ తరతిలో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహిస్తుండగా.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 6 నుంచే తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. పరీక్షకు 2 గంటల ముందు వరకు కూడా విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ కూడా తప్పకుండా మాస్కులను ధరించాలని అధికారులు సూచించారు. కొవిడ్-19 నేపథ్యంలో సోషల్ డిస్టెన్స్‌ను పాటించాలని సూచించారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం 40,137 మంది దరఖాస్తు చేసుకున్నారు. 7వ తరగతిలో మిగిలిన సీట్ల కోసం 12,545 మంది.. 8వ తరగతిలో సీట్ల కోసం 9998 మంది, 9వ తరగతిలో సీట్ల కోసం 5676 మంది.. 10వ తరగతిలో మిగిలిపోయిన సీట్ల కోసం 1685 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా మోడల్ స్కూల్స్‌లో సీట్ల కోసం 70,041 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## ఖర్చు కాని సంక్షేమ నిధులు

### అరకొర కేటాయింపుల్లోనూ కోత

### స్వరాజ్య వేదిక కన్వీనర్ రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** వివిధ రంగాలకు బడ్జెట్‌లో జరిపిన కేటాయింపులు, అవి ఖర్చు చేస్తున్న తీరు చూస్తే రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతున్నాయని రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవి తెలిపారు. సాంఘిక సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నా వాటిని ఖర్చు చేయకుండా కోత పెడుతోందని శుక్రవారం ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సాంఘిక సంక్షేమానికి కేటాయించిన నిధులు 29,703 కోట్ల రూపాయలు అయితే, ఇందులో దళితబంధుకు 17,700 కోట్ల రూపాయలు, గురుకులాలకు 1,195 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. ఈ లెక్కన మొత్తం ఎస్సీ సంక్షేమానికి కేవలం 1,811 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయిపండులు జరిగాయని వివరించారు. కాగా వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా కోతలు పెడుతోందన్నారు. ఎన్నికల సంవత్సరం 2018-19లో దళితుల సంక్షేమానికి బడ్జెట్ పెంచినట్లు కనిపించినా, ందులో 40 శాతం ఖర్చు చేయలేదన్నారు. 4,816.58 కోట్ల రూపాయలు, 2019-20లో 2,777 కోట్ల రూపాయలు, 2021-22లా 4,877.62 కోట్ల రూపాయలు, 2022-23లో 7,434 కోట్ల రూపాయలను అసలు ఖర్చు చేయలేదన్నారు. ఎస్సీలకు పరిశ్రమల కోసం 2021-22లో 627 కోట్ల రూపాయలను కేటాయించినా అందులో 50 శాతం 315 కోట్ల రూపాయలను, దళితబంధు కోసం 2022-23లో కేటాయించిన నిధులోలన 6,700 కోట్ల రూపాయలను ఖర్చు చేయలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

### 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం

# తెలంగాణ ప్రజలకు గర్వకారణం

## అసెంబ్లీ ప్రాంగణంలో బాబాసాహెబ్‌కు నివాళులు

### అర్పించిన స్పీకర్ పోచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 14:** ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని,తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాల్లో ఉన్నాయా అని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలోని బాబా సాహెబ్ విగ్రహానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీలతో కలిసి స్పీకర్ పోచారం నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ... రాష్ట్రం,దేశంలోని ప్రజలందరికీ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈసారి అంబేద్కర్ జయంతికి ప్రత్యేకత ఉన్నదని చెప్పారు. మహాత్మాగాంధీ వల్ల దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తే... పరిపాలన పద్ధతులు,దేశ పౌరులు శాంతి పూర్వకంగా బతకడానికి అవసరమైన రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాలతో మంచి పరిపాలన జరుగుతుందని ఆర్టికల్ 3లో అంబేద్కర్ సూచించారని, ఆయనకు రుణపడి ఉన్నామని చెప్పారు. అందుకే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించుకున్నామని,అది తెలంగాణ ప్రజలకు గర్వకారణమని తెలిపారు. దళితులు ఆర్థికంగా అభివృద్ది చెందాలనే ఆశయంతో సిఎం కెసిఆర్ దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని వెల్లడించారు. ఇప్పటికే 36,780 మందికి రూ.10 లక్షల చొప్పున అందించామని, ఈ ఏడాది బడ్జెల్‌లో రూ,17,700 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. అంచలంచలుగా పథకాన్ని అమలు చేస్తామని, దళితుల కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులను ఏ రాష్ట్రం ఇవ్వలేదని ఆయన చెప్పారు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మతాలకు అతీతంగా అందరూ పవిత్రంగా భావిస్తారని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగంలో ఆయన చేర్చిన నిబంధన వల్లే తెలంగాణ సాధించుకోగలిగామని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించుకున్నామని వెల్లడించారు. సంక్షేమ పథకాల్లో తెలంగాణ,దేశానికే దిక్సూచిగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహంపై హెలికాప్టర్ ద్వారా పూలవర్షం

## ● విగ్రహావిష్కరణ సభలో హైలైట్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 14:** సభ ప్రారంభానికి ముందు అంబేద్కర్ విగ్రహంపై హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపించారు. విగ్రహం కింద ఉన్న పీఠంలో పార్లమెంట్ మోడల్‌ను పోలి ఉంది. విగ్రహావిష్కరణకు సంబంధించిన తెరతీసి ఫలకాన్ని సిఎం కెసిఆర్, అంబేద్కర్ మనువడు ప్రకాశ్ అంబేద్కర్ ఆవిష్కరించారు. అనంతరం పీఠంలో ఉన్న ఏర్పాటు చేసిన మ్యూజియంను తిలకించారు. తర్వాత అక్కడే అంబేద్కర్ జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీ ఫిలింను కూడా తిలకించారు. అనంతరం సిఎంకెసిఆర్, ప్రకాశ్ అంబేద్కర్ సభా వేదిక వద్దకు చేరుకున్నారు.

**డిక్కీకి 2 ఎకరాల భూపట్టా పేపర్లు అందజేత**

దళితుల్లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను అభివృద్ధి పరుస్తూ,వారికి వ్యాపార,ఉపాధి మార్గాల దిశగా కృషి చేస్తున్న డిక్కీ(దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్) సంస్థకు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఈ సందర్భంగా భూపట్టా పేపర్లను డిక్కీ సంస్థ ఛైర్మన్ పద్మశ్రీ నర్రా రవికుమార్‌కు ముఖ్యమంత్రి కెసిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభా వేదికపై అందజేశారు. ఈ సందర్భంగా ఐటీ,పరిశ్రమల మంత్రి కెటిఆర్ కూడా పాల్గొన్నారు.

**దళితబంధు విజయగాథలు సిడి ఆవిష్కరణ**

దళిత అభివృద్ధి, సంక్షేమ శాఖ పరిధిలోని ఎస్సీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన దళితబంధు విజయగాథలు వీడియో సీడిని ప్రకాశ్ అంబేద్కర్ చేతుల మీదుగా సిఎం కెసిఆర్ ఆవిష్కరింప చేశారు.

**ప్రకాశ్ అంబేద్కర్‌కు ఘనంగా సన్మానం**

సభా వేదికపై ప్రకాశ్ అంబేద్కర్‌ను సిఎం కెసిఆర్ ఘనంగా సత్కరించి బుద్ధిని ప్రతిమను అందజేశారు.

**దేశ్ కీ నేత కెసిఆర్ అంటూ**

**హోరెత్తిన నినాదాలు**

సిఎం ప్రసంగాన్ని ప్రారంభించగానే సభికుల్లో ఆనంద హర్షాతిరేకాలు ప్రారంభమయ్యాయి. పలు జిల్లాలు,ఇతర రాష్ట్రాలు నుంచి వచ్చిన అంబేద్కర్ అభిమానులు,దళిత,బహుజన వర్గాలు,ఇతరులు జైభీమ్,జై భారత్, దేశ్ కీ నేత కెసిఆర్ నినాదాలతో హోరెత్తించారు. కొన్ని నిమిషాల పాటు నినాదాలు మారుమోగడంతో సిఎం కెసిఆర్ వారితో గొంతు కలిపి జైభీమ్ నినాదాలు చేశారు.

**ధన్యవాదాలు తెలిపిన రాహుల్ బొజ్జా**

సభలో ప్రజాప్రతినిధులతో పాటు ప్రొఫెసర్లు,దళిత,బహుజన మేధావులు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని భాగస్వాములు అయ్యారు. ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో జనం పాల్గొనగా, అంబేద్కర్ విగ్రహావిష్కరణ, అంబేద్కర్ జయంతుత్సవాలు ఘనంగా ప్రశాంతంగా ముగిశాయి. సిఎం కెసిఆర్ సందేశాన్ని ఇచ్చిన అనంతరం ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ధన్యవాదాలతో సభ ముగిసింది.



# శివారు భూములకు అందని నీరు.. ఎండుతున్న పంటలు

## ఆలస్యంగా నాటిన వరి పరిస్థితి దారుణం

### పెట్టుబడులు రావంటున్న అన్నదాతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రస్తుత యాసంగి సీజనులో సాగు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయి. ప్రధానంగా పలు ప్రాజెక్టుల పరిధిలోని శివారు భూములకు నీటి తడులు అందక వరి చేలు ఎండిపోతున్నాయి. సకాలంలో నాట్లు వేసిన వరి పొలాలతో పాటు, ముఖ్యంగా ఆలస్యంగా వరి నాట్లు వేసిన రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. వానాకాలం పంటల సాగు తదుపరి వెంటనే నారు పోస్తే తెగుళ్ల బారిన పడే ప్రమాదం ఉంటుందనే ఉద్దేశ్యంతో కొందరు రైతులు 20 రోజులు ఆలస్యంగా వరి నారు పోశారు. దీంతో నాట్లు వేయడంలో కూడా జాప్యం జరిగింది. ప్రస్తుతం ఈ వరి చేలన్నీ పొట్ట దశలో ఉండగా, వాటికి సాగు నీరు అత్యవసరం కానుంది. అయితే ఇదే సమయంలో నీటిని నిలిపివేయడంతో ఎండిపోతున్న పంటలను సంరక్షించుకునేందుకు రైతులు పడుతున్నపాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఎల్లపంల్లి నీళ్ల వస్తాయనే ఆశతో తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద వరి తదిర పంటలు సాగు చేస్తే నీటి తడులు అందక పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడుతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో యాసంగిలో సాగు చేసిన వరి పొలాలకు నీరందక ఎండిపోతున్నాయి. వానాకాలంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులను నింపారు. అయితే కొన్ని రోజులుగా ఈ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు రాకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో చెరువుల్లో నీటి మట్టం తగ్గిపోయింది. వరి చేలు ప్రస్తుతం చివరి దశలో ఉండగా, సాగు నీరు అందక చేలు ఎండిపోతున్నాయి. వరి గింజలు తాలుగా మారే ప్రమాదం ఉందని జిల్లాలోని మద్దిగట్ల, అమ్మపల్లి, అల్వాల తదితర చెరువుల ఆయకట్టు పరిధిలోని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక వనపర్తి, పెద్దమందడి, ఆత్మకూరు, మదనాపురం, పానగల్, పెబ్బేరు, కొత్తకోట, వీపనగండ్ల తదితర మండలాల్లోని చివరి ఆయకుట్ట భూములకు ఎడమ కాల్వ ద్వారా వారానికి ఒక సారి మాత్రమే సాగు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శివారు భూములకు నీరందక ఎండిపోతున్నాయని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. అలాగే రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువ మీద ఆధారపడి వరి పంటను సాగు చేసిన భూములకు చివరి తడికి నీరందే పరిస్థితి కనిపించడం లేదని పలువురు వాపోతున్నారు. మొన్నటి వరకూ నిండుగా ప్రవహించిన ఉప కాల్వలు ఇప్పుడు వాటిలో నీరు లేక వెలవెలబోతున్నారు. మరో 10 రోజుల పాటు వరి పొలాలకు సాగు నీరు అవసరం ఉంటుందని అంటున్నారు. అయితే మంచి అదును మీద ఉన్న వరి చేలలకు సాగు నీటిని సరఫరాను అధికారులు నిలిపివేశారని కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఎస్సారెస్పీ ఉప కాల్వలను మూసివేయడంతో జిల్లాలోని హుజూరాబాద్, కొత్తపల్లి, చొప్పదండి, రామడుగు, మానకొండూర్, తిమ్మాపూర్ తదితర మండలాల్లో ఆలస్యంగా వేసిన వరి చేలన్నీ ఎండిపోతున్నాయని చెబుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ పాలన: కాసాని జ్ఞానేశ్వర్

### ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా జయంతి వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 14:** అంబేద్కర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కల్పించిన రాజకీయ రిజర్వేషన్ల కారణంగా నాలాంటి సమాన్యులు సైతం పదవులు అనుభవించే అవకాశం వచ్చిందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో బిఆర్ అంబేద్కర్ 132 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాసాని హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి,నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చిన్ననాటి నుంచే కులవివక్షను ఎదుర్కొన్నారని, ఆ రోజుల్లో దళితులను గుడికి,బావికి రానిచ్చేవారు కాదని, రెండు గ్లాసుల పద్ధతిని అమలు చేస్తూ దళితులను తీవ్రంగా అవమానించేవారన్నారు. దళితులకు జరుగుతున్న ఈ అవమానాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడాడని, పెత్తందారి వ్యవస్థను ఎదిరిస్తూ బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిబడ్డారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి 10 సంవత్సరాల కాలంలోనే దళితుల అభ్యున్నతి జరగాలని అంబేద్కర్ ఆకాంక్షించారని పేర్కొన్నారు. కానీ 75 సంవత్సరాలు గడిచినా ఆయన కల నెరవేరలేదన్నారు. దళితులు,బలహీన వర్గాలు ఇంకా అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు హైదరాబాద్ కేంద్రంగా నాటిన ఐటీ అనే విత్తనం మహావృక్షమై నేడు లక్షలాది మందికి ఉద్యోగ ఫలాలను అందిస్తున్నదని ఆయన కొనియాడారు. పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భిన్న సంస్కృతులు,అనేక మతాలు,భాషలకు నిలయమైన ఈ దేశాన్ని ఏకంగా ఉంచింది మన రాజ్యాంగమేనని, అటువంటి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన ఖ్యాతి అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర పార్టీ మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు సిపిఐ, సిపిఎం నేతల ఘన నివాళి

### 132వ జయంతి సందర్భంగా

### నివాళులర్పించిన నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సీపీఐ, సీపీఎం నేతలు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌లో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నరసింహ తదితరులు నివాళులర్పించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, డీజీ నరసింహారావు, జాన్ వెస్లీ, టి సాగర్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకుతీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యవహరిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీని గద్దె దించితేనే ప్రజలకు రక్షణ ఉంటుందన్నారు.



# అంబేద్కర్‌కు ఎస్‌బిఐ నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్‌బిఐ నివాళులర్పించింది. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం ఎస్‌బిఐ సిజిఎం అమిత్‌ఝింగ్రాన్ ఇతర అధికారులతో కలిసి ఆయన విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎంలు మంజుశర్మ, దేబాశిష్‌మిత్ర, ఎస్‌బిఐ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉక్కుపై 'వేటు' ఆగదు..

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి పెట్టుబడుల ఉపసంహారణ

### కొనసాగుతుందన్న కేంద్రం

**విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్)లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియను నిలుపదల చేయలేదని తెలిపింది.ఈ ప్రక్రియను నిలుపుదల చేసినట్లు వస్తున్న వార్తలను కేంద్ర ఉక్కుమంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. స్టీల్‌ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేసింది. స్టీల్‌ప్లాంట్ పనితీరు మెరుగుకు ప్రభుత్వం,రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ తన వంతు కృషి చేస్తున్నాయంటూ ఈ మేరకు ఉక్కు మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.ఇప్పటికిప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయాలని కేంద్రం అనుకోవడం లేదని, ప్లాంటును బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నామంటూ కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ నిన్న ప్రకటించారు. ఈ విషయంలో ఉక్కు యాజమాన్యం,కార్మిక సంఘాలతో ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు.మంత్రి కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ ప్రకటన గమనించినప్పుడు ఆయన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవైటీకరణ తాత్కాలిక ఆగుతుందనే విషయం స్పష్టమవుతుంది.ఈ రోజు ఉక్కు మంత్రిత్వ శాఖ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రైవేటీకరణ ప్రకటన కొనసాగుతుంది.ఇందుకు సంబంధించిన సాంకేతికంశాలను వివరించింది.

# తెలంగాణ సాధించడం, చరిత్రలో నిలిచేలా అంబేద్కర్ విగ్రహ స్థాపన ఘనత కెసిఆర్‌దే

## ● మంత్రి కొప్పుల ఈశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 14:** దేశంలోనే అత్యంత ఎత్తయిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన జయంతి రోజున సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం భారత దేశ చరిత్ర పుటల్లో నిలిచే రోజని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో పోరాటాలు చేసి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణ సాధించిన ఘనత,చరిత్రలో నిలిచేలా విగ్రహాన్ని స్థాపించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో ఆయన ప్రసంగించారు.



భవిష్యత్ తరాలకు స్ఫూర్తి నందించాలన్న లక్ష్యంతో 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామని, బిఆర్ అంబేద్కర్ ఆశయాలను తుచా తప్పకుండా పాటిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని స్పష్టం చేశారు. దేశానికి ఆదర్శంగా అమలవుతున్న దళితబంధు పథకం విప్లవాత్మక మార్పులకు దోహదం చేస్తుందన్నారు. దశాబ్దాల చీకటి అలుముకున్న పేద,దళితుల జీవితాల్లో దళితబంధు ద్వారా సిఎం కెసిఆర్ వెలుగులు నింపారు. రాష్ట్రంలోని 38వేల కుటుంబాలకుపైగా పథకం ద్వారా లబ్ధి చేకూరిందని, రూ.17,700 కోట్ల బడ్జెట్ కేటాయించి, 1.77 లక్షల మందికి ప్రభుత్వం దళితబంధు అమలు చేయనున్నట్లు తెలిపారు.

**సిఎం కెసిఆర్ దార్శనికత ఒక అద్భుతం: సిఎస్ శాంతకుమారి**

అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రారంభ ఉపన్యాసం చేశారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోన్నత లక్ష్యమని, విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేయడం నుంచి ప్రతీ దశలోనూ తమ అమూల్య సూచనలనిస్తూ ఈ అనితర సాధ్యాన్ని అతి తక్కువ కాలంలో సుసాధ్యం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికత ఒక అద్భుతమన్నారు. అట్టడుగు సామాజిక వర్గంలో జన్మించినప్పటికీ అకాశమే హద్దుగా అనంతమైన జ్ఞానసాధన చేయడం ద్వారా అద్భుతమైన ప్రగతిని సాధించిన ఘనుడు డాక్టర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.

# జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు



**విజయవాడ,ఏప్రిల్ 14,ప్రభాతవార పతినిధి:** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొణిదెల నాగబాబును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేసారు.నాగబాబు ప్రస్తుతం జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు.ఆయన సేవలు పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా కీలక బాధ్యతలను అప్పగించారు.పార్టీపరంగా కొన్ని కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ప్రధాన కార్యదర్శికి ఉంటుంది.నాగబాబు ఇకపై పార్టీ కార్యకలపాలను పూర్తి స్థాయిలో చూస్తారు.ఆయన వివిధ ప్రాంతాల్లో పార్టీ క్యాడర్‌ను పటిష్టం చేసేందుకు ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఉన్న జనసేన పార్టీ ప్రతినిధులు,అభిమానాల్ని సమన్వయ పరిచే బాధ్యతల్ని కుడా నాగబాబు నిర్వర్తిస్తారు. ఎన్ఆర్ఐల సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోనన్నారు.నెల్లూరుకు చెందిన వేములపాటి అజయ్‌కుమార్‌ను జాతీయ మీడియాకు పార్టీ తరపున అధికార ప్రతినిధిగా నియమించారు.రాజకీయ శిక్షణా తరగతులు,బూత్‌స్థాయి పర్యవేక్షణ,పార్టీ అంతర్గత క్రమశిక్షణ బాధ్యతలని కుడా అప్పగించారు.వీరిద్దరూ పార్టీకి మేలైన సేవలు అందిస్తారని పవన్ కల్యాణ్ విశ్వాసం వ్యక్తం చేసారు. నాగబాబు,అజయ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

# ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి అంకితభావంతో కృషి

- ● గువాహతిలో ఎయిమ్స్‌ను ప్రారంభించిన ప్రధాని
- ● రూ.14,300 కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

**గువాహతి, ఏప్రిల్ 14:** ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. అస్సాంలోని గువాహతిలో ఏర్పాటు చేసిన అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థ(ఎయిమ్స్)ను ప్రధాని శుక్రవారం ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా రూ.14,300 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు లేదా ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. అస్సాం ప్రజలకు బిహు శుభాకాంక్షలు తెలిపారు. అస్సాం ప్రజలు ఏప్రిల్‌లో రొంగలి బిహు పేరుతో ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈశాన్య రాష్ట్రాల్లో మొట్టమొదటి ఎయిమ్స్‌ను ఆయన జాతికి అంకితం చేశారు. దీనిని రూ.1123 కోట్ల వ్యయంతో నిర్మించారు. అస్సాంలో మరో మూడు వైద్య కళాశాలలను కూడా ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఎయిమ్స్ ద్వారా అస్సాం ప్రజలతోపాటు ఈశాన్య రాష్ట్రాల ప్రజలు కూడా వైద్య సేవలు పొందుతారని ప్రధాని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తానో ఏ ఫర్ అస్సాం అన్నానని, ఇప్పుడు దేశంలోనే ఎ1 రాష్ట్రంగా అస్సాం అభివృద్ధి చెందిందని ప్రధాని అన్నారు.





**బిహు డ్యాన్స్ గిన్నిస్ రికార్డు.. ప్రధాని సమక్షంలో ప్రశంసాపత్రం**

ప్రధాని మోడీ గువాహటిలోని సరుసజల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మెగాబిహు కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వందలాదిమంది నృత్యకారులు బిహు డ్యాన్స్‌ను ప్రదర్శించారు. ప్రధాని మోడీతోపాటు అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ స్టేడియంలో ప్రత్యేక వాహనంలో కలియతిరుగుతూ ఉత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ప్రధాని సమక్షంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ బృందం నుంచి ధ్రువీకరణ పత్రాన్ని హిమంతబిశ్వశర్మ అందుకున్నారు. ఇదే స్టేడియంలో గురువారం బిహు డ్యాన్స్‌ను రికార్డుస్థాయిలో ప్రదర్శించినందుకు ప్రశంసా పత్రాన్ని గిన్నిస్ బృందం అందించింది. గురువారం నిర్వహించిన ప్రదర్శనలో 11,304మంది డ్యాన్సర్లు, 2548మంది డోలు వాయిద్యకారులు పాల్గొన్నారు.

# తెలుగురాష్ట్రాల్లోని 59 ఆలయాల్లో

## ప్రతి పౌర్ణమికి సత్యనారాయణస్వామి వ్రతం

### ఆదర్శ గురుకుల విద్యపునఃప్రారంభం

### ఉత్తరభారతదేశంలోనూ వేదవిశ్వవిద్యాలయం సేవలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నేటి యువతకు, ప్రజలకు భగవంతుని ఖ్యాతి మరింత ఇనుమడింపజేసేలా, తెలుగురాష్ట్రాల్లోని 59 ముఖ్యమైన ఆలయాల్లో ప్రతినెలా పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామివ్రతం చేయాలని నిర్ణయించారు. వేదవిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, హిందూ ధర్మప్రచారపరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యుజిసి గుర్తింపు ఉన్న ఏకైక వేదవిశ్వవిద్యాలయం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ వేద విశ్వవిద్యాలయం సేవలు ఉత్తరభారత దేశంలోనూ విస్తరించాలని నిర్ణయించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 28న వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. రుషికేశ్‌లో వేదవిద్యాలయం సేవలుప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న వేదపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. వేదవర్సిటీలో పురాణప్రవచనం, యోగ,ధ్యానం అంశాల్లో ప్రత్యేకంగా సర్టిఫికెట్ కోర్సులుప్రారంభించాలని నిర్ణయించామని సుబ్బారెడ్డి వివరించారు. కరోనా కారణంగా వర్సిటీలో నిలిచిపోయిన ఆదర్శ గురుకుల విద్యను పున:ప్రారంభించనున్నామన్నారు. టిటిడి ఉద్యోగులలాగా వేదిక్‌వర్సిటీ శాశ్వత ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలుచేయనున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 40మంది విద్యార్థులకు పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించడానికి అనుమతించామన్నారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, టిటిడి బోర్డు సభ్యులు రాములు, మల్లేశ్వరి, వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి సివిఎస్ఒ నరసిం హాకిశోర్, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాల్, డిఇఒ భాస్క ర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అఖిల్ 'ఏజెంట్'తో మోరియా పరిచయం

యంగ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాక్షి వైద్య అఖిల్‌కు జోడీగా కన్పించనుంది.. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా శుక్రవారం ఏజెంట్ నుంచి డినో మోరియాను 'ది గాడ్'గా పరిచయం చేశారు. రాజ్, అక్సర్, జూలీ మొదలైన చిత్రాల్లో తన పాత్రలకు పేరుపొందిన బాలీవుడ్ స్టార్ డినో



మోరియా. .చేతిలో మెషీన్ గన్‌తో పోస్టర్‌లో పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్నారు.. ఆయన పొడవాటి జుట్టు, నెరిసిన గడ్డం, ముఖం మీద గాయాలు ఈ పాత్రకు మరింత డెడ్లీగా ప్రజెంట్ చేస్తున్నాయి. మొదటి రెండు పాటల్లానే ఇటీవల విడుదలైన మూడో పాట రామాకృష్ణ కూడ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. హిప్, హాఫ్ ఈచిత్రానికి సంగీతం అందించారు. ఏప్రిల్ 28న తెలుగు,హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 'ప్రచండ తరుణం కాఠిన్య కావ్యం'

పురాణాలకు టెక్నాలజీ తోడైతే ఎలా ఉంటుందో తెలియజెప్పటమే మా సినిమా యొక్క ముఖ్యఉద్దేశ్యమని శ్రీ హర్షిత మైవీస్, కళా మూవీ మేకర్స్ నిర్మాతలు పులిచర్ల నాగరాజు, రామచంద్ర కొల్లకుంట నాగరాజు. వీరి నిర్మాణ సారధ్యంలో బాల పొలుబోయిన దర్శకత్వంలో తెరకెక్కబోతున్న చిత్రం ప్రచండ తరుణం కాఠిన్య కావ్యం.. ఈసినిమా పూజా కార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్‌ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కన్నడ హీరో సిద్ధార్థ్ మహేష్ క్లాప్ ఇచ్చారు. ప్రొడక్షన్ హెడ్ రాజ్యలక్ష్మి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. సీనియర్ రచయిత పరుచూరి గోపాలకృష్ణ యూనిట్‌కు స్క్రిప్టు అందించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ,



టీం అంతా కొత్తవాళ్లమని, టాలెంట్‌కు బ్యాగ్రౌండ్ అవసరం లేదని చెప్పేలా మేమంతా కష్టపడుతున్నామని అనారు. కంటెంట్ ఉంటే కచ్చితంగా అందరికీ నచ్చుతుందని మేం నమ్ముతున్నామని అన్నారు. మన పురాణాలు, ఇతిహాసాలను అన్నింటినీ సైన్స్ అండ్ టెక్నాలజీతో బ్యాలెన్స్ చేసి తయారుచేసిన స్క్రిప్టుతో ఓ ఫ్యూజన్ జోనర్‌ను పరిచయం చేయబోతున్నామని తెలిపారు. ఈ సినిమాలో చాలా ప్రత్యేకతలున్నాయని చెప్పారు. ఇండియన్ సినిమాకు ఈ సినిమాతో సరికొత్త స్క్రీన్‌ప్లే విధానాన్ని పరిచయం చేయబోతున్నామని తెలిపారు. తప్పకుండా మా ప్రయత్నం విజయవంతం అవుతుందని భావిస్తున్నామని తెలిపారు. అశోక్‌రాజ్, రితికా రాజ్, శ్రష్టి వర్మ, వినయ్ బిడ్డప్ప, ఉగ్రం మంజు, రవితేజ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500 143'

యూత్ ఆడియెన్స్ కనెక్ట్ అయ్యే సినిమాలను తెరకెక్కించటానికి ఆసక్తి చూపుతున్నారు నేటితరం దర్శక, నిర్మాతలు. ఈ క్రమంలోనే ఓ యదార్ధ సంఘటనను తీసుకుని ఎంతో ఆసక్తికరంగా మలిచారు దర్శకుడు శ్రీనాథ్ పులకురం. దీనికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పుంగనూరు-500 143 అనే టైటిల్‌ను ఖరారు చేశారు.. యువత నచ్చేలా ఆ వాస్తవ కథకు తెరరూపమిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈసినిమా రిలీజ్‌కు సిద్ధమైన క్రమంలో ప్రమోషన్స్ పై ఫోకస్ పెట్టారు.. ఇంటర్మీడియెట్ టీనేజ్ లవ్‌స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న



ఈ చిత్రంతో ప్రణవ్ సింగంపల్లి, పాజు శ్రీవేణున్, రామన పటాస్, తేజ గౌడ్, బాంబే పద్మ , శ్రీముని చంద్ర, మండపేట మల్లి జాగుల్ ముఖ్యపాత్రల్లో నటించారు. తాజాగా ఒక గ్లింప్స్ వీడియో రిలీజ్ చేయగా, ఆ గ్లింప్స్ సినిమాపై ఒక్కసారిగా బజ్ పెరిగిపోయింది.. తెల్లవారుజాము మంచు పొగలాంటి ప్రేమ అనే వలయంలో చిక్కుకున్న ప్రేమికుల కోసం ఈచిత్రంతో ఆ గ్లింప్స్ ఆకట్టుకునే విధంగా వీడియో సాగుతోంది.. ఇక ఈ మధ్యనే ఈసినిమా ఆడియో హక్కులను టీసిరీస్ తెలుగు సంస్థ దక్కించుకుంది.. బ్లాక్ అండ్ పిక్చర్స్, శ్రీనాథ కథలు సంయుక్తంగా అన్ని హంగులతో ఈసినిమా శ్రీమతి కొవ్వూరి అరుణ సమర్పణలో రాబోతోంది. భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. కార్తీక్ రోడ్రీగుజ్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమాతో ప్రేక్షకులకు ఓ కొత్త ఫీల్ దొరుకుతుందని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫోటో లుక్: ఐశ్వర్యా మీనన్

# 'మేమ్ ఫేమస్' నుంచి ఫస్ట్ సింగిల్

రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం మేమ్ ఫేమస్.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. అంతేకాదు ఆయన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌ను అనురాగ్‌రెడ్డి శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కల్యాణ్ ఆయక్ ఈచిత్రానికి 9 పాటలను కంపోజ్ చేశారు. శుక్రవారం ఫస్ట్ సింగిల్ అయ్యయ్యయ్యో పాటను విడుదల చేశారు.



మేమ్ ఫేమస్ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే సినిమా.. పాటలో కూడ పల్లెటూరి వైబ్ ఉంది.. ప్లజంట్ ఆర్కెస్ట్రేషన్‌తో కంపోజిషన్ పూర్తిగా లోకల్‌గా ఉంది. అకాడమీ విజేత రాహుల్ సిప్లిగంజ్ తన వాయిస్‌తో మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.. ఈ అందమైన పాటకు కంపోజర్ కళ్యాణ్‌నాయక్, నటి పార్య కలిసి లిరిక్స్ అందించారు. పాట విజువల్‌గా మరింత ఆహ్లాదకరంగా ఉంది.. ఈ పాట హీరోహీరోయిన్ల మధ్య అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేసింది.. జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పవన్ మూవీలో మాస్ స్టెప్పులు!



కన్నడ అందాల ముద్దుగుమ్మ శ్రీలీల.. ఇపుడు సూపర్ క్రేజ్‌ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం స్టార్ హీరోల సరసన లక్కీచాన్స్‌లు అందుకుంటోంది.. తాజాగా పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా చేస్తున్న ఈ భామ మహేష్‌బాబుతో త్రివిక్రమ్ సినిమాలో కూడ నటిస్తోంది. ఇక పవర్‌స్టార్ సినిమా డైరెక్టర్ హరీశ శంకర్‌కు ఫ్యాన్స్ శ్రీలీలతో ఒక మాస్ స్టెప్పు పెట్టండంటూ మెసేజ్‌లు చేస్తున్నారు.. పవన్‌తో శ్రీలీల మాస్ స్టెప్పు పెట్టు గురూ..అంటూ కామెంట్లు పెడుతున్నారు దీనికి దర్శకుడు హరీశ్ శంకర్ డబుల్ థమ్స్ అప్ సింబల్ పెట్టారు. సో హరీశ్ శంకర్ మైండ్‌లో కూడ అలాంటి ప్లాన్ ఉందని చెప్పొచ్చు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈసినిమా రీసెంట్‌గా సెట్స్ మీదకు వెళ్లింది..

# 'కేజీఎఫ్-3'పై మేకర్స్ హింట్



కన్నడ స్టార్ హీరోయి యష్ హీరోగా, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ కేజీఎఫ్2. ఈచిత్రం ఇండియన్ బాక్సాఫీసు వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. భారీ వసూళ్లను రాబట్టి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం రిలీజై ఏడాది పూర్తి అయ్యింది. తాజాగా మేకర్స్ ఈచిత్రానికి సంబంధించిన సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చారు. ఏడాది పూర్తిచేసుకున్న సంద్భంగా ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఇచ్చిన ప్రామిస్‌ను నిలబెట్టుకున్నాడా? అంటూ వీడియో ముగిసింది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.. ఈ కేజీఎఫ్ సిరీస్ చిత్రాలు ప్రశాంత్‌నీల్‌ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టాయి.. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా సలార్ చిత్రాన్ని ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. కేజీఎఫ్2ను హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిచంగా, సంజయ్ దత్, రవీనా టాండన్, శ్రీనిధి శెట్టి కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిచారు.

# సమంతతో కలిసి నటించాలని ఉంది: మృణాల్ ఠాకూర్

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకు లను ఫిదా చేసిన బ్యూటీ మృణాల్ ఠాకూర్.. టాలీవుడ్ లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామా మీడియాలో ఎపుడూ యాక్టివ్‌గా ఉంటుంది.. తనకు సమంతతో కలిసి నటించాలని ఉందంటూ తాజాగా ట్విట్టర్‌లో ఆస్క్ సామ్ అనే హ్యాష్‌ట్యాగ్‌లో తన అభిప్రాయాన్ని తెలియజేసింది.. సమంతను ఉద్దేశిస్తూ, శాకుంతలం సినిమాను ఎపుడెప్పుడు చూస్తానా అన్న ఆతృతగా ఉన్నానని, సామ్ .మీరు చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తున్నా రని..మనిద్దరం కలిసి సినిమా ఎపుడు చేద్దాం.. అంటూ పేర్కొంది.. దీనికి



సమంత కూడ వెంటనే రియాక్ట్ కావటం విశేషం.. ఈ ఐడియా నాకు వచ్చింది. అబి. నందనలు చెబుదాం.. మీరూ ఈ ఐడియాని ప్రేమించండ.. అంటూ రిప్లై ఇచ్చింది సమంత.. కాగా మృణాల్ ప్రశ్నకు సమంత సమాధానం చెప్పటం నెటిజన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఒక నెటిజన్.. వావ్ మీరిద్దరూ కలిసి నటిస్తే.. అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడరు. అయితే సమంతకు కూడ మృణాల్‌తో కలిసి నటించటానికి ఇష్టంగా ఉందని, అందుకే ఆమె రియాక్ట్ అయ్యిందని చాలా మంది పేర్కొన్నారు. ఈ బ్యూటిఫుల్ లేడీస్ మధ్య జరిగిన ఈ సంభాషణ ఇపుడు ఇంటర్నెట్‌లో తుఫాన్‌లా మారింది..

# తండ్రీ కొడుకుల అనుబంధాన్ని ఆవిష్కరించే 'విమానం'

జీవితంలో ఏదో సాధించాలని మనకు చెప్పే పాత్రలను వెండితెరపై చూడటానికి ప్రేక్షకులు ఎపుడూ ఇష్టపడుతుంటారు.. అలాంటి పాత్రలతో రూపొందిన చిత్రమే విమానం.. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఆడియెనన్స్‌ను అలరించటానికి సిద్ధంగా ఉందీ సినిమా.. వైవిధ్యమైన పరిస్థితులు, వాటికి సరిపోయేటటువంటి సున్నితమైన పాత్రలను ఈచిత్రంలో మనం చూడొచ్చు.. విమానం సినిమాలోవెర్సటైల్ యాక్టర్ సముద్రఖని అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా , భార్య లేకపోయినా పిల్లాడిని జాగ్రత్తగా చూసుకునే వీరయ్య అనే తండ్రి పాత్రలో నటించారు. జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్, బ్యానర్లపై సినిమా రూపొందనుంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వం వహిస్తున్నారు. విమానం ప్రోమోను మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. ప్రోమోను గమనిస్తే అందులో తండ్రీ కొడుకుల మధ్య అనుబంధం కన్పిస్తోంది.. రాజు అనే అబ్బాయి తన తండ్ర ఇపాత్రలోని సముద్రఖనితో మాట్లాడుతూ, ఓసారైనా తనని



విమానం ఎక్కించమని అడుగుతుంటాడు.. విమానం ఎక్కడటానికి ఎందుకంత ఇష్టం నీకు.. అని అడిగితే పై నుంచి చూస్తే అన్నీ చిన్నగా కన్పిస్తాయని అంటాడు. అయితే బాగా చదువుకుంటే పెద్దయ్యాక నువ్వే విమానం ఎక్కొచ్చని తండ్రి అంటాడు. ఇందులో సున్నితంగా చక్కగా తండ్రీ కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగాలను ప్రోమోలో చక్కగా ఎలివేట్ చేశారు. ఈ సందర్భంగా జీ స్టూడియోస్ సౌత్ మూవీస్ హెడ్ అక్షయ్ క్రేజీవాల్ మాట్లాడుతూ, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్‌తో అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉందన్నారు మా కాంబోలో మంచి నటీనటులు టెక్నీషియన్లు టీమ్‌గా ఏర్పడి భావోద్వేగాల కలబోతగా బలమైన కథాంశంతో రూపొందిన విమానం ప్రేక్షకులను మెప్పిస్తుందని అన్నారు. సముద్రఖని, మాస్టర్ ధ్రువన్‌తోపాటు ఇందులో మీరాజాస్మిన్, అనసూయ భరధ్వాజ్, రాహుల్ రామకృష్ణ, ధన్‌రాజ్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు. చరణ్ అర్జున్ సంగీతం అందించారు. ఈచిత్రం జూన్ 9న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఆసక్తికరంగా 'కబ్జ 2' స్టార్ట్ !

ఈ ఏడాది కన్నడ సినిమా నుంచి ఎనోన అంచనాలు పెట్టుకుని రిలీజ్‌కు వచ్చిన తాజా చిత్రం కబ్జ.. ఆర్ చంద్రు తెరకెక్కించిన ఈ చిత్రంలో రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటించారు. శ్రేయ హీరోయిన్‌గా నటించింది. అలాగే కిచ్చా సుదీప్ కీలకాపత్రలోనటించారు. కాగా ఈసినిమాకు కూడ కేజీఎఫ్ తరహాలోనే సీక్వెల్ ఉంటుందని అపుడు హింట్ ఇచ్చారు. తాజాగా ఈ సినిమా పార్ట్2ను స్టార్ చేస్తున్నట్టుగా కన్నడ సినీ వర్గాలు కన్ఫర్మ్ చేస్తున్నాయి.. ఈచిత్రానికి రవి బస్కర్ సంగీతం అందించారు.



# ఆపద వస్తే కాపాడ్డానికి ముందుంటారు..



మార్చ్‌ఫాస్ట్.. డ్రిల్, యోగా అన్నింట్లోనూ ఆరితేరారు! ఆపద వస్తే కాపాడ్డానికి ముందుంటారు. ప్రాణాలమీదకు వస్తే సిపిఆర్ అందించి దేవుళ్లు అవుతారు. ఇవన్నీ విని వీళ్లు ఏ పోలీసులో అయ్యుంటారులే అనుకొంటే పొరపాటు.

వీళ్లంతా ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదటిసారి సెక్యూరిటీ గార్డ్ శిక్షణ తీసుకుంటున్న 32 మంది మహిళలు.

ఇద్దరు చంటిపిల్లలు మామగారికి పక్షవాతం. భర్త లైన్‌మెన్. ఇల్లు, ఆసుపత్రి ఖర్చులు. కుటుంబమంతా ఒకరి జీతంమీదే ఆధారపడాలి. తనకేమో బిటెక్ మధ్యలోనే ఆగిపోయింది. దీంతో ఎవరూ ఉద్యోగం ఇవ్వలేదు. ప్రవళిక పరిస్థితి ఇది. మల్లేశ్వరిది ఇంకో కథ! భర్త కిడ్నీ సమస్యలతో చనిపోయాడు. అతనికి సేవలు చేసి, ఆమె ఆరోగ్యమూ క్షీణించింది. అత్తింటివాళ్లు ఆదరించలేదు. దీంతో పుట్టింటికి చేరింది. ఇంటర్ కూడా పూర్తికాలేదు. కానీ ఎంత కష్టమైనా ఎవరి పైనా ఆధారపడొద్దన్నది ఆమె లక్ష్యం! అక్కడున్న 32 మంది అమ్మాయిలవీ ఇలాంటి కథలే.

**పెళ్లైన వారికీ...** పెద్ద చదువులు చదివిన వాళ్లకే అవకాశాలు అంతంత మాత్రం. మరి చదువు పూర్తిచేయని వాళ్ల పరిస్థితేంటి? ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలవారికి అవకాశాలు తక్కువ. ఇలాంటివారికి చేయూతనివ్వడానికి కేంద్రం దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద శిక్షణ అందిస్తోంది. ఈ ఏడాది పైలట్ ప్రాజెక్టు కింద మహిళలకూ సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ విభాగంలో శిక్షణ ఇవ్వాలనుకుంది. తెలంగాణలో పైలట్ ప్రాజెక్టు కింద మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాల వారికి అవకాశం కల్పించారు. అలా సంగారెడ్డిలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రంలో ఈ జనవరి నుంచి శిక్షణ ప్రారంభమైంది 32 మంది మహిళలు ఇందులో చేరారు.

వారిలో 14 మంది వివాహితులు.

**ఈపిఎఫ్ ఇస్తారు...** 'శిక్షణలో భాగంగా మార్చ్‌ఫాస్ట్, డ్రిల్, వ్యాయామాలుంటాయి. గ్రామీణ యువతులు. పోషకాహార లోపంతో త్వరగా అలసిపోయేవారు. సెక్యూరిటీ విభాగమంటే దృఢంగా ఉండాలిగా! అందుకే పోషకాహారాన్ని అందిస్తున్నాం. కొందరికి చిన్న పిల్లలున్నారు. వాళ్లని విడిచి ఉండలేకపోతోంటే వెంట తెచ్చుకునే వీలు కల్పించాం. వాళ్లు మానసికంగా నిబ్బరంగా ఉండటమూ ప్రధానమే. అందుకే యోగానీ నేర్పిస్తున్నాం. ఇప్పటికే రెండు నెలల శిక్షణ పూర్తైంది. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 వరకు శిక్షణ ఉంటుంది. వారాంతాల్లో ఇంటికి వెళ్లే అవకాశం కల్పించాం. ఉద్యోగం తప్పక చేయాలన్న నిబంధన ముందే పెట్టాం. నగరం చుట్టుపక్కల ఊళ్లలో ఎక్కడ పనిచేయగలరన్నదీ వాళ్లనే ఎంచుకోమన్నాం. రూ.10-12వేల జీతంతోపాటు ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలూ ఉంటాయి. అని చెబుతున్నారు మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుగుణ. ఈ 32 మందిదీ ఒకే లక్ష్యం! తమ కాళ్లపై తాము నిలవాలని! ఈ శిక్షణతో మిగతావాళ్లకు స్ఫూర్తిగా నిలవాలని. ఆల్ దబెస్ట్ చెబుదామా మరి!

**ఆపదొస్తే ముందుంటారు....** ఇంటర్ పాసై 18-35 వయసులోపు వారిని, పేద కుటుంబాల మహిళలను ఈ శిక్షణకు ఎంపిక చేశారు. మూణ్నెళ్ల నివాసం, ఆహారం, యూనిఫాం వంటి వసతులన్నీ కల్పించి, వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారు. సెక్యూరిటీ గార్డు సూపర్ వైజర్ బాధ్యతలు, ఆపదవేళ స్పందించేలా, అగ్ని ప్రమాదాలు వంటివి జరిగినప్పుడు పరిస్థితిని అదుపు చేయడం, ప్రజల్ని రక్షించడం, ఎవరైనా అనారోగ్యం పాలైతే ఫస్ట్ ఎయిడ్ చేయడం, సిపిఆర్ వంటివి నేర్పిస్తున్నారు. తొక్కిసలాటలు, యాక్సిడెంట్ల సమయంలో స్పందించడం వంటివాటితోపాటు సాఫ్ట్‌స్కిల్స్‌నీ నేర్పిస్తున్నారు. ❑

# ఈ కాలంలో తక్షణ శక్తినిస్తుంది !



మండే ఎండల్లో ఓ గ్లాసు చల్లని చెరకు రసం తాగితే హాయిగా అనిపిస్తుంది. క్షణాల్లో శరీరం ఉత్తేజిత మవుతుంది. ఇందులోని చక్కెరలు, పోషక ఖనిజాలే అందుకు కారణం. చెరకు రసం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు.

- చెరకులో పిండి పదార్థాలు, మాంసకృత్తులతోపాటు పొటాషియం, జింక్ ఫాస్ఫరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి ఖనిజాలుంటాయి. విటమిన్-ఎ, బి,సి కూడా ఎక్కువే.
- ఇది అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. శరీరాన్ని రీహైడ్రేట్ చేస్తుంది.
- దీనిలోని ఖనిజాలు దంతాలు, ఎముకలకు బలాన్నిస్తాయి.
- మలబద్ధకాన్ని పారదోలుతుంది.
- క్రమం తప్పకుండా తాగితే రోగనిరోధకత పెరుగుతుంది.
- దీంట్లోని ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ సమ్మేళనాలు వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి.
- పీచు సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తాగిన వెంటనే పొట్ట నిండిన భావన కలిగి ఆకలి వేయదు. బరువు తగ్గాలనుకునే వారికి చక్కని ఎంపిక. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
- నోటి దుర్వాసనను తగ్గించి దంతసమస్యలను నిర్మూలిస్తుంది.
- శరీరంలో ప్రొటీన్ స్థాయులను పెంచుతుంది. అలాగే మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.
- కామెర్లు వచ్చినవారికి ఈ రసం మేలు చేస్తుందంటారు కాలేయం పనితీరును మెరుగుపరచి అనారోగ్యానికి కారణమైన పదార్థాలను బయటకు పంపుతుంది. ❑

# ఆధునిక పైథానీ డిజైన్స్

మరాఠీ పెళ్లిళ్లలో సంప్రదాయంగా మెరిసిపోయే పైథానీ ఉత్తరదక్షిణాలు తేడాలేకుండా ఆ సేతు హిమాచలం సందడి చేస్తోంది. చీరలతో పాటూ ఆధునిక దుస్తుల డిజైన్లపైనా అందంగా అమరిపోతోంది. చీరలూ, దుపట్టాలూ, బ్లవుజులూ, పిల్లల పట్టు పరికిణీలూ.. ఇలా ఒకటేమిటి అన్నీ ఆకట్టుకుంటాన్నాయి. ముదురు రంగు వస్త్రాలపై జిగేల్‌మనే మెరుపులతో ఆకట్టుకునే ఈ నేత పనితనంలో చిలుకలూ, నెమళ్లూ, పూలతలదే హంగు అంతా బాగున్నాయి కదూ!









**చెలి చిట్కా**

బత్తాయిలు, నిమ్మకాయల్ని పదినిమిషాలు వేడినీటిలో ఉంచితే రసం ఎక్కువగా వస్తుంది



# ఆరోగ్య భాగ్యం

# ల్యూకేమియా-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**కారణాలు** : సరైన కారణాలు తెలియవు. కొన్ని రకాల వైరస్ ఇన్ఫెక్షన్స్, రేడియేషన్, బెంజీన్, ఎరువుల మందులు, రసాయనాలు డ్రగ్స్, క్లైయిన్ ఫెల్టర్ సిండ్రోమ్, న్యూరోఫైబ్రోమాటో సిస్, బ్లూమ్ సిండ్రోమ్ డౌన్స్, సిండ్రోమ్ వంటి జన్యు పరమైన వ్యాధులున్న పిల్లలు, వారసత్వం, మంగో జాతి పిల్లల్లో, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న తర్వాత కూడా ల్యూకేమియా కారణాలుగా చెప్పవచ్చు.

**వ్యాధి లక్షణాలు :** మొదట్లో సాధారణ లక్షణాలే కన్పిస్తాయి. తరుచు బాక్టీరియల్, వైరస్ ఇన్ఫెక్షన్స్, అంటువ్యాధులు రావడం, తరుచు నోటిపూత, చలి, జ్వరం, అలసట, బలహీనత, కిడ్నీ కాలేయం లేదా స్ప్లీన్ వాపు, గజ్జిలో, మెడలోని లింఫ్ గ్రంథుల వాపు, తేలికగా రక్తస్రావం లేదా గాయాలు కావడం, తరు ముక్కు నుండి రక్త స్రావం, చర్మంపై చిన్న చిన్న ఎరుపు మచ్చలు (పెటికె), రాత్రిళ్ళు అధిక చెమటలు, ఎముకల నొప్పులు, పిల్లలు రక్తహీనతతో పాలిపోయి, వీక్‌గా ఉంటారు. కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, ఛాతీనొప్పి, ఆయాసం, దగ్గు, జలుబు, తలనొప్పి, చూపు తగ్గడం, ఫిట్స్, శరీరం వాపులు, రాషెస్, వాంతులు, చిగుళ్ళ వాపు వంటి వ్యాధి లక్షణాలుంటాయి.

**రిస్క్:** రేడియేషన్‌కి గురైన పిల్లలు, జెనిటిక్ వ్యాధులున్న వారు, వంశంలో ఎవరికూనా ఉన్నా, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న, సిగరెట్స్ త్రాగే పేరంట్స్ ఉన్న పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధిదారులు, ఎమోష నల్ ప్రాబ్లమ్స్, రక్తస్రావాలు, కేన్సర్స్, క్రానిక్ ల్యూకేమియా, కాటరాక్ట్, చెవుడు, ఎముకలు బోలువారడం (ఆస్టియోఫోరోసిస్), మాటలు సరిగా రాకపోవడం, ఎదుగుదల లోపాలు, ఇన్ఫెక్షన్స్ తరుచుగా, తీవ్రంగా రావడం, వంధ్యత్వం, మరణం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి నిర్ధారణ:** బోన్‌మారో, లింఫ్‌నోడ్ ఆస్పిరేషన్ బయాప్సీ లంబార్ పంచ్చర్, ఎక్స్‌రే, జెనిటిక్ పరీక్షలు, రక్త పరీక్షలు, సిటిఎమ్ఆర్ఐ, స్కానింగ్ ద్వారా వ్యాధినిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** ల్యూకేమియా రకం, వ్యాధి తీవ్రతవ్యాప్తి రోగి వయస్సు, మెడికల్ హిస్టరీ, ఇతర సమస్యల్ని బట్టి రోగి ప్రతిస్పందనను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. విశ్రాంతితోపాటు తగిన ఎక్సర్‌సైజ్‌లు చేయించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించేలా సులభంగా జీర్ణవయ్యే పోషకాహారం కొద్ది కొద్దిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఎమోషనల్ సపోర్ట్ ఇవ్వాలి. ఇమ్యూనో థెరపీ, టార్గెటెడ్ థిరపీ, మెడికల్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీని బట్టి ఇవ్వాల్సి ఉంటుంది. అబ్‌నార్మల్ తెల్లరక్తకణాలు ఉత్పత్తి కాకుండా చూడాలి. రేడియేషన్ థిరపీ, కీమో థిరపీ, బయో లాజికల్ థిరపీ స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్, బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్, ఆంటిబయటిక్స్, కేన్సర్ మందుల్ని డాక్టర్ల పర్యవేక్షణలో వాడాల్సి ఉం టుంది. వీటివల్ల జుట్టు రాలడం, వికారం, వాంతులు, చర్మ సమస్యలు, పోషణలోపం వంటి అనేక సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఆరంభ దశలో ల్యూకీమియా వ్యాధిని గుర్తించ డం కష్టం. తగిన జాగ్రత్తలు, చికిత్స ద్వారా కాంప్లికేషన్స్ లేకుండా, వ్యాధి లక్షణాల్ని బట్టి జీవితకాలాన్ని కొంతవరకు పొడి గించవచ్చు. వ్యాధి ఇతర అవయవాలకి వ్యాప్తి చెంద కుండా (సెకండరీస్) కొంత వరకు ఆరికట్టవచ్చు.

**హోమియో చికిత్స:** ఆర్స్ ఆల్బ్ : 6-30. తరచు జలుబు, దగ్గు, ఆయాసం వల్ల నీరసం, ఆందోళన, అస్థిమితంగా, పల్చటి పిల్లలకిది ఇవ్వదగ్గ మందు. అర్ధరాత్రి తర్వాత ఎముకల్లో కోయుచున్నట్లు, పొడుచున్నట్లు బాధలు, అధిక చెమటలు, వాంతులు ఉంటాయి.

**ఎఖినేషియా క్యూ:** రక్త దోషంతో వచ్చే బాధలకిది ప్రధానాషధం. ఇన్ఫెక్షన్స్, చర్మంపై ఎర్రటి మచ్చలు, పుండ్లు రావడం, ముక్కు, చిగుళ్ళ వాపు, రక్తం కారడం నిస్రాణ ఉంటుంది.

**కార్బోవెజ్ :** ఆకలి తగ్గి పొట్ట ఉబ్బరం, తలనొప్పి, నిస్త్రాల రక్తహీనత, విరేచ నాలు, లివర్, స్ప్లీన్ వాపు ఉంటుంది.

**లేకసిస్ :** తలనొప్పి చిరాకు, గొంతులో నొప్పి, ముక్కు గొంతు, చర్మం నుండి రక్త స్రావాలు, చలి, జ్వరం, నోటి పొక్కులు, పూత, ఎముకల వాపు, బాధలుంటాయి. ఇవేగాక నేట్రంఫాస్, సైలీషియా, తూజీ, కాల్కేరియా అయోడ్, హైడ్రాస్టిన్, ఆర్నికా, ఎపిస్ మందుల్ని లక్షణానుసారం డాక్టర్ల పర్యవేక్షణలో వాడితే కొంత వరకు సత్ఫలితాల్ని పొందవచ్చు. ❑



# శ్రీహరి నామమే మధురం !



శ్రీ మహా విష్ణువును ఆరాధించిన వారు గొప్ప విష్ణు భక్తులు ప్రతి నిత్యం శ్రీహరి నామం జపిస్తూ రాక్షస మాయ నుండి కాపాడబడినవాడు ప్రహ్లాదుడు తన చిన్న తనం నుండే తల్లి గర్భం నుండే శ్రీహరి నామం యొక్క విశిష్టత గ్రహించాడు. తన తండ్రి హిరణ్యకశివుడు దుష్ట భావాలు కలవాడు. కొడుకు తన నామంగాక శ్రీహరి నామం పదేపదే పలకడంతో ఆగ్రహం వ్యక్తం చేసాడు ప్రహ్లాదుడు తన స్వంత కుమారుడే అయినప్పటికీ, తన శత్రువు శ్రీహరి నామం పదే పదే జపిస్తున్నాడు అన్న కారణంగా హిరణ్యక శివుడు తన స్వంత కుమారుడు అయినప్పటికీ ప్రహ్లాదుడికి మరణదండన విధించడానికి సిద్ధం అయ్యాడు విఫలం అయ్యాడు. శ్రీహరి నామం ముందు ఏ దుష్ట శక్తి పని చేయలేదని నిరూపించాడు. అందుకే శ్రీహరినామం అంతటి మధురం అయ్యింది అపురూపం అయింది. కౌరవులు నీతి తప్పిన తరుణంలో శ్రీకృష్ణుడి రూపంలో వచ్చి పాండవులను కాపాడింది సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే అని చెప్పాలి. ఎందరినో కాపాడిన కలియుగ దైవం శ్రీ మహావిష్ణువు ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రూపంలో తిరుమలలో వెలసిన నిజ రూప దర్శనం అందుకు నిదర్శనం అట్టి మహా విష్ణువుని భక్తితో ప్రార్థిద్దాం. శ్రీహరి నామం ఎంతో మధురం విష్ణువు ఆపదలోనున్న ఏనుగును మొసలి బారి నుండి కాపాడాడు సకల జీవ కోటికి శ్రీ మహా విష్ణువు ఒక్కడే దైవం దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం దశావతారాలు ఎత్తిన శ్రీ మహావిష్ణువు అందరికీ కొండంత ఇలవేలుపు. అదేవిధంగా విష్ణు సహస్ర నామం చదివిన వారికి సకల కోరికలు నెరవేరగలవు. ఎక్కడ శ్రీహరి నామం వినిపిస్తుందో అక్కడ సకల సౌభాగ్యాలు వెల్లి విరుస్తాయి.



- ఎల్ ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# క్యారట్లతో పాలిమర్లు !





క్యారట్ ఉండే కెరోటినాయిడ్స్ అనే పదార్థంవల్ల వాటికి ఎరుపు, నారింజ, పసుపు.. మొదలైన రంగులు వస్తాయి. ఇవే విటమిన్-ఎగా మారి కంటిని అతినీల లోహిత కిరణాల నుంచి రక్షిస్తాయి. క్యారట్లతో మరో వస్తాయి. ఇవే విటమిన్-ఎగా మారి కంటిని అతినీల లోహిత కిరణాల నుంచి రక్షిస్తాయి. క్యారట్లతో మరో ప్రయోజనమూ ఉందంటున్నా శాస్త్రవేత్తలు. వాటిలోని బీటా-కెరోటిన్ లాంటి కెరోటినాయిడ్స్ అణు నిర్మాణం కొన్ని రకాల పాలిమర్లను పోలి ఉందని ఓ పరిశోధనలో కనుగొన్నారు. బీటా-కెరోటిన్ లాంటి కెరోటినాయిడ్స్ అను నిర్మాణం కొన్ని రకాల పాలిమర్లను పోలి ఉందని ఓ పరిశోధనలో కనుగొన్నారు. బీటా-కెరోటిన్ నుంచి సేకరించిన ఓ పదార్థంతో బయోడిగ్రేడబులో పాలిమర్‌ని అభివృద్ధి చేసినట్లు చెబుతోందా శాస్త్రవేత్తల బృందం. దీనికి సంబంధించిన పరిశోధక వ్యాసం అమెరికన్ కెమికల్ సొసైటీ. జర్నల్‌లో ప్రచురించారు. సహజ. బయోడిగ్రేడబుల్ పదార్థాల నుంచి ఉత్పత్తిచేసిన పాలిమర్స్‌కు ఆహార పానీయాలూ, ఔషదాలు, కాస్మటిక్స్, ఎలక్ట్రిక్, వస్త్ర పరిశ్రమల్లో గిరాకీ ఉంది. విద్యుత్ వాహక లక్షణం ఉండటంవల్ల ఇండిగో, వెనిలిన్, మెలనిన్‌ల నుంచి తయారుచేసిన బయో పాలిమర్స్‌ను ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. కెరోటినాయిడ్స్ కూడా ఆ కోవకే చెందుతాయంటోందా పరిశోధక బృందం. అతినీల లోహిత కిరణాలూ, కొన్ని రసాయనాలతో ఈ పాలిమర్స్‌లోని అణువుల్ని సులభంగా విడగొట్టొచ్చనీ, ఇవి వేగంగా ప్రకృతిలో కలిసిపోతాయనీ నిర్ధరించారు. ❑

# వేసవిలో సహజంగా ..

వృత్తకాలను తొలగించి చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.

ఈ కాలం వేడిగాలులు, హానికర రవి కిరణాలు చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ట్యాన్, దద్దుర్లు, నిర్జీవంగా తయారవడం వంటివన్నీ వీటి పరిణామాలే! పరిరక్షణ కోసం రసాయనాలతో కూడిన క్రీముల వాడకం ఇంకాస్త చేటు చేయొచ్చు. సహజంగా కాపాడేద్దామా?

- రెండు స్పూన్ల ఓట్స్‌కి తగినన్ని పాలు కలిపి పేస్ట్‌లా చేయాలి. దానికి చెంచా చొప్పున టొమాటో, నారింజ గుజ్జు కలిపి పేస్ట్‌లా చేయాలి. శుభ్రం చేసుకున్న ముఖానికి, మెడకీ పట్టించి ఆరనివ్వాలి. తర్వాత చేతుల్ని కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ కడిగేయాలి. టొమాటో, నారింజ ట్యాన్‌ని పోగొడితే, పాలు నిగారింపు తెచ్చిపెడతాయి.
- 2 లేదా 3 స్పూన్ల ముల్తానీ మట్టికి చిటికెడు సేంద్రియ పసుపు, తగినన్ని గులాబీనీళ్లు కలిపి చిక్కని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసి ఆరాక కడిగేయాలి. ముల్తానీ మట్టి చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి, జిడ్డు తొలగించి ముఖాన్ని తేటగా మారుస్తుంది. పసుపు ట్యాన్‌ని తొలగిస్తుంది. ❑
- నిగనిగలాడే చర్మం కావాలా? బాగా పండిన బొప్పాయి ముక్క తీసుకొని మెత్తగా మెదపాలి. ఆ గుజ్జును ముఖానికి పట్టించి, ఆరనిచ్చి కడిగితే సరి. దీనిలోని ఎంజైమ్‌లు మృతకణాలను తొలగించి చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.



# కెకెఆర్‌పై చెలరేగి దుమ్మురేపిన ఆరెంజ్ ఆర్మీ



## నైట్‌రైడర్స్‌పై 23 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జూలు విదిల్చింది. 19వ మ్యాచ్‌గా ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను సొంతగడ్డపైనే చిత్తుచేసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ హ్యారీబ్రూక్ 55 బొంతుల్లో 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అజేయ సెంచరీ బాదడంతో నాలుగు వికెట్ల నష్టానికి ఆరెంజ్ ఆర్మీ 228పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో కోల్‌కత్తా టీమ్ చివరికి ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులకే పరిమితం అయింది. 23 పరుగుల తేడాతో మార్‌క్రమ్‌జట్టు గెలిచింది. సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కు రెండో విజయం కాగా కోల్‌కత్తాకు ఇది రెండో ఓటమి. మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీ బాదడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ టీమ్ నాలుగు వికెట్లనష్టానికి 228 పరుగులుచేసింది. హ్యారీబ్రూక్‌కు తోడుగా కెప్టెన్ ఆడెన్ మార్‌క్రమ్ 50 పరుగులుచేసాడు. 26 బంతుల్లో రెండు ఫోర్లు, ఐదు సిక్స్‌లుతో రాణించాడు. అభిషేక్‌శర్మ 17 బంతుల్లో మూడు ఫోర్లతో రెండుసిక్స్‌లు బాది 32 పరుగులుచేసాడు. హెన్రిచ్ క్లాసెన్ 16 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలర్లలో రస్సెల్‌మూడు వికెట్లు తీస్తే వరుణ్‌చక్రవర్తి ఒక వికెట్‌తీసాడు. అంతకు ముందుమ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఐదుసిక్స్‌లు బాది కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు విజయం తెచ్చిన రింకూసింగ్ ఆట సరిపోలేదు. కెప్టెన్ నితీష్‌రాణా 41 బంతుల్లో 75 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఆరు సిక్సర్లు బాది టాప్‌స్కోరరుగా నిలిచాడు. చివరిలో విజయం కోసం రింకూసింగ్ 31 బంతుల్లో 58 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్సరలతో చివరివరకూ పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ బౌలర్లలో మయాంక్ మార్కండే మార్కో జాన్సెన్‌లు చెరో రెండు వికెట్లుసాధించారు.



### ఐపిఎల్ తరహాలో సౌదీ
## భారీ క్రికెట్ లీగ్‌కు కసరత్తు
### బిసిసిఐ సహకారం కోసం సంప్రదింపులు

**దుబాయి:** ప్రపంచంలోనే అతిపెద్దక్రికెట్ లీగ్ అనగానే ఐపిఎల్ అని చెపుతారు. ఇపుడు అంతకుమించిన ప్రతిష్టాత్మకంగా సౌదీ అరేబియా లీగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఐపిఎల్ ఫ్రాంచైజీలతో పాటు బిసిసిఐ సాయంకూడా తీసుకుంటున్నది. ఇప్పటికే ఫార్ములా వన్, సౌదీ ఆరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్, లివగోల్ఫ్ తదితర క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తున్న సౌదీ ఇపుడు క్రికెట్‌మీద దృష్టిసారిస్తోంది. ఇప్పటికే నూతన క్రికెట్‌లీగ్ గురించి ప్రణాళికలు ఐపిఎల్ యజమానులకు సౌదీ వివరించింది. అమలులో ఉన్న బిసిసిఐ నిబంధనలప్రకారం క్రికెటర్లు ఎవరూ ఇతర దేశాలు నిర్వహించే టి20 లీగ్‌ల్లో ఆడటానికి వీలులేదు. కానీ తమ లీగ్‌లో భారతక్రికెటర్లు ఆడేందుకువీలుగా నింధనలు సడలించాలని బిసిసిఐని సౌదీ కోరుతోంది. ఒకవేళ సౌదీ అబ్యర్థనకు బిసిసిఐ స్పందిస్తే ఈలీగ్‌లో భారత క్రికెటర్లకు బంపర్ ఆఫర్లు లభిస్తాయి. సౌదీ భారత్‌ల మధ్య ఇప్పటికే మంచి సంబంధాలున్నాయి. క్రికెట్ ద్వారా మనదేశంతో సంబంధాలను మరింత బలోపేతచేసుకోవాలని సౌదీ భావిస్తోంది. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న భారత్‌నుంచి పెద్దమొత్తంలో పర్యాటకులను ఆకర్షించాలనేదికూడ సౌదీ వ్యూహంగా ఉంది. 2030 నాటికి ప్రనపంచంలోనే నంబర్‌వన్ టూరిస్టు డెస్టినేషన్‌గా సౌదీ మారాలన్న లక్ష్యంతో కృషిచేస్తోంది. దిఏజ్‌పత్రిక కథనంలో సౌదీ ఏడాదిగా క్రికెట్ లీగ్‌కోసం చర్చలుజరుపుతున్నట్లు వెల్లడించింది. ఫుట్‌బాల్, ఎఫ్‌వన్‌లలో భారీగా నిధులు వెచ్చించిన సౌదీ క్రికెట్‌లోనూ పెద్దమొత్తంలోపెట్టుబడి పెట్టాలని చూస్తోందని ఐసిసి ఛైర్మన్ గ్రెగ్ బార్క్‌ల్ వెల్లడించారు. సౌదీ లక్ష్యం నెరవేరితే ఆదేశానికి భారీ నిధులు రావడంతోపాటు భారత్‌తో సంబంధాలు బలపడతాయి. పర్యాటకులకుసైతం ఆకర్షణీయంగా మారుతుంది. ప్రస్తుతం గల్ఫ్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోనే నిర్వహిస్తున్నారు. గ్లోబల్‌క్రికెటింగ్ డెస్టినేషన్‌గా తాము రూపొందాలని ఇపుడు సౌదీ భావిస్తోంది. ఆదేశంలో క్రికెటర్లు తక్కువ ఉండటంతో ఎక్కువమంది విదేశీ ఆటగాళ్లతో లీగ్‌ను మొదలుపెడుతోంది.

## రికీపాంటింగ్‌తో జూనియర్‌పాంటింగ్ హాల్‌చల్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రికీపాంటింగ్ ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా పనిచేస్తుపన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయి పాయింట్లపట్టికలో చివరి స్థానంలోఉంది. డేవిడ్ వార్నర్, అక్షర్‌పటేల్ మినహా ఇతరులు రాణించకపోవడంతో ఢిల్లీవరుస ఓటములు చవిచూస్తోంది. దీనికితోడు రిషబ్‌పంత్ కూడా ప్రమాదం కారణంగా దూరం కావడంతో ఆతడు లేని లోటు తెలుస్తోంది. ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్ పాంటింగ్ ఆర్సీబీ స్టార్ విరాట్‌కోహ్లీ ఒక ప్రమోషన్ కార్యక్రమం సందర్భంగా ఎదురు పడ్డారు. చాలారోజుల తర్వాత ఇద్దరు కలవడంతో పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. వీరి మీటింగ్‌లో ఒక కుర్రాడు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. పాంటింగ్ వెనకాల నిలుచుని అదేపనిగా కోహ్లీని చూస్తున్నాడు. కాసేపటి తర్వాత కోహ్లీకి ఆకకుర్రాడిని పరిచయం చేసాడు. అచ్చం నీలాగే ఉన్నాడు. కొత్తవాళ్లతో మాట్లాడా లంటే బెరుకు అనుకుంటా అని కోహ్లీనవ్వుతూ అన్నాడు. పాంటింగ్‌అదేమీ కాదు ఒకసారి నువ్వు నచ్చావనుకో ఇక జన్మలో నిన్ను వదలడు అని అన్నాడు. తర్వాత ఇద్దరూ అక్కడినుంచి వెళ్లిపోయారు. రికీపాంటింగ్‌కుమారుడు జూనియర్ పాంటింగ్ అలియాస్ ప్లెచర్ విలియమ్ పాంటింగ్.ఐపిఎల్‌చూసేందుకు తండ్రితోపాటు వచ్చిన ప్లెచర్‌మ్యాచ్‌లను ఎంజాయ్‌చేస్తున్నాడు. పాంటింగ్‌లాగే ప్లెచర్‌కు కూడా క్రికెట్ అంటేపిచ్చి. ఢిల్లీకేపిటల్స్ షేర్‌చేసిన ఈ విడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.



## 23న ఆర్సీబీ గోగ్రీన్ మ్యాచ్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ బెంగళూరుజట్టు కొత్త ప్రయోగంచేస్తోంది. ఆర్సీబీ శనివారం మధ్యాహ్నం ఢిల్లీకేపిటల్స్‌తో ఆడుతోంది. ఈమ్యాచ్ రెండుజట్లకు ఎంతో కీలకం. తన పరాజయాల పరంపరకు అడ్డుకట్టవేయడానికి ఆర్సీబీ ఈమ్యాచ్‌లోనైనా గెలిచి ఈసీజన్‌లో బోణీ కొట్టాలని ఢిల్లీకేపిటల్స్ పట్టుదలతో ఉంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫ్రాంచైజీ తన జెర్సీని మార్చివేస్తోంది. లేత ఆకుపచ్చ రంగుతోకూడిన జెర్సీని ధరించబోతోంది. ఈ కొత్త జెర్సీతో ఈనెల 23వ తేదీ మ్యాచ్ ఆడనున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. బెంగళూరు హోం పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనున్నది. గోగ్రీన్ జెర్సీగా ప్రకటించింది రాయల్‌ఛాలెంజర్స్. పచ్చదనం పరిరక్షించాలన్న సందేశం ఇవ్వడానికి జెర్సీని లేత ఆకుపచ్చరంగులోకి మార్చుకుంది. ప్రతి ఏటా కూడా ఆర్సీబీ జట్టు ఒక మ్యాచ్‌ను ఇలా గ్రీన్ జెర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. గత సీజన్‌లో ఇదే జెర్సీతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఱు ఎదుర్కొంది. ఆమ్యాచ్‌లో ఆర్సీబీ 67 పరుగుల తేడాతో గెలిచింది. 2011నుంచి గ్రీన్‌జెర్సీని ధరించడం ఆనవాతీగా మార్చుకుంది. పెద్దగా అదృష్టం కలిసి రాలేదు. ఇప్పటివరకూ డజను మ్యాచ్‌ల్లోఆర్సీబీ ప్లేయర్లుగ్రీన్‌జెర్సీతో గ్రౌండ్‌లోకి దిగారు. రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించారు.

## షమీతో ప్రీతిజింటా నవ్వుల్‌పువ్వుల్!



**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌సహయజమాని ప్రీతి జింటా తమకు గతంలో తమ జట్టులో ప్రాతినిధ్యం వహించిన మహ్మద్‌షమీతో క్రికెట్ మైదానంలోనే ముచ్చట్లు పెట్టడం వైరల్ అయింది. గుజరాత్ టైటాన్స్‌తో పోటీపడి చివరి బంతికి ఓటమి పాలయిన పంజాబ్‌కింగ్స్ ఈసారి కూడా విజేత కాలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత గుజరాత్ టైటాన్స్ బౌలర్ మహ్మద్ షమీతో ముచ్చటించడం ఆసక్తిగా మారింది. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకున్నారు వీరిద్దరు నవ్వుతున్న ఫోటోలను కెమెరామెన్ క్లిక్‌మనిపించాడు. గుజరాత్ టైటాన్స్ ఈఫోటోను షేర్‌చేస్తూ పాత స్నేహితుడిని కలిసిన ఆనందం అనుకుంటా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక షమీ పరంగాచూస్తే 2019 నుంచి 2021వరకూ పంజాబ్‌కింగ్స్‌లో ఉన్నాడు. తర్వాత పంజాబ్‌కింగ్స్‌కు కీలక బౌలర్‌గా వ్యవహరించాడు. గత సీజన్‌నుంచి కొత్తజట్టుగా వచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు ఎంపికయి ఐపిఎల్ ఈసీజన్‌లో జిటి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## ఐటి రంగ లాభాలకు టిసిఎస్, ఇన్ఫోసిస్ కీలకం

**ముంబై, ఏప్రిల్ 14:** టిసిఎస్, ఇన్ఫోసిస్ రెండూ ఐటి మార్కెట్లో దిగ్గజాలే. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఈ రంగంలో పరిణామాలు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు ఇందుకు కారణాలుగా ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలు తమ నాలుగవ త్రైమాసిక ఫలితాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. భారత ఐటి సేవల రంగం విలువ 245 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో ప్రత్యర్థులైన టిసిఎస్, ఇన్ఫోసిస్ భారీ వ్యాపారాన్ని కలిగి ఉన్నాయి. ఈ వారం రెండు కంపెనీలు తమ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేశాయి. ఈ రెండు కంపెనీలు మార్కెట్ల అంచనాలను అందుకోలేక పోయాయి. ఈ క్రమంలో టిసిఎస్ రూ.11,530 కోట్ల లాభాల అంచనాలకుగాను రూ.11,392 కోట్లను ఆర్జించింది. ఇన్ఫోసిస్ రూ.6,613 కోట్లను ఆర్జిస్తుందని అంచనా వేయగా చివరికి రూ.6,128 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఆదాయ ఆర్జన విషయానికి వస్తే టిసిఎస్ 16.9 శాతం వృద్ధితో రూ.59,160కోట్లను నమోదుచేసింది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ రెవెన్యూ 16శాతం పెరిగి రూ.37,441 కోట్లను ఆర్జించింది. టిసిఎస్ టాప్‌లైన్, బాటమ్‌లో రెండంకెల వృద్ధిని నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో 10 బిలియన్ డాలర్లతో బలమైన ఆర్డర్ బుక్ కలిగి ఉండగా, ఇన్ఫోసిస్ 2.1 బిలియన్ డాలర్ల ఆర్డర్ బుక్ కలిగి ఉంది. ఇక డివిడెండ్ విషయానికి వస్తే టిసిఎస్ ఒక్కో షేరుకు రూ.24 చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇన్ఫోసిస్ ఒక్కో షేరుకు రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఐటి మేజర్ టిసిఎస్ 6.15 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉండగా, ఈ క్రమంలో 40వేల మంది ఫ్రెషర్లను నియమించుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ 3.43 లక్షల మందిని కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో టిసిఎస్ షేర్లు రూ.3,192 వద్ద ఉండగా, ఇన్ఫోసిస్ షేర్లు రూ.1,383.40 వద్ద ఉన్నాయి.



## ఆఫీస్ స్పేస్‌లో ఇండియన్ కంపెనీలు ముందంజ

**ముంబై, ఏప్రిల్ 14:** కార్యాలయాల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న కంపెనీల్లో భారతీయ సంస్థలే ముందంజ ఉన్నాయని సిబిఆర్ఇ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రధాన నగరాల్లో 2023 జనవరి- మార్చిలో స్థల లీజింగ్‌లో అమెరికా కంపెనీలను ఇక్కడి సంస్థలు వెనక్కి నెట్టాయని తెలిపింది. దాదాపు డిసెంబర్ త్రైమాసికం మాదిరిగానే జనవరి- మార్చిలో మొత్తం డిమాండ్‌లో భారతీయ సంస్థల వాటా ఏకంగా 50 శాతం ఉంది. 2022లో తొలిసారిగా అమెరికన్ కంపెనీలను మించి భారతీయ సంస్థలు ఎక్కువ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2023 మార్చి త్రైమాసికంలో స్థల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 9శాతం పెరిగి 1.26 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. స్థల ఆఫీస్ స్థల లీజింగ్‌లో బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నైల వాటా 62శాతం ఉంది. హైదరాబాద్ స్థిరంగా 14 లక్షల చదరపు అడుగుల డిమాండ్‌ను చూసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ స్వల్పంగా పెరిగి 24 లక్షలు, ముంబై రెండింతలై 16 లక్షలు, చెన్నై స్వల్పంగా అధికమై 20 లక్షలు, పుణె కొద్దిగా పెరిగి 12 లక్షల చదరపు అడుగులు నమోదైంది. బెంగళూరు స్వల్పంగా తగ్గి 35 లక్షల చదరపు అడుగులుగా ఉంది. 2022లో స్థల ఆఫీస్ లీజింగ్ 40శాతం అధికమై 5.66కోట్ల చదరపు అడుగులుగా ఉంది. ఇందులో దేశీయ కంపెనీల వాటా 2.77 కోట్ల చదరపు అడుగులు కాగా, అమెరికా కంపెనీలు 2 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని తీసుకున్నాయి. అంతకు ముందు త్రైమాసికాల్లో సాంకేతిక రంగ కంపెనీలే ముందు వరుసలో ఉండేవి. అందుకు భిన్నంగా జనవరి-మార్చి బిఎఫ్ఎస్ఐ, ఫ్లెక్సిబుల్ స్పేస్ కంపెనీలు చెరి 22 శాతం వాటాతో తొలిస్థానాన్ని సొంతం చేసుకున్నాయి. టెక్నాలజీ కంపెనీలు 20శాతం, ఇంజినీరింగ్, తయారీ 11, పరిశోధన, కన్సల్టింగ్, అనలిటిక్స్ కంపెనీలు 10శాతం వాటాకు పరిమితమయ్యాయి. మధ్య, భారీ స్థాయి డీల్స్‌లో బిఎఫ్ఎస్ఐ కంపెనీల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, భారతీయబ్యాంకులు, ఫ్లెక్స్‌కంపెనీలు ముందంజలో ఉన్నాయి. బిఎఫ్ఎస్ఐ కంపెనీల వాటా డిసెంబర్ త్రైమాసికంలో 20శాతం ఉంటే, మార్చిలో ఇది 44 శాతానికి పెరిగింది.



## టాటా కార్ల ధరలు పెంపు

**ముంబై, ఏప్రిల్ 14:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం కారణంగా ముడి సరుకుల రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం ఈ ప్రభావం వాహన తయారీ రంగాన్ని కూడా తాకింది. దీంతో దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. టాటా మోటార్స్ మే 1, 2023 నుంచి తమ ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. నియంత్రణ మార్పులు, పెరిగిన ఖర్చులను దీనికి కారణంగా కంపెనీ చెబుతోంది. వాటిలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదలీ చేసేందుకు రేట్ల పెంపును ఆశ్రయించింది.



దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం కార్లు కొనాలనుకునే వారికి కొత్త షాక్ తప్పదని చెప్పుకోవాలి. వేరియంట్, మోడల్ ఆధారంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల ధరల్లో సగటు పెరుగుదల 0.6శాతంగా ఉంటుందని తెలిపింది. ఈ స్వల్ప పెరుగుదల తయారీలో పెరుగుతున్న ఖర్చులు, దాని వినియోగదారులకు అధిక నాణ్యత గత వాహనాలను అందించడానికి టాటాల నిబద్ధత మధ్య సమతుల్యతను కొనసాగించే ప్రయత్నమని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత తరుణంలో వాహనాల ధరలను పెంచాలని నిర్ణయించిన కార్ల తయారీ సంస్థ కేవలం టాటా మోటార్స్ ఒక్కటి మాత్రమే కాదు, ఇతర పోటీదారులపైన మారుతీ సుజుకీ, హ్యుందాయ్, హోండా వంటి ఇతర ప్రధాన కార్ల తయారీదారులు కూడా దేశంలో తమ కార్ల ధరలను పెంచాలని నిర్ణయించాయి. కారు మోడల్‌ను బట్టి 2వేల రూపాయల నుంచి 15వేల రూపాయల వరకు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.

## పెరిగిన దేశ వాణిజ్య లోటు..

# వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 14:** గత మూడు నెలలతో పోలిస్తే, మార్చిలో వాణిజ్య లోటు విపరీతంగా పెరిగినట్లు గణాంకాలు వెలువడ్డాయి. దిగుమతుల కంటే పెద్ద మొత్తంలో ఎగుమతులు పడిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు పరిశ్రమల శాఖ వెల్లడించింది. ఫిబ్రవరిలో 17.43 బిలియన్లుగా ఉన్న లోటు మార్చినాటికి 19.73 బిలియన్లకు పెరిగినట్లు తెలిపింది. యేడాది ప్రాతిపదికన మార్చిలో ఎగుమతులు 13.9 శాతం తగ్గి 38.38 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయితే ఇప్పటికీ ఎగుమతులు 9నెలల గరిష్టస్థాయికి పెరగడం విశేషం. ఇక దిగుమతుల విషయానికి వస్తే, సంవత్సరానికి 7.9శాతం క్షీణించి 58.11 బిలియన్‌లకు చేరుకున్నాయి. ఇవి కూడా 3 నెలల గరిష్టానికి పెరగడం విశేషం. ఒక్కమాటలో చెప్పాలంటే, మార్చిలో ఎగుమతులు 13.3 శాతం పెరగ్గా అంతేస్థాయిలో దిగుమతుల్లోనూ వృద్ధి కనిపించింది. 2023 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను సరుకుల ఎగుమతులు 6.03 శాతం పెరిగి 447.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కాగా ఇదే అత్యధిక రికార్డు. దిగుమతుల విషయానికి వస్తే, 16.5 శాతం పెరిగి 714.24 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందాయి. సేవా రంగంలో రికార్డు స్థాయిలో 26.79 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం వాణిజ్య లోటును గమనిస్తే, అంతకుముందు యేడాదిలో




కనిపించిన 83.5 బిలియన్ డాలర్ల నుంచి 2023లో 122 బిలియన్లకు చేరింది. దేశీయ సరుకుల ఎగుమతులు 2023లో 6శాతం పెరిగినా, రెండో అర్థ సంవత్సరంలో మాత్రం అంతర్జాతీయ మందగమనం, వస్తువులధరల్లో బాహ్య డిమాండ్ తగ్గడం, చమురేతర ఎగుమతులు 0.5శాతం స్వల్పక్షీణత ఏర్పడినట్లు ఇక్రాకు చెందిన ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ వెల్ల డించారు. 2024లో ఈ ఆందోళనలు తీవ్రతరం కానున్నట్లు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో ఎగుమతులు తీవ్ర ఒత్తిడికిలోను కావచ్చని చెప్పారు. ఫలితంగా తయారీ రంగం పనితీరుపై ఈ ప్రభావం పడి జిడిపి వృద్ధిని కిందకు లాగుతుందన్నారు. ఇండియా విదేశాలపై అధికంగా ఆధారపడుతున్న పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 44.6శాతం ఈ విభాగంలో వృద్ధి నమోదైంది. దిగుమతులు కూడా 23.8 శాతం వరకు గణనీయంగా తగ్గాయి.

## అమెజాన్‌లో 27వేల మందికి ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 14:** ఉద్యోగుల తొలగింపుపై ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థలో 27వేల మందిని తొలగించడం అనేది చాలా కఠినమైన నిర్ణయం, కానీ తప్పలేదని తెలిపారు. ఖర్చులను నియంత్రించుకునే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ మేరకు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఒక లేఖను పోస్ట్ చేశారు. కంపెనీ ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ వాటాదారులకు సిఇఒ వార్షిక లేఖ రాశారు. ఖర్చు తగ్గించే ప్రయత్నాలు కంపెనీ వృద్ధికి సహాయపడతాయనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఉద్యోగులను తొలగించే నిర్ణయం కష్టమైనదే కానీ దీర్ఘకాలంలోకంపెనీకి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కంపెనీ సంక్షేమంపై లోతుగా సమీక్షిస్తూ, ఒక్కో బిజినెస్‌ను స్టడీ చేసిన అనంతరం తీసుకున్న నిర్ణయం రానున్న రోజుల్లో కంపెనీకి మంచి జరుగుతుందని నమ్ముతున్నామని పేర్కొన్నారు.




అలాగే ఖర్చులను తగ్గించేందుకు అమెజాన్ కంపెనీకి చెందిన ఫిజికల్ స్టోర్స్‌ను మూసివేశామన్నారు. అమెజాన్ ఫ్యాబ్రిక్, అమెజాన్ కేర్ ఎఫర్ట్స్‌ను కూడా మూసివేస్తున్నట్లు చెప్పారు. తొలగించిన ఉద్యోగులకు తెగతెంపుల చెల్లింపు, తాత్కాలిక ఆరోగ్య బీమా ప్రయోజనాలతోపాటు బయట ఉపాధిని కనుగొనడంలో సహాయం అందిస్తుంది. మే నెల నుంచి సిబ్బంది వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేస్తారని కూడా ఆండీ జాస్సీ పేర్కొన్నారు.

## బ్రిటన్ ప్రధాని భార్యకు ఇన్ఫోసిస్ నుంచి రాబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశీయ ఐటి దిగ్గజ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తన ఆదాయాల గురించిన రిపోర్టును ప్రకటించింది. త్రైమాసికంలో రూ.6,134 కోట్ల బలమైన లాభాలను నమోదు చేసింది. అయినప్పటికీ కంపెనీ మార్కెట్ అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. ఈ క్రమంలో కంపెనీ షేర్‌హోల్డర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్కో షేరుపై రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. అయితే కంపెనీ తీసుకున్న నిర్ణయం బ్రిటన్ ప్రధాని రిషి సునక్ భార్య అక్షత మూర్తికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షత ఇన్ఫోసిస్ సంస్థలో 3.89 కోట్ల షేర్లను కలిగి ఉన్నారు. కంపెనీ డివిడెండ్ చెల్లింపుకు జూన్ 2, 2023ను రికార్డు తేదీగా నిర్ణయించింది. దీంతో కంపెనీ నుంచి అక్షత రూ.68.17 కోట్లను ఆదాయంగా పొందనున్నారు. గతేడాది అక్టోబర్‌లో ప్రకటించిన ఒక్కో షేరుపై రూ.16.50 మధ్యంతర డివిడెండ్‌తో కలిపి మొత్తం రూ.132.4 కోట్లను ఆమె డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు 31 రూపాయలని డివిడెండ్ల రూపంలో చెల్లించింది. ఇది అక్షతకు భారీ ఆదాయన్ని తెచ్చిపెట్టింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.